# సాక్షి 24|7 సంగారెడ్డి

శనివారం 19-8-2017





జిల్లా పరిషత్ కార్యాలయం

- గుట్టుగా స్థాయీ సంఘ సమావేశాలు
- నామమాత్ర ప్రకటనల్లో వివరాల వెల్లడి
- మీడియా ప్రవేశంపై ఆంక్షలు కొనసాగింపు
- వచ్చే సమావేశాల్లో అనుమతిస్తాం: సీఈఓ

# అంతా గోప్యం

జిల్లా పరిషత్ స్థాయీ సంఘం సమావేశాలు క్రమం తప్పకుండా జరుగుతున్నా.. అందులో చర్చిస్తున్న అంశాలు మాత్రం బయటకు వెల్లడించడం లేదు. ప్రభుత్వ శాఖల పనితీరుపై ఎలాంటి చర్చ జరుగుతుందనే అంశంపై స్పష్టత ఉండటం లేదు. గతంలో జిల్లా పరిషత్ సీఈఓగా పనిచేసిన ఓ అధికారిణి.. స్థాయీ సంఘ సమావేశాల వివరాలు బయటకు పొక్కకుండా నిషేధం విధించారు. సదరు అధికారిణి బదిలీపై వెళ్లి పది నెలలు కావస్తున్నా.. పాత విధానమే కొనసాగుతోంది. సమావేశాలు జరిగాయంటూ తూతూ మంత్రంగా పత్రికా ప్రకటనలతో సరిపెడుతున్నారు.

-సాక్షి, సంగారెడ్డి

మూడు నెలలకోసారి నిర్వహించే జిల్లా పరిషత్ సాధారణ సర్వ సభ్య సమావేశంలో 60కి పైగా ప్రభుత్వ శాఖల పనితీరుపై సమీక్ష జరపాల్సి ఉంటుంది. సమయాభావంతో వ్యవసాయం, విద్యుత్, గ్రామీణ నీటి సరఫరా, గ్రామీణాభివద్ధి వంటి కొన్ని శాఖల పనితీరుపై మాత్రమే చర్చ జరుగుతోంది. అన్ని ప్రభుత్వ విభాగాల పనితీరుపై లోతుగా చర్చించేందుకు జిల్లా పరిషత్ పాలక మండలి సభ్యులతో కూడిన ఏడు స్థాయీ సంఘాలకు బాధ్యత అప్పగించారు. జెడ్పీ చైర్‌పర్సన్‌తో పాటు ఉమ్మడి మెదక్ జిల్లా పరిధిలోని 46 మంది జెడ్పీటీసీ సభ్యులు, ఇద్దరు లోక్‌సభ సభ్యులు, ఆరుగురు ఎమ్మెల్సీలు, పదిమంది ఎమ్మెల్యేలు, ఇద్దరు జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఈస్థాయీ సంఘాల్లో సభ్యులుగా ఉన్నారు. మొదటి కమిటీ ఆర్థిక, ప్రణాళిక, రెండో కమిటీ గ్రామీణాభివృద్ధి, మూడో కమిటీ, వ్యవసాయం, నాలుగో కమిటీ విద్య, ఆరోగ్యం, ఐదో కమిటీ స్త్రీ, శిశు సంక్షేమం, ఆరో కమిటీ సాంఘిక సంక్షేమం, ఏడో కమిటీ ఇంజినీరింగ్ విభాగాల


మిగతా 2లో ▶


### “ ఇటీవలే నా దృష్టికి వచ్చింది ..



మీడియా ప్రవేశంపై గతంలో ఆంక్షలు నిషేధించిన విషయం ఇటీవలే నా దృష్టికి వచ్చింది. వచ్చే సమావేశం నుంచి అపవాదుకు తావులేకుండా, పారదర్శకంగా సమావేశాలు నిర్వహిస్తాం. జనరల్ బాడీ సమావేశాలు ముగిసిన కొద్ది రోజులకే స్థాయి సంఘ సమావేశాలు జరుగుతుండటంతో మీడియా ప్రకటనలు విడుదలచేస్తున్నాం. సమావేశ నివేదికలు అందరికీ అందుబాటులో ఉండేలా చూస్తాం.

– టి.రవి, జెడ్పీ సీఈఓ

## దృశ్యం



కొండాపూర్ పరిధిలో రోడ్డుపక్కన ఓ సీతాకోక చిలుక పూలపై వాలి మకరందాన్ని ఆస్వాదిస్తున్న 'దృశ్యం' శుక్రవారం ఇలా 'సాక్షి' కెమెరాకు చిక్కింది. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా మరిన్ని చిత్రాలు 8-9లో

- సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, సంగారెడ్డి

## గేట్లు తెరుచుకున్నాయ్!

- అందుబాటులోకి ఐబీ అతిథి గృహం
- రాజకీయ కారణాలతో 38 రోజులుగా తాళం


10లో


అంగన్‌వాడీ

## బలోపేతం

- చిన్నారుల కోసం అభివృద్ధి పుస్తకం
- మానసికోల్లాసానికి ఆట వస్తువులు
- కొత్తగా సూచిక బోర్డులు


2లో




సంగారెడ్డిటౌన్: పిల్లల అభివృద్ధి పుస్తకాన్ని చూపిస్తున్న జిల్లా సంక్షేమాధికారి మోతి

## అంతరార్థం

అ.. అంటే అమ్మ.. ఆ అంటే ఆప్యాయత. ఈ రెండు పదాలకు మానవ జీవనంలో ఏంతో ప్రాధాన్యం ఉంది. అంతేకాదు అ.. అనే అక్షరంతో ఓనమాలు దిద్దించడం మొదలవుతుంది. జిన్నారం మండలంలోని బొల్లారం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అక్షరాస్యతా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు 'అ' అనే ఆకారంలో కూర్చుండగా 'సాక్షి' కెమెరా క్లిక్‌మనింపించింది. - జిన్నారం(పటాన్‌చెరు)



# అంతా గోప్యం

▶మొదటిపేజీ తరువాయి

పనులపై ప్రతీ రెండు నెలలకోమారు సమీక్షలు నిర్వహిస్తాయి. ఆయా అంశాలపై సభ్యులు లేవనెత్తే అంశాలకు అధికారులు వివరణ ఇవ్వడంతో పాటు, సమావేశంలో జరిగిన చర్చలు, తీర్మానాలపై చర్యా నివేదికలు (ఏటీఆర్) సమర్పించాల్సి ఉంటుంది. అయితే స్థాయీ సంఘ సమావేశాల్లో సభ్యులు లేవనెత్తే అంశాలేవీ బయటకు రావడం లేదు.

**మారని పాత పద్ధతులు..**

జెడ్పీ స్థాయీ సంఘ సమావేశాలకు మీడియా ప్రతినిధులు హాజరు కాకుండా సీఈఓగా పనిచేసిన ఐఏఎస్ అధికారిణి అలుగు వర్షిణి ఆంక్షలు విధించారు. సమావేశ వివరాలు ఇవ్వరాదంటూ ఆదేశాలు జారీ చేయడంతో పాటు ఏటీఆర్‌లు బయటకు రాకుండా తొక్కి పెట్టారు. చైర్‌పర్సన్ సహా, సభ్యుల సూచనలు, సలహాలు ఖాతరు చేయకుండా నిర్ణయాలు తీసుకున్నారు. ఆంక్షలు, నిర్ణయాలపై పాలక మండలి సభ్యులు నిరసన వ్యక్తం చేసినా పట్టించుకోలేదు. జిల్లాల పునర్విభజన నేపథ్యంలో సదరు అధికారిణి బదిలీపై వెళ్లినా.. ఇంకా పాత పద్ధతినే కొనసాగిస్తున్నారు.

### పారదర్శకంగా నిర్వహించాలి



కాలుష్యం సహా ఎన్నో అంశాలను తరచూ అటు జనరల్ బాడీ సమావేశాలు, ఇటు స్థాయీ సంఘ సమావేశాల్లో ప్రస్తావిస్తున్నా.. అధికారులు స్పందించడం లేదు. మేము లేవనెత్తే అంశాలు బయటకు రాకుండా నామ మాత్ర మీడియా ప్రకటనలతో సరిపెడుతున్నారు. జనరల్ బాడీ సమావేశాల్లో కీలకమైన అంశాలు ప్రస్తావించకుండా అధికార పార్టీ సభ్యులు అడ్డుకుంటున్నారు. మేము లేవనెత్తే అంశాలు, వాటి పరిష్కారాలు ప్రజల వద్దకు చేరేలా చూడాలి.

– శ్రీకాంత్ గౌడ్, జెడ్పీటీసీ సభ్యుడు, పటాన్‌చెరు

# అంగన్‌వాడీ బలోపేతం



అంగన్ వాడీ కేంద్రం కోసం కొత్తగా తయారు చేసిన బోర్డును పరిశీలిస్తున్న ఐసీడీఎస్ పీడీ మోతి

**సంగారెడ్డి టౌన్:** అంగన్‌వాడీల బలోపేతంపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఇందులో భాగంగా ప్రైవేట్ కాన్వెంట్‌కు దీటుగా ఉండేలా మహిళా శిశు అభివృద్ధి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 'పిల్లల అభివృద్ధి పుస్తకం' రూపొందించింది. ఈనెల 11వ తేదీన ఈ పుస్తకాలు జిల్లాకు చేరుకున్నాయి. ఇందులో 3 నుంచి 4 సంవత్సరాలు, 4 నుంచి 5 ఏళ్ల పిల్లలకు సంబంధించి శారీరక, సామాజిక, వ్యక్తిగత, భావోద్వేగ, మేధో వికాసం, భాష, నెర్చుకునే రీతులు, అభివృద్ధితో పాటు అంగన్‌వాడీ కేంద్రాలకు హాజరైన రోజులు, పిల్లల బరువు, పొడవు కొలతలు, పోషణస్థాయి సేకరించి నమోదు చేయనున్నారు. దీంతో పాటు అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రతీ నెల పేరెంట్స్, టీచర్స్ సమావేశాలను ఏర్పాటు చేయనున్నారు. ప్రతి సంవత్సరం జూలై, డిసెంబర్, ఏప్రిల్ నెలల్లో పూర్తిస్థాయి అభివృద్ధిని ఈ పుస్తకాల్లో స్టార్ రూపంలో చూపిస్తారు. పిల్లల అభివృద్ధిని బట్టి వారి తల్లిదండ్రులతో టీచర్లు వ్యక్తిగతంగా మాట్లాడి తగిన సలహాలు, సూచనలు ఇస్తారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారో ఇంటికివెళ్లాక అలాగే తీసుకోవాలని సూచిస్తారు. తల్లిదండ్రులు వారి పిల్లల గురించి సంపూర్ణంగా తెలుసుకునేందుకు ఈ పుస్తకాన్ని రూపొందించారు. అంగన్‌వాడీ టీచర్ల వద్ద పుస్తకాలు ఉంటాయి. జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు వీటిని సరఫరా చేశారు.

### కొత్త ఆట వస్తువులు

అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రగతి కార్డులతో పాటు కలెక్టర్ సూచనల మేరకు చిన్నారుల కోసం ఆట వస్తువులను అందజేయనున్నట్లు ఐసీడీఎస్ పీడీ మోతి తెలిపారు. బ్యాట్, బాల్, వాలీబాల్, బాస్కెట్‌బాల్, హోలాహుక్కు, ఫోర్‌రింగ్ బ్లాక్స్, బ్లాక్ బోర్డు, ఉయ్యాలను జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు రెండు, మూడు రోజుల్లో పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. వీటితో పాటు అంగన్‌వాడీ కేంద్రాల సూచికబోర్డులను కొత్తగా తయారు చేయించడం జరిగిందన్నారు. కలెక్టర్ ఆమోదించిన వెంటనే అన్ని కేంద్రాలకు ఆట వస్తువులును, బోర్డులను పంపిణీ చేస్తామని వివరించారు.

### చిన్నారుల ఆరోగ్యం కోసమే..

ఆరోగ్యవంతమైన పిల్లలను సమాజానికి అందించేందుకు ఈ అభివృద్ధి పుస్తకం దోహదపడుతుంది. నిత్యం పర్యవేక్షణతో పిల్లల్లో పోషణస్థాయిను మెరుగుపర్చడంతో పాటు వారి శారీరక, మానసిక అభివృద్ధికి మేలు చేసిన వారం అవుతాం. పిల్లల అవసరాలను గుర్తించి వారికి కావాల్సిన పౌష్టికాహారం, ఇవ్వాల్సిన శిక్షణపై తల్లిదండ్రులు కూడా అవగాహన కలిగి ఉండాలి.

–మోతి, జిల్లా సంక్షేమాధికారి

## వృత్తి కార్మికులను గుర్తించింది టీఆర్ఎస్ సర్కారే

**సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్**

**సంగారెడ్డి క్రైం:** రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాకే వృత్తి కార్మికులకు గుర్తింపు లభించిందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. సంగారెడ్డిలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 365వ జయంతిని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జెడ్పీ చైర్‌పర్సన్ రాజమణి మురళీ యాదవ్, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు వృత్తి కార్మికులను గుర్తించలేదన్నారు. సీఎం కేసీఆర్ వారి కష్టనష్టాలను గుర్తించి అభివృద్ధి చెందేలా అనేక పథకాలు ప్రవేశపెడుతున్నారన్నారు. అరవై ఏళ్లు పూర్తైన అర్హులైన గీత కార్మికులకు పింఛన్లు ఇస్తున్నారన్నారు. హరితహారం కింద గ్రామాల్లో ఈత, తాటి వనాల పెంపకంపై ప్రభుత్వం ప్రత్యేకదృష్టి పెట్టిందని తెలిపారు. సర్దార్ సర్వాయి పాపన్న బడుగు వర్గాలను ఐక్యం చేసి అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడిన యోధుడని వారు కొనియాడారు. కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం నాయకులు ఆశన్నగౌడ్, రమేశ్‌గౌడ్, జెడ్పీటీసీ మనోహర్‌గౌడ్, రాములుగౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాధాబాయి, మల్లాగౌడ్, జెడ్పీ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, శంకర్‌గౌడ్, మహేశ్‌గౌడ్, యాదగిరి గౌడ్ పాల్గొన్నారు.

## ఇళ్ల స్థలాలను హౌసింగ్ పీడీకి అప్పగించాలి

**కలెక్టర్ మాణిక్కరాజ్‌కణ్ణన్**



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

**సంగారెడ్డిజోన్:** జిల్లాకు రెండు విడతలుగా మంజూరైన రెండు పడకల ఇళ్లకు అవసరమమైన స్థలాలను వెంటనే హౌసింగ్ పీడీకి అప్పగించాలని కలెక్టర్ మాణిక్కరాజ్‌కణ్ణన్ తహసీల్దార్‌లను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా అధికారులు, తహసీల్దార్‌లతో వివిధ అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మొదటి విడత డబుల్ బెడ్‌రూం ఇళ్లకు అవసరమైన స్థలాన్ని స్వాధీనం చేసిందీ లేనిది ఆరా తీశారు. మొదటి విడత ఇళ్లకు గుర్తించిన స్థలాన్ని స్వాధీనం చేశామని, రెండో విడత డబుల్‌బెడ్‌రూం ఇళ్లకు స్థలాలను గుర్తించామని, మరికొన్ని స్థలాలను గుర్తించాల్సి ఉందని తహసీల్దార్‌లు వివరించారు. మిగిలిన వాటికి స్థలాలను త్వరితగతిన గుర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. జాబితా మేరకు ఈ నెల 22న అన్ని చోట్ల గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారులను గుర్తించాలన్నారు. రెండో విడతలో మంజూరైన రెండు పడకల ఇళ్లపై సర్వేను ఈనెల 31వరకు పూర్తి చేయాలన్నారు. బైపాస్ రోడ్ల పురోగతిపై కలెక్టర్ ప్రశ్నించగా నారాయణఖేడ్, సిర్గాపూర్, వాసర్, కంగ్టి, రాంతీర్థ్, సదాశివపేట బైపాస్ రోడ్ల నిర్మాణంలో పలుచోట్ల భూమికి సంబంధించి రెవెన్యూ శాఖ వద్ద పెండింగ్‌లో ఉన్నాయనీ ఆర్‌అండ్‌బీ ఈఈ తెలిపారు. జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల నిర్మాణానికి భూమిని కేటాయించాలనీ బీసీ సంక్షేమాధికారి ఆశన్న కోరారు. గిరిజన భవనానికి సంగారెడ్డిలోని గిరిజన హాస్టల్ పరిధిలో ఉన్న మిగిలిన స్థలాన్ని ఇవ్వాలనీ సూచించారు. రైతు సమావేశ మందిరాలకు స్థలాలను కేటాయించాలని వ్యవసాయ శాఖ అధికారి శైలజ కోరారు. సమావేశంలో జేసీ వాసం వెంకటేశ్వర్లు డీఆర్ఓ రఘురాంశర్మ, అసిస్టెంట్ కలెక్టర్ జితేష్‌పాటిల్, హౌసింగ్ నోడల్ అధికారి వెంకటేశ్వర్లు, సంగారెడ్డి ఆర్డీఓ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

### రైతులు బ్యాంకుల చుట్టూ తిరగకుండా చూడాలి

రైతులు పంట రుణాల కోసం బ్యాంకులు, తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరగకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత తహసీల్దార్లదేనని కలెక్టర్ మాణిక్కరాజ్‌కణ్ణన్ అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం రెవెన్యూ సమస్యలు లేని గ్రామాల పురోగతి, రెవెన్యూ రికార్డుల నిర్వహణ, కోర్టు కేసులు తదితర అంశాలపై రెవెన్యూ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతులు బ్యాంకుల నుంచి తహసీల్దార్ కార్యాలయాలకు రావడం మానివేయాలని, అందుకు సంబంధిత డాక్యుమెంట్లను ఆన్‌లైన్‌లో పొందుపర్చాలన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 304 రెవెన్యూ సమస్యలు లేని గ్రామాలుగా పూర్తయ్యాయని, మిగిలిన వాటిని సెప్టెంబర్ మాసానికి పూర్తి చేయాలన్నారు. సమావేశంలో జేసీ వాసం వెంకటేశ్వర్లు, ఆర్డీఓ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### నేడు స్వామిగౌడ్ పర్యటన

ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం శాసనమండలి చైర్మన్ స్వామిగౌడ్ జిల్లాలో పర్యటిస్తున్నట్లు కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. సంగారెడ్డి సమీకృత కలెక్టరేట్‌లో నిర్వహించే వేడుకల్లో పాల్గొంటారని చెప్పారు.

## మహిళ ఆత్మహత్యాయత్నం

**కంగ్టి(నారాయణఖేడ్):** మహిళ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసిన సంఘటన మండలంలోని చాప్టా(కే)లో శుక్రవారం చోటు చేసుకుంది. కుటుంబీకుల కథనం ప్రకారం... చాప్టా(కే) గ్రామానికి చెందిన చిన్నమ్మ(40) కుటుంబ కలహాలతో విసుగుచెందింది. పురుగుల మందు తాగి అస్వస్థతకు గురికావడంతో కుటుంబీకులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. ఆమెను 108 వాహనంలో నారాయణఖేడ్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యుల సలహా మేరకు ఆమెను అక్కడి నుంచి సంగారెడ్డి ఆస్పత్రికి తరలించారు.

## సమస్యలు పరిష్కరించమంటే అసహనమా?

**ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు**

**నారాయణఖేడ్:** విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరితే ప్రభుత్వానికి అసహనం ఎందుకని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు ప్రశ్నించారు. నారాయణఖేడ్‌లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన విద్యా, వైజ్ఞానిక శిక్షణ తరగతులకు హాజరై మాట్లాడారు. ఉప ఎన్నికల సమయంలో నారాయణఖేడ్‌కు వచ్చిన రాష్ట్ర మంత్రులు ఇష్టానుసారం హామీలు ఇచ్చి, ఇప్పుడు పూర్తిగా విస్మరించారన్నారు. నిబంధనల ప్రకారం ప్రతీ మండలానికి ఒక ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి అంటే రోడ్లు, లైట్లే కాదని, వాటిని కూడా కొన్ని గ్రామాలకే వేశారని నాగేశ్వర్‌రావు ఆరోపించారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పొట్టి ప్రవీణ్‌కుమార్, రియాజ్, సచిన్, అలీ, సాయిలు, నిఖిల్, అశోక్, ప్రవళిక, తేజస్విని, సుమలత పాల్గొన్నారు.

## కలిసొచ్చిన కాలం



కాలం కాని కాలంలో మామిడి కాయలు కాయడం ఒకింత ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. మండల పరిధిలోని అల్వాలలోని ఎంపీటీసీ చుక్క శ్రీనివాస్ ఇంటి పెరటిలో ఉన్న మామిడి చెట్టు.. ఈ వర్షాకాలంలోనూ పూతతో పాటు కాపు కాసింది. దీంతో చుట్టుపక్కల వారు ఆసక్తిగా తిలకిస్తున్నారు. – మిరుదొడ్డి(దుబ్బాక)

# రైతు ఉసురు తీసిన అప్పులు

- మూడున్నర ఎకరాల్లో మొక్కజొన్న
- రెండు ఎకరాల్లో ఎండిపోయిన వరి పంట
- పంటల సాగు కోసం చేసిన అప్పులు రూ.2 లక్షలు
- అప్పులు తీర్చే మార్గం కనిపించక తనువు చాలించిన రైతు



మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబీకులు



అంజయ్య(ఫైల్) ఎండిపోయిన మొక్కజొన్న

తొగుట(దుబ్బాక): అప్పుల బాధతో పాటు సాగు చేసిన పంట కళ్లముందే ఎండిపోతుంటే తట్టుకోలేక రైతు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని బండారుపల్లిలో శుక్రవారం చోటు చేసుకుంది. బాధిత కుటుంబీకులు, గ్రామస్తుల కథనం ప్రకారం... బండారుపల్లి గ్రామానికి చెందిన తలారి అంజయ్య(43)కి 1.20 సాగు భూమి ఉంది. అదే గ్రామానికి చెందిన మ్యాకల రాజిరెడ్డి 4 ఎకరాల భూమిని కౌలుకు తీసుకున్నాడు. తన సొంత భూమిలో మొక్కజొన్న సాగు చేశాడు. కౌలుకు తీసుకున్న భూమి 2 ఎకరాల్లో వరి, 2 ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేశాడు. పంటల సాగు కోసం పెట్టుబడి, అవసరాల కోసం రూ.2 లక్షలు అప్పు చేశాడు. కాలం కలిసిరాక సకాలంలో వర్షాలు కురియక మూడున్నర ఎకరాల్లో సాగు చేసిన మొక్కజొన్న ఎండిపోయింది. రెండుసార్లు బోరు మోటారు కాలిపోయింది. సకాలంలో రిపేర్ చేయించకపోవడంతో వరి పంట కూడా ఎండిపోయింది. అప్పులు చేసి ఆరుగాలం శ్రమటోడ్చి సాగు చేసిన పంటలు ఎండిపోతుంటే తట్టుకోలేకపోయాడు. కాలం కలిసొచ్చి సాగు చేసిన పంటలు చేతికొస్తే చేసిన అప్పులు తీరిపోతాయని అంజయ్య భావించాడు. పంటలు ఎండిపోవడంతో అప్పులు తీర్చే మార్గం కనిపించక పోవడంతో తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. గురువారం ఉదయం వ్యవసాయ పొలం వద్ద విషపు గుళికలు తిని ఇంటికి వచ్చాడు. ఇంటికి రాగానే తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. కుటుంబీకులు వెంటనే అతన్ని సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందాడు. మృతునికి భార్య సులోచన, కూతురు భవ్య(08), వృద్ధులైన తల్లిదండ్రులు ఉన్నారు. పెద్దదిక్కు మృతి చెందడంతో అనాథగా మారిన ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సర్పంచ్ దాసరి రాజవ్వ, ఎంపీటీసీ సభ్యుడు యాదగిరి కోరారు. భార్య సులోచన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ రంగ కృష్ణాగౌడ్ వివరించారు.

## భార్య కాపురానికి రావడం లేదని యువకుడి ఆత్మహత్య

హత్నూర(సంగారెడ్డి): భార్య కాపురానికి రావడం లేదని మనస్థాపానికి లోనైన యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని దౌల్తాబాద్‌లో శుక్రవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. ఎస్‌ఐ రాజేష్‌నాయక్ కథనం ప్రకారం... దౌల్తాబాద్ గ్రామానికి చెందిన బొల్లారం దుర్గయ్య కుమారుడు రాము(25) భార్య లావణ్య గత నెల 30న పుట్టింటికి వెళ్లిపోయింది. కాపురానికి రావాలని పెద్దల సమక్షంలో పలుమార్లు పంచాయితీ పెట్టారు. గురువారం ఇరువురి కుటుంబాల మధ్య పెద్దల సమక్షంలో లావణ్యను కాపురానికి రావాలని నచ్చజెప్పారు. కాపురానికి రానని ఆమె తెగేసి చెప్పడంతో మనోవేదనకు లోనైన రాము రాత్రి 10 గంటలకు తన గదిలోకి వెళ్లిపోయాడు. తెల్లవారుజమున ఉదయం 4 గంటల సమయంలో తల్లి సుక్కమ్మ వరండాలోకి వచ్చి చూసింది. ఇంటి పైకప్పు రేకుల పైపుపై చున్నీతో ఉరేసుకుని కొడుకు మృతి చెంది ఉండటాన్ని చూసి ఒక్కసారిగా బోరున విలపించింది. తన చావుకు భార్య లావణ్యనే కారణమని చీటి రాసి జేబులో పెట్టుకున్నాడని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడి తండ్రి దుర్గయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ చెప్పారు.

## డివైడర్‌ను ఢీకొన్న బైక్

- ఇద్దరికి తీవ్ర గాయాలు
- స్వల్ప గాయాలతో బయటపడిన రాజు



గాయపడిన అనిల్

పటాన్‌చెరు టౌన్: రోడ్డు మధ్యలో గల డివైడర్‌ను బైక్ ఢీకొన్న సంఘటన పటాన్‌చెరు పోలీసుస్టేషన్ పరిధిలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం... పటాన్‌చెరు పట్టణానికి చెందిన రాజు, ప్రశాంత్, బీరంగూడకు చెందిన అనిల్ ముగ్గురు స్నేహితులు కలిసి గురువారం అర్ధరాత్రి పటాన్‌చెరు వైపు నుంచి సంగారెడ్డి వైపు వెళ్తున్నారు. ఈ క్రమంలో పటాన్‌చెరు పట్టణంలోని నవపాన్ సమీపంలో వీరు ప్రయాణిస్తున్న బైక్ డివైడర్‌ను ఢీకొంది. దీంతో అనిల్, ప్రశాంత్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. రాజు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. తీవ్ర గాయలైన అనిల్, ప్రశాంత్‌ను పటాన్‌చెరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనంతరం గాంధీకి తరలించారు.

## చోరీ కేసులో నిందితుడి అరెస్టు



నిందితుడు గైని విఠల్

సిర్గాపూర్(నారాయణఖేడ్): దొంగతనానికి పాల్పడిన నిందితుడిని పోలీసులు అరెస్టు చేసి.. కోర్టుకు రిమాండ్ చేసిన సంఘటన సిర్గాపూర్ మండలంలోని అంతర్గాములో చోటు చేసుకుంది. ఎస్‌ఐ మురళీమోహన్ కథనం ప్రకారం... అంతర్గాములోని గైని సాయిలు కుమారుడు విఠల్(30) గ్రామంలోని చర్చిలో ఈ నెల 15, 16వ తేదీల్లో రాత్రి ఆంప్లీఫైయర్, రెండు డీజే బాక్సులను దొంగతనం చేశాడు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు మరుసటి రోజు అతన్ని పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. తానే దొంగతనం చేసినట్లు నిందితుడు అంగీకరించాడు. అతని నుంచి వస్తువులను రికవరీ చేశారు. మైత్రి సాయిలు ఫిర్యాదు మేరకు శుక్రవారం నిందితుడిని కోర్టుకు రిమాండ్ చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

## గంజాయి సాగుపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి

- 2.24 ఎకరాల్లో పత్తి పంట మధ్యలో గంజాయి సాగు
- 410 మొక్కలను ధ్వంసం చేసిన పోలీసులు



గంజాయి మొక్కలను పీకేస్తున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

సదాశివపేటరూరల్(సంగారెడ్డి): పత్తి పంట మధ్యలో గంజాయి సాగు చేస్తున్న సంఘటన మండల పరిధిలోని మాచిరెడ్డిపల్లి శివారులో శుక్రవారం వెలుగు చేసింది. టాస్క్‌ఫోర్స్ సీఐ శ్రీనివాస్‌రెడ్డి కథనం ప్రకారం... మండల పరిధిలోని కొల్కూర్ గ్రామానికి చెందిన ఫకీర్ దాదాసాహెబ్ మాచిరెడ్డిపల్లి శివారులో 322/4 సర్వే నెంబరు గల 2.24 ఎకరాల వ్యవసాయ భూమిలో పత్తి పంట మధ్యలో గంజాయి చేస్తున్నాడు. నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు గంజాయి సాగు చేసిన పొలంపై దాడి చేశారు. 2.24 ఎకరాల భూమిలో పత్తి పంటలో సాగు చేసిన 410 గంజాయి మొక్కలను పీకేసే కాల్చారు. నిందితుడు ఫకీర్ దాదాసాహెబ్‌పై కేసు నమోదు చేశారు. నిందితుడిని రిమాండ్ చేసినట్లు టాస్క్‌ఫోర్స్ సీఐ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. దాడిలో ఎస్‌ఐ భూమేశ్వర్, సిబ్బంది సోమయ్య, అలీమ్, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## పాముకాటుతో బాలుడి మృతి



మృతిచెందిన శంకర్

రేగోడ్(మెదక్): పాముకాటుతో ఓ బాలుడు మృతి చెందిన సంఘటన మండలంలోని సిందోల్ గ్రామంలో గురువారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం... సిందోల్ గ్రామానికి చెందిన మంగలి లక్ష్మయ్యకు ఎకరమున్నర భూమి ఉంది. పంటలు సరిగ్గా పండకపోవడంతో కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. లక్ష్మయ్య కుమారుడు శంకర్(15) టి.లింగంపల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. గురువారం రాత్రి భోజనం చేసిన శంకర్ ఇంట్లో నిద్రపోయాడు. ఈ క్రమంలో శంకర్ నోట్లో నుంచి నురుగలు కక్కుతూ అస్వస్థకు గురయ్యాడు. విషయాన్ని గమనించిన కుటుంబీకులు నారాయణఖేడ్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. శంకర్‌ను పరీక్షించిన వైద్యులు పాము కాటేసిందని నిర్ధారించారు. మెరుగైన చికిత్స కోసం సంగారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యంలో శంకర్ మృతి చెందాడు. శుక్రవారం సాయంత్రం సిందోల్‌లో శంకర్ అంత్యక్రియలు నిర్వహించారు. శంకర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ సర్పంచ్ యాదగిరి కోరారు.

## వాతావరణం

రానున్న 24 గంటల్లో మహారాష్ట్ర, తెలంగాణ, పశ్చిమ తీరప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కర్ణాటక, ఒడిశా ఛతీస్‌గఢ్, కేరళ, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో చిరుజల్లుల నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవొచ్చు. గుజరాత్, రాజస్తాన్, పంజాబ్, హరియాణాల్లో పొడి వాతావరణం ఉంటుంది.

### సంగారెడ్డి వాతావరణం

గరిష్టం కనిష్టం
28.9°/24.2°

### జాతీయం

| నగరం | గరిష్ట | కనిష్ట |
|---|---|---|
| ఢిల్లీ | 37.8 | 29.0 |
| కోల్‌కతా | 31.8 | 29.0 |
| బెంగళూరు | 28.9 | 20.4 |
| ముంబై | 31.5 | 26.0 |
| చెన్నై | 34.1 | 22.2 |

### పట్టణ వాతావరణం

| పట్టణం/జిల్లా | గరిష్ట/కనిష్ట | పట్టణం/జిల్లా | గరిష్ట/కనిష్ట |
|---|---|---|---|
| చిత్తూరు | 34.2/24.5 | తాడేపల్లిగూడెం | 29.4/24.7 |
| తిరుపతి | 34.2/24.5 | విశాఖపట్నం | 28.6/25.8 |
| కడప | 33.3/24.5 | ఖమ్మం | 28.1/19.6 |
| నెల్లూరు | 33.2/26.6 | కాకినాడ | 28.0/26.0 |
| అనంతపురం | 32.3/25.1 | గుంటూరు | 28.0/24.8 |
| నల్లగొండ | 31.2/25.6 | మెదక్ | 27.8/21.8 |
| ఒంగోలు | 31.1/25.8 | విజయవాడ | 27.7/25.4 |
| కర్నూలు | 30.9/25.9 | వరంగల్ | 27.6/24.5 |
| మహబూబ్‌నగర్ | 29.7/24.5 | ఆదిలాబాద్ | 27.0/22.6 |
| శ్రీకాకుళం | 29.5/25.5 | కరీంనగర్ | 26.6/24.4 |
| విజయనగరం | 29.5/25.5 | నిజామాబాద్ | 26.3/24.4 |
| ఏలూరు | 29.4/24.7 | హైదరాబాద్ | 26.1/23.9 |
| రాజమండ్రి | 29.4/24.7 | రంగారెడ్డి | 26.1/23.9 |


## బుల్లితెర

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 ఈట్ అవుట్
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 సరదాగా కాసేపు
రా.08.30 బతుకు చిత్రం
రా.09.00 న్యూస్ 360
రా.09.30 జ్యాక్ బాక్స్
రా.10.30 మూవీ మ్యాటర్స్

### టీవీలో ఈరోజు సినిమాలు




**జెమిని మూవీస్**
ఉ.09.30 రాముడు భీముడు
మ.12.00 హరే రామ్
మ.03.00 సుబ్బు
సా.06.00 మురారి
రా.09.00 నేరస్థుడు




**మూవీస్ నౌ**
ఉ.07.00 అండర్ సీజ్ 2
ఉ.10.55 అండర్‌డాగ్
మ.02.45 మోడరన్ టైమ్స్
సా.04.30 ఫస్ట్ బ్లడ్
రా.09.00 శాన్ ఆండ్రియాస్




**హెచ్‌బీవో**
ఉ.06.00 టార్క్
మ.01.28 10,000 బి.సి.
మ.03.27 ఆర్మర్ ఆఫ్ గాడ్
రా.07.12 ద టక్సెడో
రా.09.00 ద అకౌంటెంట్




**స్టార్ మూవీస్**
ఉ.07.37 మెన్ ఇన్ బ్లాక్ 2
మ.12.18 ద అవెంజర్స్
మ.03.09 ఐరన్ మ్యాన్ 3
సా.05.51 కెప్టెన్ అమెరికా
రా.09.00 అవతార్



**మా మూవీస్**
ఉ.07.00 జ్యోతిలక్ష్మి
ఉ.09.00 ఆవారా
మ.12.00 ఎదురులేని మనిషి
మ.03.00 తూనీగ తూనీగ
సా.05.00 రఘువరన్ బీటెక్




**జీ సినిమా**
ఉ.08.03 ఘాతక్: ద డెస్ట్రాయర్
ఉ.09.55 యోధ నం.1
ఉ.10.59 చోరీ చోరీ చుప్‌కే చుప్‌కే
మ.02.30 మర్ద్
రా.11.30 దేరింగ్‌బాజ్ 2

## తిరుమల సమాచారం

తిరుమలలో శుక్రవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లూ నిండాయి .


**సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :**

**గదుల వివరాలు:**

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

**సేవలు**

సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు



## కొమురవెల్లి ఆలయ సమాచారం

**కొమురవెల్లి(సిద్దిపేట):** కొమురవెల్లిలోని శ్రీమల్లికార్జునస్వామి ఆలయంలో శుక్రవారం భక్తుల రద్దీ సాధరణంగా ఉంది. భక్తులు శ్రీమల్లికార్జునస్వామిని ఆలయ ముఖ మండపం నుంచి అర్ధ మండపం ద్వారా దర్శించుకున్నారు.

**నిత్య పూజలు:**

ఆలయంలో తెల్లవారుజామున 4 నుంచి 4:30 వరకు స్వామి వారి మేలుకొలుపు (ఒగ్గు ప్రార్థన). 4:30 నుంచి 5 వరకు సుప్రభాతం. ఉ.5 నుంచి 6 వరకు శ్రీస్వామివారికి తీర్థపు బిందె తెచ్చుట (రుద్రాభిషేకం). మ.12కు మహానివేదన (ద్వార బంధనం). ఉ.6 నుంచి రాత్రి 7 వరకు దైవ దర్శనం. రాత్రి 7:30 స్వామి వారికి నిత్యాభిషేకం. రాత్రి 8:30 నిమిషాలకు ద్వార బంధనం.

**ఆర్జిత సేవలు:**

ఉ.6 నుంచి ఉ.10 వరకు అభిషేకాలు, ఉ.9 నుంచి సా.6 వరకు వాహనాల పూజలు, ఉ.10:30 నుంచి శ్రీస్వామి వారి నిత్య కల్యాణం, రాత్రి 8 గంటలకు ఒగ్గు ప్రార్థన (పవళింపు సేవ).

**ఆలయంలో శనివారం గదుల సమాచారం:**

రూ.300 గదులు 82 ఖాళీగా ఉన్నాయి.
రూ.600 గదులు 30 ఖాళీగా ఉన్నాయి.
దేవస్థాన కార్యాలయ ఫోన్: 08710-226201.
ఆలయ ఈఓ రామకృష్ణారావు ఫోన్: 9491000652.
గదుల విచారణ ఇన్‌చార్జి అధికారి ఎం.పోచయ్య ఫోన్: 9553783488.






Padi-Panta

# పత్తికి తెగులు.. రైతన్న దిగులు

**ఆకుముడత, తెల్లదోమతో రైతుల ఇబ్బందులు**
**వాతావరణ పరిస్థితులే కారణమంటున్న అధికారులు**

కోహెడ(హుస్నాబాద్): వాతావరణంలో నెల కొన్న పరిస్థితులతో పత్తి పంటలు తీవ్రంగా దెబ్బతింటున్నాయి. పత్తి మొక్క వేర్లు కుళ్లిపోతూ.. మొక్క ఎరుపెక్కుతూ ఎండుముఖం పడుతోంది. ఆకుముడత, నల్లతెగులు, తెల్లదోమ పంటలపై ప్రభావంతో గూడ, పూత. పిందెలు నేల రాలుతూ పత్తి తీవ్ర స్థాయిలో దెబ్బతింటోందని రైతులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. అష్టకష్టాలు పడుతూ సాగు చేసిన పత్తి పంట కళ్లముందే పాడవుతుంటే రైతులు ఆందోళన చెందుతున్నారు.

**15 వేలు ఎకరాల్లో పత్తి సాగు..**

మండల వ్యవసాయ అధికారుల అంచనా ప్రకారం మండల వ్యాప్తంగా 15 వేలు ఎకరాల్లో పత్తి పంట సాగు చేశారు. ఇప్పటికి సుమారు 150 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నట్లు సమాచారం. అధికారులు స్పందించి పత్తి పంట సాగు క్షేత్రాలను సందర్శించి ఆదుకోవాలని మండల రైతులు కోరుతున్నారు.



ఆకుముడత, తెల్ల దోమ సోకిన పత్తికి మందును పిచికారీ చేస్తున్న రైతు

**ఏడెకరాలు సాగు చేస్తున్న..**



తెల్లదోమ, ఆకుముడత, బంకపేనుతో పత్తి చేను చెడిపోతున్నది. గూడ, పూత రాలుతున్నది. సార్లు పంటను పరిశీలించాలి. మమ్ములను ఆదుకోవాలి.
– మంద ప్రభాకర్, పత్తి రైతు, కోహెడ

**జాగ్రత్త పాటించాలి..**



పత్తి పైరు మురిగిపోతూ.. ఎరుపెక్కుతున్న పత్తికి బ్లైయ్‌టాక్స్ (సీఓసీ), ట్రిబుల్ 19 మైక్రో న్యూట్రిన్స్ మందును లీటరు నీటిలో ఒక గ్రాము చొప్పున పత్తి మొక్క వేరు భాగంలో, పత్తి మొక్క ఆకులపై పిచికారీ చేయాలి. ఆకుముడత, తెల్లదోమ, నల్లపేను సోకిన పత్తికి మోనోక్రోటోఫాస్, స్టార్‌తీన్ పౌడర్‌ను కలిపి పిచికారీ చేయాలి.
– కాటంరాజు, ఏఈఓ, కోహెడ

# సాగుకు యోగ్యమైన భూమిని అందజేస్తాం

నంగునూరు(సిద్దిపేట):

దళితులకు సాగుకు యోగ్యమైన భూమిని అందజేస్తామని జాయింట్ కలెక్టర్ పద్మాకర్ అన్నారు. శుక్రవారం ఖాత, ఘణపూర్ గ్రామాల్లో 260, 261 సర్వే నంబర్‌లో భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ఖాత గ్రామంలో మొదటి విడుత భూ పంపిణీ కార్యక్రమంలో రైతులకు అందజేసిన భూమిలో మంచి పంటలు పండుతున్నాయన్నారు. రెండో విడుతలో భాగంగా మిగతా రైతులకు సాగుకు అనువైన భూమిని త్వరలోనే అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ చరణ్‌దాస్, తహసీల్దార్ విజయభాస్కర్, ఎంపీపీ ఉపాధ్యక్షుడు నర్సింలు గౌడ్, నాయకులు చంద్రారెడ్డి, తిరుపతి, వీఆర్వో యాదగిరి పాల్గొన్నారు.



ఘణపూర్‌లో భూమిని పరిశీలిస్తున్న జేసీ పద్మాకర్



| చికెన్ (సుగుణ) | స్కిన్ | స్కిన్‌లెస్ |
|---|---|---|
| | 125 | 145 |

## భవిష్యం

**మేషం:** కొత్త విషయాలు తెలుసుకుంటారు. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. ఉద్యోగలాభం. కార్యసిద్ధి. ఇంటాబయటా అనుకూలం. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు నూతనోత్సాహం.

**వృషభం:** కొన్ని కార్యక్రమాలను వాయిదా వేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబ సమస్యలు. అనారోగ్యం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో కొద్దిపాటి గందరగోళం.



**మిథునం:** చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. కార్యసిద్ధి. పలుకుబడి కలిగిన వారితో పరిచయాలు. వ్యాపారాలు మరింత పుంజుకుంటాయి. ఉద్యోగులకు హోదాలు.

**కర్కాటకం:** పనుల్లో జాప్యం. ఆర్థిక లావాదేవీలలో నిరుత్సాహం. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. బంధువులతో మాటపట్టింపులు. వ్యాపార, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.

**సింహం:** కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. కుటుంబంలో శుభకార్యాలు. ఆకస్మిక ధనలాభం. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతి సూచనలు.

**కన్య:** ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ఆలయాలు సందర్శిస్తారు. సంఘంలో ఆదరణ. వ్యవహారాలలో పురోగతి. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల పరిస్థితి.

**తుల:** ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో విభేదాలు. శ్రమాధిక్యం. పనుల్లో అవాంతరాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

**వృశ్చికం:** ప్రయాణాలు రద్దు. ఆర్థిక ఇబ్బందులు. అనారోగ్యం. కుటుంబసమస్యలు. ఇంటాబయటా ఒత్తిడులు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరుత్సాహం.

**ధనుస్సు:** నూతన పరిచయాలు. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. దైవదర్శనాలు. విందు వినోదాలు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళం తొలగుతుంది.

**మకరం:** సోదరులు,సోదరీలతో సఖ్యత. విందువినోదాలు. యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల కలయిక. కార్యసిద్ధి. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

**కుంభం:** పనుల్లో ఆటంకాలు. రాబడికి మించి ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువుల నుంచి ఒత్తిడులు. వ్యాపార, ఉద్యోగాలు మందగిస్తాయి.

**మీనం:** ఎంతగా కష్టపడ్డా ఆశించిన ఫలితం కనిపించదు. ఆస్తి వివాదాలు. ఆర్థిక లావాదేవీల్లో ఒడిదుడుకులు. సోదరులతో విభేదాలు. వ్యాపార, ఉద్యోగాలలో సమస్యలు.

– సింహంభట్ల సుబ్బారావు



హలో సాక్షి..
సంగారెడ్డి టౌన్: 9985489901,
సంగారెడ్డి రూరల్ 7702108156
సంగారెడ్డి అర్బన్: 9573701997
సంగారెడ్డి జోన్: 8501925249
సదాశిపేట:9705347294
సదాశిపేట రూరల్: 9346469540
కొండాపూర్: 9989326068
హత్నూర: 9966910336
సంగారెడ్డి క్రైం 9493537021

# చిగురించిన ఆశలు

సదాశివపేట

వారం రోజులుగా ఆడపా దడపా కురుస్తున్న వర్షాలు రైతుల మోముల్లో చిరునవ్వు చిగురించింది. ఈ వానలు ఖరీఫ్ పంటలకు ప్రాణం పోసింది. పత్తి, మొక్క జొన్న, పెసర, కంది, మినుము, సోయాబిన్ తదితర పంటలను రైతులు సాగుచేశారు. పంటలు ఎదిగే దశలో వర్షం ముఖం చాటేయ డంతో ఎండుముఖం పట్టాయి, ఈ నెల 8 నుంచి 15 వరకు వర్షాలు కుర వడంతో ఎండుముఖం పట్టిన పంటలకు జీవం పోసినట్లైంది. పంటలు ఎండిపోతాయనే రైతులు ఆందోళన చెందుతున్న తరుణంలో కురిసిన వర్షాలతో పంటలు పచ్చగా కళకళలాడుతున్నాయి. ఎరువులు వేయడం, కలుపుతీత పనుల్లో రైతన్నలు బిజీ అయ్యా రు.వర్షాభావ పరిస్థితుల్లో కరువుతో కొట్టుమిట్టాడు తున్న రైతులను ఎట్టకేలకు వరుణుడు కరుణించి వర్షం కురిపించాడు. వరి నాట్లు ఆరుతడి పంటలు ఎండిపో వడం ఇక వేసిన పంటలు నాశనమవడం ఆర్థికంగా దెబ్బతింటామని అనుకున్న రైతులకు వరుణదేవుడు కరుణించ డంతో వర్షం పంటలకు జీవం పోసింది, ఖరీఫ్ సిజన్‌లో వర్షం కురిసిందని ఆశపడి రైతులు సాగుచేసిన పంటలు మొలకెత్తిన నెల రోజుల నుంచి వాడిపోవడం ప్రారంభమయ్యాయి. ఎటుచూసిన వాడిపోయిన పత్తి చెలు కనిపించడం, వాడిపోయిన పంటను చూస్తూ రైతులు వర్షం ఎప్పుడు వస్తోందోనని ఆకాశం వైపు చూడసాగారు. వర్షం జాడ కనిపించకపోవ డంతో మొక్కల ఎదుగుదల నిలిచిపోయింది. వర్షాభావ పరిస్థితులను చూసి పెట్టిన పెట్టు బడులు ఎలా అంటూ రైతులు కన్నీరు పెట్టకతప్పలేదు, వరుణదేవుడు కరు ణించడంతో ఎండుతున్న పంటలను బతికించుడంతో ఆటు పంటలకు, ఇటు రైతులకు ప్రాణమొచ్చింది.ప ట్టణ, మండల పరిధిలో పత్తి 29 వేల ఎకరాలు, కంది 875, పెసర 347, మినుము 322, మొక్కజొన్న 130, సోయాబిన్ 62 ఎకరాల్లో రైతులు సాగు చేశారు. కాగా సదాశివ పేట ప్రాంతంలో 8న 11.4 సెంమీ, 9న 10.4, 10న 1.4, 13న 11.6, 14న 2.2, 15న 17.4 సెంమీ వర్షం కురిసింది.



సదాశివపేట పట్టణం ఊభచెరువు కట్ట ప్రాంతంలో కళకళలాడుతున్న పత్తి పంట

- వర్షాలతో ఆశాజనకంగా పంటలు
- వ్యవసాయ పనుల్లో రైతులు

### పంటలకు ప్రాణం



ఇటీవల కురిసిన వర్షం ఎంతో మంది రైతుల ప్రాణాలు కాపాడినట్లే, మరో పది రోజులు వర్షాభావ పరిస్థితులు ఇలాగే కొనసాగితే పరిస్థితి దారు ణంగా ఉండేది. ఇటీవల కురిసిన వర్షం కోట్ల రూపాయల విలువ చేసేదిగా చెప్పొచ్చు. పత్తితో పాటు ఆరుతడి పంటలకు చాలా ఉపయోగపడు తుంది, వర్షం కురువడంతో రైతులందరు అనందంగా ఉన్నారు, తాను ఏడు ఎకరాల్లో పత్తి పంటను సాగుచే స్తున్నా. మరో వారం రెండు మూడు వర్షాలు ఇలా వర్షాలు కురిస్తే ఇక భయం లేనట్లే. వర్షం పత్తికి ప్రాణం పోసింది.

*–శ్రీధర్‌రెడ్డి రైతు, సదాశివపేట*

### పత్తికి మేలు



ప్రస్తుతం కురిసిన వర్షంతో పత్తి పంటకు ప్రాణం పోసినట్లయింది.వ ర్షాలు ఇక రావను కున్న మమ్మల్ని వరుణదేవుడు కరు ణించాడు. మూ డున్నర ఎకరాల్లో పత్తి సాగుచేస్తున్నా. మరో వారం పది రోజులు వర్షం పడకపోతే పరిస్థితి విష మించేది. ఈ సీజన్‌లో ఇలా అడపాద డపా వర్షాలు పడితే చాలా రైతులంతా బతికిబయటపడ్డటే.

*–నిమ్మాయి పాపరాజు, సదాశివపేట*

# 'ఇచ్చిన హామీలు నెరవేర్చాలి'

**సంగారెడ్డి జోన్:** అక్టోబర్ విప్లవం– మనకర్తవ్యం అనే అంశంపై శుక్రవారం సంగారెడ్డిలోని కేవల్ కిషన్ భవన్‌లో సెమినార్ నిర్వహించారు. ఈసంద ర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సాయిలు మాట్లాడుతూ పెట్టుబడిదారి యాజమాన్యాలకు వ్యతిరేకంగా ఆనాడు కార్మిక వర్గం ఐక్యంగా ఉద్య మించిందన్నారు. ఎనిమిది గంటల పనిదినాన్ని సాధించుకున్నామన్నారు. నేటి పాలక పార్టీలు కార్మికులు సాధించుకున్న చట్టాలను తుంగలో తొక్కే ప్రయత్నాలు చేస్తున్నాయని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి కోటి ఉద్యోగాలు కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూ కార్మిక చట్టాలకు తూట్లు పొడుస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికలకు ముందు తర్వాత అనేక సందర్భాల్లో కార్మికులను రెగ్యూలరైజ్ చేస్తానని చెప్పినేడు కార్మికుల్లో అనైక్యతకు చిచ్చుపెట్టే ప్రయ త్నం చేస్తున్నారన్నారు. గ్రామ పంచాయతీ, ఐకేపీ, వీఆర్ఓ,ఫీల్డ్ అసిస్టెంట్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. కనీస వేతనం రూ.18 వేలు చెల్లించడంతో పాటు ఉద్యోగభద్రత, ఆరోగ్య కార్డులు, వారసత్వ ఉద్యోగాలు కల్పిం చాలని డిమాండ్ చేశారు. నాయకులు ఖాజ, శేఖర్, మాణెమ్మ, సుదర్శన్, అమృతలున్నారు.



**కొండాపూర్ మండలంలోని తొగర్‌పల్లి గ్రామంలో డంప్ యార్డు లేక పోవడంతో చెత్తా చెదారం ఇళ్ల మధ్యలో పడేస్తున్నారు. దీంతో ఆ కాలనీ అంతా భరించలేనంత దుర్వాసన వస్తోంది .సంబంధిత అధికారులు స్పందించాలి.**

### వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 8501925249

## న్యూస్ బాక్స్

### రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి

**హత్నూర(సంగారెడ్డి ):**తెలంగాణ రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి తోపాటు ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం పని చేస్తుందని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నిర్వ హించిన మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. రాజకీ యాలు పక్కన పెట్టి తెలంగాణ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే కేసీఆర్ లక్ష్యంగా పెట్టుకున్నరన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలోని ప్రతి గిరిజన తండాకు బీటీ రోడ్డు నిర్మాణం కోసం రూ.55కోట్లు మంజూర య్యాయన్నారు. రైతులకు 24గంటల ఉచిత విద్యుత్‌ను అందిస్తూ రైతుల సంక్షేమానికి పాటుపడుతున్నామన్నారు. నియోజకవర్గంలో 16 నూతనంగా విద్యుత్ సబ్ స్టేషన్‌లు నిర్మించామని,్రామరో ఐదు పనులు నిర్మాణంలో ఉన్నాయన్నారు. ఎంపీటీసీ సభ్యులకు, సర్పంచ్‌లకు ప్రత్యే కంగా నిధులు తీసుకురావడానికి కృషి చేస్తామన్నారు. వచ్చే ఉగాది వరకు ప్రతిఇంటికి మంచినీటి అందిస్తామన్నారు. సమావేశంలో ఎంపీపీ నిరుడి మల్లమ్మ,ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓ ప్రమీలనాయకులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

### పాపన్నగౌడ్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

**హత్నూర(సంగారెడ్డి):** సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని శుక్ర వారం మండలం లోని పలు గ్రామాల్లో ఘనం గా నిర్వహించారు. దౌల్తా బాద్ సమీపంలోని బీఎన్‌రెడ్డి గార్డెన్ లో తెలంగాణ గౌడసంఘం ఆ.ధ్వ ర్యంలో పాపన్నగౌడ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. దేవులపల్లిలో పాపన్నగౌడ్ జయంతిని ఘనంగా నిర్వహిం చారు. తెలంగాణ గౌడసంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజుగౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం అధికారికంగా పాపన్నగౌడ్ జయంతిని నిర్వహిం చాలని డిమాండ్ చేశారు. గౌడ సంఘం నాయకులు వీరేశంగౌడ్, లక్ష్మణ్‌గౌడ్, యాదాగౌడ్, స్వామిగౌడ్, అంజాగౌడ్, రంగాగౌడ్, పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

# మొక్కలకు ట్రీ గార్డులు ఏర్పాటు చేయాలి

సంగారెడ్డి అర్బన్:

హరితహారం మొక్కలకు ట్రీగార్డులు ఏర్పాటు చేసి సంరక్షించాలని జెడ్పీచైర్‌పర్సన్ రాజమణి మురళీ యాదవ్ అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన స్థాయీ సంఘ సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారంలో గత సంవత్సరం నాటిన మొక్కలు చాలా వరకు చనిపోయినందున ఈ సారి ట్రీగార్డులు ఏర్పాటు చేసి వర్షభావ పరిస్థితుల్లో మొక్కలకు నీళ్లుపోసి సంరక్షించాలన్నారు. సభ్యులు మాట్లాడుతూ గ్రామ, మండల, జిల్లా పరిషత్‌లకు సినరేజ్ గ్రాండ్ ట్రాన్స్‌ఫార్ నిధులు రానందున వెంటనే గ్రాంట్లు విడుదల చేయాలని కోరారు. అవసరమైన రూట్లల్లో కాలేజి, స్కూల్ విద్యార్థులకు అనుగుణంగా బస్సులు నడుపాలన్నారు. కాలుష్యం వెదజల్లుతున్న పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలన్నారు. శిథిలావస్థలో ఉన్న పాఠశాలలను గుర్తించి కూల్చివేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ద్వారా అమలు చేస్తున్న మీజిల్స్ రూబెల్లా కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులకు ఫోటోకాల్ ప్రకారం ఆహ్వానించాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీసీఈఓ రవి, సభ్యులు రజిమోద్దీన్, శారద, నాగరాణి, రాములుగౌడ్, స్వరూప, కిషన్‌రావు పవార్, జెడ్పీ సూపరింటెండెంట్ ఎం.జెమ్లా ,ఉమ్మడి జిల్లాకు చెందిన ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీచైర్‌పర్సన్ రాజమణి

# సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

కొండాపూర్(సంగారెడ్డి): సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 8, 9 తేదీల్లో మండల కేంద్రాల్లో ఆందోళనలు చేపట్టారు. అందులో భాగంగానే సెప్టెంబర్ 1న కలెక్టరేట్ ముట్టడి చేపడుతున్నట్లు టీఎస్‌సీపీఎస్‌ఈఏ సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక అతిథిగృహంలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్‌తో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆయా వేదికల ద్వారా వివిధ రకాల ఆందోళన ,పోరాటాలను నిర్వహిస్తున్న ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. సెప్టెంబర్ 1న విద్రోహదినంగా పాటించాలని, ఉపాధ్యాయులందరూ నల్లబ్యాడ్జిలు ధరించి జిల్లా కలెక్టరేట్‌ల ఎదుట నిర్వహించే సామూహిక ధర్నాలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొన్నారు.


వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సంఘ నాయకులు

## మెడికల్ కళాశాల సాధనకు ప్రజా ఉద్యమం

**టీజేఏసీ జిల్లా కన్వీనర్ బీరయ్య యాదవ్**

సంగారెడ్డి అర్బన్: సంగారెడ్డికి మెడికల్ కళాశాల సాధన కోసం ప్రజా ఉద్యమాన్ని చేపడతామని జేఏసీ జిల్లా కన్వీనర్ బీరయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం ఐబీ అతిథి గృహంలో విలేకర్లతో మాట్లాడారు. సంగారెడ్డి ప్రభుత్వాసుపత్రికి అనుబంధంగా మెడికల్ కళాశాల మంజూరు ప్రధాన సమస్యగా భావించి అఖిలపక్షం, ప్రజా సంఘాలను కలుపుకొని ఉద్యమిస్తామన్నారు. అందులో భాగంగా ఈ నెల 28న స్థానిక ఐబీ నుంచి పాత బస్టాండ్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహిస్తామన్నారు. జిల్లాలోని అన్ని పట్టణాలు, మండల కేంద్రాల్లో విడతల వారిగా ఉద్యమాలు చేపడుతామన్నారు. సింగూరు జలాలను స్థానిక అవసరాలను ఉపయోగించుటకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జేఏసీ కో–ఆర్డినేటర్ పల్పనూర్ శేఖర్, కో–కన్వీనర్ కె.కళ్యాణ్, జి.లక్ష్మయ్య, నాయకులు ఆర్.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# డిమాండ్ల పరిష్కారం కోసం ఆందోళన

సంగారెడ్డిజోన్: ఇందిర క్రాంతి పథకంలో పని చేస్తున్న మండల కంప్యూటర్ ఆపరేటర్లు, అకౌంటెంట్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సాయిలు డిమాండ్ చేశారు. శుక్రవారం సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట మండలస్థాయి కంప్యూటర్ ఆపరేటర్లు, అకౌంటెంట్లు చేపట్టిన నిరవధిక సమ్మె మూడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సీఐటీయూ క్లస్టర్ కార్యదర్శి సాయిలు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడో పీఆర్సీ కమిషనర్ సిఫారస్సు మేరకు కనీస వేతనం రూ.18 వేలు చెల్లించని పక్షంలో మనుగడ ప్రశ్నర్థక మవుతుందని తెల్చి చెప్పిందన్నారు. అమలు చేయాల్సిన అధికారులు రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడంతో ఆందోళన బాట చేపట్టాల్సి వచ్చిందని హెచ్చరించారు. పుష్కరకాలంగా క్షేత్రస్థాయిలో పని చేస్తున్న ఆపరేటర్లు, పని వేళకు మించి సకాలంలో డాటా ఎంట్రీ పూర్తి చేసుకున్న కనీస వేతనాలను అమలు చేయకపోవడం ప్రభుత్వ ద్వంద్య వైఖరీని నిదర్శనమన్నారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేంత వరకు సీఐటీయూ సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. ధర్నాలో జిల్లా అధ్యక్షురాలు కవిత, శోభన్, మోహన్, మంజులతోపాటు వివిధ మండలాలకు చెందిన ఆపరేటర్లు పాల్గొన్నారు.



సమ్మెలో పాల్గొన్న ఆపరేటర్లు

## ఖేడ్ ఇన్‌చార్జి సర్పంచ్‌గా నజీబ్

నారాయణఖేడ్: నారాయణఖేడ్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అప్పారావు షెట్కార్‌ను కలెక్టర్ విధుల నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు నారాయణఖేడ్ ఇన్‌చార్జి ఈఓపీఆర్డీ వెంకటేశం తెలిపారు. పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఈఓపీఈర్డీ ఉప సర్పంచ్ ఎం.ఎ నజీ బ్‌కు ఇన్‌చార్జి సర్పంచ్‌గా బాధ్యతలు అప్పగించారు. ఈఓపీఆర్డీ ఈ సందర్భంగా మాట్లాడు తూ కలెక్టర్ ఆదేశానుసారం ఉప సర్పంచ్ నజీ బ్‌కు ఇన్‌చార్జి సర్పంచ్‌గా బాధ్యత అప్పగిస్తున్నట్లు తెలిపారు. నిధుల దుర్వినియోగం, వి. దులపట్ల నిర్లక్ష్యం వహించడంతో కలెక్టర్ అ ప్పారావుషెట్కార్‌ను సస్పెండ్ చేసినట్లు తెలి పారు. బాధ్యతలు స్వీకరించిన ఇన్‌చార్జి సర్పం చ్ నజీబ్ మాట్లాడుతూ వార్డు సభ్యులు అంద రి సహకారంతో పట్టణం అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓమి స్కిన్, వార్డు సభ్యులు మారుతిరావు, దుర్గయ్య, యశోద గోపాల్, లచ్చమ్మ, నిర్మల, నా యకులు విఠల్, పరశురాం, జావిద్, దేవమ్మ, ప్రభాకర్, బాసిత్, ఎంపీటీసీ సభ్యులు ముజమిల్, మూఢ రామకృష్ణ, గౌస్‌చిస్తి, మున్వర్ ఖురేషి, యూసుఫ్ పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

సంగారెడ్డి జోన్: నిరుద్యోగ యువతకు ఉపాధిలో ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు నేషనల్ అకాడమి ఆఫ్ కన్‌స్ట్రక్షన్ అసిస్టెంట్ డైరెక్టర్ రాము ఒక ప్రకటనలో తెలిపారు. నిర్మాణ రంగంలో వివిధ రకాల వృత్తివిద్యా కోర్సుల్లో శిక్షణ పొందడానికి 19 నుంచి 35 సంవత్సరాలు మధ్య వయస్సు కలిగి ఉన్నవారు శిక్షణకు అర్హులన్నారు. ఆసక్తి గలవారు ఈ నెల 22వ తేదీ వరకు సంగారెడ్డి ప్రభుత్వ ఐటీఐ ఆవరణలోని న్యాక్ శిక్షణ కేంద్రంలో సంప్రదించాలన్నారు. అభ్యర్థులు సర్టిఫికెట్లు, మెమో, బోనోఫైడ్, ఆధార్, రేషన్ కార్డు, ఐదు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలతో హాజరుకావాలన్నారు. జనరల్ వర్క్స్ సూపర్‌వైజర్ కోర్సుకు ఇంటర్ లేదా ఐటీఐ అర్హత కలిగిన వారు, ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్ కోసం 9 లేదా 10వ తరగతి అర్హత కలవారు, ప్లంబింగ్, శానిటేషన్ కోసం 6 నుంచి 10వ తరగతి వరకు చదివిన వారు అర్హులన్నారు. మరిన్ని వివరాల కోసం 9966057942, 9490866293, 9959206337,9640427913 నంబర్లకు సంప్రదించవచ్చన్నారు.

## వందశాతం మరుగుదొడ్ల నిర్మాణానికి కృషి

ఝరాసంగం(జహీరాబాద్): జిల్లా పరిధిలో సీసీలు దత్తత తీసుకున్న గ్రామాల్లో ఈనెల చివరివరకు వంద శాతం మరుగుదొడ్లు నిర్మించుకునే విధంగా కృషి చేయాలని జిల్లా ప్రాజెక్టు మేనేజరు యాదయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన ఝరాసంగంలో జరిగిన మండల సమాఖ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సమావేశంలో బ్యాంక్‌లింకేజీ, కొత్త సంఘాల ఏర్పాటు, గ్రామ సంఘాల పనితీరు, రికవరీలు, వ్యక్తిగత మరుగుదొడ్లు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సీసీ ఒక గ్రామాన్ని దత్తత తీసుకోవటం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా 2017–18 ఆర్థిక సంవత్సరంలో జూన్ వరకు రూ.42కోట్ల రుణాలు మంజూరు చేశామన్నారు. గ్రామాల్లోని మహిళా సంఘంలోని సభ్యులు ఆర్థికంగా ఎదిగి, సంఘాలు బలోపేతం కావాలన్నారు. అదే విధంగా గ్రామాల్లో ప్రతి ఇంట్లో వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకోవాలన్నారు. సమావేశంలో ఎంపీడీఓ ఎల్లయ్య, మండల సమాఖ్య అధ్యక్షురాలు రాణెమ్మ, ఏపీఎం బాలక్రిష్ణ, సీసీలు నర్పమ్మ, దస్తప్ప, యాదగిరి, మల్లేషం, సంఘాల సభ్యులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న డీపీఎం యాదయ్య

## గిజిగాడు గూళ్లు



పచ్చని పొలాల మధ్య.. ఆకుపచ్చని గడ్డినారతో గిజిగాడు పక్షులు కట్టుకునే గూళ్లలో గొప్ప ఆర్కిటెక్చర్ దాగి ఉంటుంది. లేలేత ఆకుపచ్చని గడ్డి నారలను తీసుకొచ్చి.. పక్షులు ఒద్దికగా ఈ గూళ్లను నిర్మించుకుంటాయి. కొల్చారం వెళ్లే వరిగుంతం రహదారిలో ఇలాంటి గూళ్లు దర్శనమిస్తున్నాయి.

– కొల్చారం(నర్సాపూర్)

## 'సాక్షి' ఫొటో జర్నలిస్టుకు రాష్ట్రస్థాయి అవార్డు



ఉత్తమ చిత్రంగా అవార్డుకు ఎంపికైన ఫొటో



శివప్రసాద్

సంగారెడ్డి టౌన్: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ఐ అండ్ పీఆర్ శాఖ (సమాచార పౌరసంబంధాల శాఖ ) నిర్వహించిన రాష్ట్రస్థాయి ఫొటోగ్రఫీ పోటీల్లో సాక్షి దినపత్రిక స్టాఫ్ ఫొటోగ్రాఫర్ శివప్రసాద్ ను అవార్డు వరించింది.బంగారు తెలంగాణ , తెలంగాణ పండుగలు , ఫొటో జర్నలిజం విభాగాల్లో హరితహారం , మిషన్ భగీరథ , ఆరోగ్యలక్ష్మి , బోనాలు ,బతుకమ్మ కాన్సెప్ట్ ల పై రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహించారు . అందులో ఆరోగ్య లక్ష్మికి గాను సంగారెడ్డి జిల్లా సాక్షి ఫొటో జర్నలిస్ట్ శివప్రసాద్ రాష్ట్ర స్థాయి ఫొటోగ్రాఫర్‌గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనను 'సాక్షి' బృందం అభినందించారు . ఈ రోజు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ లోని స్టేట్ గాలరీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ మాదాపూర్ లో నిర్వహించే అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో అవార్డు అందుకొనున్నారు .

# అటెండరే.. ఉపాధ్యాయుడు

- ప్రసూతి సెలవులపై వెళ్లిన ఉపాధ్యాయురాలు
- ప్రస్తుతం కాంట్రాక్ట్ అటెండరే దిక్కు
- బండంపేట ప్రాథమిక పాఠశాలలో దుస్థితి

హత్నూర(సంగారెడ్డి)

తెలంగాణ ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నది ప్రకటిస్తున్నప్పటికి విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం మూలంగా గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలల పనితీరు పూర్తిగా అధ్వాన స్థితిలో దిగజారి పోతుంది. దీనికి నిదర్శనం హత్నూర మండలం బండంపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలే. ఈ పాఠశాలలో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు 35 మంది విద్యార్థులు చదువుతున్నారు. అది ఏకోపాధ్యాయ పాఠశాల కావడంతో అక్కడా ఉపాధ్యాయురాలు స్రవంతి పనిచేస్తున్నారు. ఆమె ప్రస్తుతం ప్రసూతి సెలవుపై జూలై 20న వెళ్లారు. సుమారు నెల రోజులు గడుస్తున్నా ఈ పాఠశాలకు నూతనంగా ఒక ఉపాధ్యాయుడిని నియమించాలన్న ధ్యాస విద్యాశాఖ అధికారులకు లేకపోవడంతో సుమారు నెల రోజులుగా కాంట్రాక్ట్ పద్ధతిలో పాఠశాలలో పని చేస్తున్న అటెండర్ కరీముద్దిన్ రోజు పాఠశాల తెరచి విద్యార్థులకు తెలిసిన కాడికి పాఠాలు బోధిస్తున్నాడు. ఉపాధ్యాయుడు లేకపోవడంతో నెల రోజులుగా తమ పిల్లలు నష్టపోతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల వరండాలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు విద్యార్థులతో పాటే ఆందోళన చేపట్టడంతో విషయం బయటపడింది.



ఆందోళన చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

### డీఈఓ దృష్టికి తీసుకెళ్లాం

బండంపేట పాఠశాల ఉపాధ్యాయురాలు ప్రసూతి సెలవుపై వెళ్లడంతో ఇతర పాఠశాల ఉపాధ్యాయులను డిప్యూటేషన్‌పై వేస్తే ఎవరూ వెళ్లడం లేదన్న విషయాన్ని డీఈఓ దృష్టికి తీసుకెళ్లాం. త్వరలోనే ఒక ఉపాధ్యాయుడిని నియమిస్తాం. విద్యార్థులకు నష్టం జరిగిన మాట వాస్తవమే.

– వెంకటేశ్వర్లు, ఎంఈఓ

### గత ఏడాది నుంచి ఆంగ్ల మాధ్యమం..

గత సంవత్సరం ఈ పాఠశాలను ఆంగ్లమాధ్యమ పాఠశాలగా మార్చడంతో సర్పంచ్ బుచ్చిరెడ్డి ప్రత్యేక చొరవతో ప్రైవేట్ పాఠశాలకు వెళ్లే విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు, నాణ్యమైన విద్యను అందిస్తున్నామని ప్రకటిస్తున్న ప్రభుత్వం క్షేత్రస్థాయి అధికారుల నిర్లక్ష్యం వల్ల పేద విద్యార్థులకు విద్య అందడం లేదు. ఇప్పటికైనా విద్యాశాఖ ఉన్నతాధికారులు ఈ నిర్లక్ష్యంపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేశారు.

## పాపన్న గౌడ్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి



నివాళులర్పిస్తున్న నాయకులు

దుబ్బాక

స్వాతంత్ర్య ఉద్యమంలో వీరోచిత పోరాటం చేసి ప్రాణాలు అర్పించిన సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలని తెలంగాణ గౌడ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు రాగుల సిద్ధిరాములు గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం రామక్కపేటలో గౌడ సంఘం ఆధ్వర్యంలో పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకుని పాపన్న చిత్రపటానికి పూల మాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాపన్న గౌడ కులస్తులకే కాకుండా సమ సమాజ స్థాపన కోసం అవిశ్రాంత ఉద్యమం చేశారన్నారు. సర్దార్ ఆశయ సాధన కోసం ప్రతి గౌడ్ ముందుకు సాగాలన్నారు. తెలంగాణ ప్రాంతంలో పుట్టి పెరిగిన సర్వాయి పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేశాడన్నారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు దొంతగొని ముత్తాగౌడ్, అమర్‌నాథ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, స్వామి గౌడ్, శ్రీకాంత్ గౌడ్, రాజమణి, లక్ష్మి పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌వి స్వార్థ రాజకీయాలు

*టీఆర్‌ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శేఖర్‌గౌడ్*

**సిద్దిపేటఅర్బన్:** మెడికల్ కళాశాల అంశంలో కాంగ్రెస్ నేతలు దీక్షల పేరిట దొంగ నాటకాలాడుతూ స్వార్థ రాజకీయాలు చేస్తున్నారని టీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శేఖర్‌గౌడ్, జిల్లా సమన్వయకర్త మెరుగు మహేశ్‌లు ఆరోపించారు. ఇందిరగాంధీ హయాంలో దేశవ్యాప్తంగా ఒకే విధానంతో పనిచేస్తే నేటి కాంగ్రెస్ నేతలు జిల్లాకో విధానాన్ని అవలంబిస్తూ చిల్లర రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. మెడికల్ కళాశాల విషయంలో కాంగ్రెస్ నేతల తీరును నిరసిస్తూ జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ విగ్రహానికి శుక్రవారం వినతి పత్రాన్ని అందించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంగారెడ్డికి కేటాయించిన మెడికల్ కళాశాలను సిద్దిపేటకు తీసుకుపోయారని జగ్గారెడ్డి, కరీంనగర్‌కు మంజూరి అయిన కళాశాలను సిద్దిపేట తరలించారని పొన్నం ప్రభాకర్ ఇలా అవగహన లేకుండా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు.



వినతి పత్రాన్ని అందజేస్తున్న టీఆర్‌ఎస్వీ నాయకులు

కార్యక్రమంలో టీఆర్‌ఎస్వీ నాయకులు రామ్మోహన్, భిక్షపతి, నాగరాజు, వంశీ, శ్రీను, డిగ్రీ కళాశాల కన్వీనర్ సామల్ల రమాకాంత్, శ్రీను, రమేశ్, స్వామి, రాజేందర్, శివ, యశ్వంత్, ఆదర్శ్, రమేశ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖలో విలీనం చేయొద్దు

**కొండపాక (గజ్వేల్):** రెవెన్యూ వ్యవస్థను వ్యవసాయ శాఖలో వీలీనం చేయకూడదని వీఆర్‌ఏల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అమ్ముల బాల్‌నర్సయ్య ప్రభుత్వాన్ని కోరారు. కొండపాకలో ఆయన మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థలో కింది స్థాయిలో పని చేస్తున్న వీఆర్‌ఏ, వీఆర్వోలను గ్రామ రెవెన్యూ వ్యవస్థను రద్దు చేసి వ్యవసాయ శాఖలో వీలీనం చేయడానికి ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. వీఆర్‌ఏ వ్యవస్థ నైజాం కాలం నాటి నుంచి ఏలాంటి ప్రభుత్వ స్కేల్ లేకుండా పార్టు టైం పేరుతో పని చేస్తూ వస్తుందన్నారు. ప్రభుత్వ ఆలోచనా విధానంలో మార్పు రాని యేడల ఉద్యమ బాట పట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. గ్రామాల్లో జనన మరణాలు, ప్రభుత్వం నిర్వహించే సమగ్ర సర్వేలు, ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి వెళ్లేలా చేయడంలో వీఆర్‌ఏలే కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింలు, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఒక రోజు రాష్ట్రస్థాయి సదస్సు

సిద్దిపేటఅర్బన్

ఉన్నత విద్యలో 'ఓపెన్ ఎడ్యుకేషనల్ రీసోర్సెస్' అనే అంశంపై ఒక రోజు రాష్ట్రస్థాయి సదస్సు సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాల గ్రంథాలయ విభాగం అధ్వర్యంలో అటానమస్ నిధులతో నిర్వహించే ఈ సదస్సుకు ఆర్గనైజింగ్ సెక్రటరీగా కళాశాల లైబ్రేరియన్ దుర్గాప్రసాద్ వ్యవహరిస్తారన్నారు. ఉచిత విద్య సమాచారం పొందే విధానాలు, పరిశోధనా సిద్ధాంతాలు, ఈ బుక్స్, జర్నల్స్, ఇన్ఫర్మేషన్ నెట్‌వర్క్ తదితర అంశాలపై సదస్సులో చర్చ ఉంటుందిని తెలిపారు. ముఖ్యఅతిథిగా తెలగాంణ రాష్ట్ర గ్రంథాలయ సంఘం అధ్యక్షుడు ప్రొఫెసర్ లక్ష్మణ్‌రావు, వక్తలుగా సుదర్శన్‌రావు, రవి, యాదయ్యతో పాటు ఉన్నత విద్యామండలి సభ్యులు డాక్టర్ పాపయ్యలు హాజరై మాట్లాడుతారని తెలిపారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

**హుస్నాబాద్‌రూరల్:** తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 21న రాష్ట్ర విద్యాశాఖ సంచాలక కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు శంకర్‌నాయక్ అన్నారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని అన్నారు. ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయులకు ఉన్నత చదువులకు ప్రతిబంధకంగా ఉన్న 26559 మెమోను రద్దు చేసి, 342 జీఓను పునరుద్ధరించాలన్నారు. సంఘాలకు అతీతంగా ఉపాధ్యాయులు అందరూ పాల్గొని ముట్టడి కార్యక్రమంను జయప్రదం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం అక్కన్నపేట, హుస్నాబాద్ మండల అధ్యక్షులు నల్లగట్ల వెంకటేశ్, నెహ్రూనాయక్, తిరుపతి, కె.వెంకటేశ్వర్లు, హన్మంతు తదితరులు ఉన్నారు.



## చివరకు మిగిలేది?

గతమెంతో ఘనం.. ఈ నానుడికి ఈ చిత్రం సరిగ్గా సరిపోతుంది. నాడు వ్యవసాయంలో ఎంతో కీలకంగా ఉన్న ఎండ్లబండ్లు క్రమంగా ప్రాభవం కోల్పోతున్నాయి. యాంత్రీకరణ, సాగులో నూతన పద్ధతులు రావడంతో దాదాపుగా ఎండ్లబండ్లను రైతులు వినియోగించడం తగ్గించుకుంటున్నారు. చివరకు పొలాల పక్కన ఇలా నిరుపయోగంగా కనిపిస్తున్న ఓ ఎండ్లబండి.. మిరుదొడ్డి మండలంలో కనిపించింది.

– మిరుదొడ్డి(దుబ్బాక)



## వెండి మబ్బులు

ప్రకృతి కాన్వాస్‌పై కొలువుదీరిన అద్భుతమైన పెయింటింగ్‌లా కనిపిస్తుంది కదా ఈ చిత్రం. అప్పుడప్పుడు మాత్రమే ఇలాంటి అద్భుతాలు ఆకాశంలో వెలుగుచూస్తుంటాయి. సాయంసంధ్య వేళ.. ఎర్రటి కిరణాలు నల్లబారే సమయంలో కనిపించే మబ్బులకు ఆ దేవుడు మాత్రమే రంగులు అద్దగలడు అనేలా కనిపిస్తున్న ఈ దృశ్యం.. ఝరాసంగం మండల పరిధిలోని వనంపల్లి గ్రామ శివారులో 'సాక్షి' క్లిక్‌మనిపించింది.

– ఝరాసంగం(జహీరాబాద్)





# దృశ్యం

అనురాగం



సంబరం



– మిరుదొడ్డి(దుబ్బాక)

– శివప్రసాద్, సాక్షి ఫొటోగ్రాఫర్, సంగారెడ్డి



తీక్షణం

పులకరింత



రెప్పపాటులో కనిపించే దృశ్యాలను క్షణంలో బంధించేదే కెమెరా. గడిచిన క్షణాలకు.. మాటలకందని భావాలకు.. సంస్కృతులకు, సంప్రదాయాలకు సజీవ సాక్ష్యం ఈ దృశ్యం. నేడు అంతర్జాతీయ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా 'సాక్షి' అందిస్తున్న అపురూప చిత్రమాలిక..

అనుబంధం





– హుస్నాబాద్‌రూరల్

భుక్తి

– శివప్రసాద్, సాక్షి ఫొటోగ్రాఫర్, సంగారెడ్డి



కేరింత

ఆత్మీయం



సందేహం



శక్తి



– హుస్నాబాద్‌రూరల్

– దేవేంద్ర, సాక్షి ఫొటోగ్రాఫర్, మెదక్



సవ్వడి

సందడి



– శివప్రసాద్, సాక్షి ఫొటోగ్రాఫర్, సంగారెడ్డి



వయ్యారం

ఆహ్లాదం



– మిరుదొడ్డి(దుబ్బాక)



దరహాసం

జీవనం



– మిరుదొడ్డి(దుబ్బాక)

రమణీయం



– దేవేంద్ర, సాక్షి ఫొటోగ్రాఫర్, మెదక్

# శ్రమజీవుల సూపర్‌బజార్



జోగిపేట సంత రోజు కూరగాయల విక్రయాలు

**పెరుగుతున్న ఆదాయం.. అంతకు మించి 80 ఏళ్ల చరిత్ర జోగిపేట సంతది. ప్రతి ఆదివారం ఈ సంత కిక్కిరిసిపోతుండటంతో పాటు రూ.కోటికి పైగా లావాదేవీలు జరగడం గమనార్హం. ముఖ్యంగా తాజా కూరగాయలు చౌకగా దొరుకుతాయనే అభిప్రాయం అక్కడి ప్రజల్లో ఉంది. అదీకాకుండా పశువుల అంగడికీ జోగిపేట సంత కీలకం.**

- జోగిపేట సంతకు 80 ఏళ్ల చరిత్ర
- రూ.కోటికి పైగా వ్యాపారాలు
- పట్టణాభివృద్ధిలో ఈ ఆదాయం కీలకం
- గొర్రెల, పశువుల క్రయవిక్రయాలు
- ఇతర జిల్లాల నుంచి ప్రజల రాక
- సౌకర్యాలు కల్పించాలంటున్న వ్యాపారులు

జోగిపేట:

రైతుల ప్రయోజనాల నిమిత్తం 80 ఏళ్ల క్రితం జోగిపేట అంగడి ప్రారంభమైందని స్థానికంగా ఉండే వృద్ధులు చెబుతుంటారు. వివిధ గ్రామాలకు చెందిన రైతులు పండించిన ధాన్యం, కూరగాయలను పట్టాణానికి తీసుకొచ్చి.. విక్రయించడం, తమకు కావాల్సిన వస్తువులు కొనుగోలు చేయడానికి ఈ అంగడి ఏర్పాటుచేశారు. అప్పట్లో ఈ అంగడి క్లాక్ టవర్ ఏరియాలో కొనసాగేది. ఆపై కూరగాయల మార్కెట్, బసవేశ్వర విగ్రహం వరకు పెరిగింది. పశువుల సంతను వ్యవసాయ కార్యాలయం, మేకల అంగడిని మాసానిపల్లి చౌరస్తా ప్రాంతాల్లో నిర్వహిస్తున్నారు.

### ఇతర జిల్లా నుంచి..

జోగిపేట సంతకు సంగారెడ్డి జిల్లా పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచే కాకుండా మెదక్ జిల్లా పరిధిలోని రంగంపేట, నర్సాపూర్, కౌడిపల్లి, అల్లాదుర్గం, రేగోడ్, టేక్మాల్ ప్రాంతాల నుంచి కూడా ప్రజలు వస్తుంటారు. సంత రోజున వేలాది మంది జోగిపేటకు తరలివస్తారు. ముఖ్యంగా పశువులు, మేకల కొనుగోలు కోసం దూర ప్రాంతాల నుంచి వస్తుండటంతో విక్రయాలు భారీగా సాగుతుంటాయి.

### కనిపించని సౌకర్యాలు

తైబజారు వసూళ్ల పేరుతో వేల రూపాయలు వసూలు చేస్తున్న నగర పంచాయతీ.. సంత రోజున వచ్చేవారి కోసం కనీస సౌకర్యాలను కల్పించడంలో అధికారులు విఫలమయ్యారు. కనీసం మంచినీటి సౌకర్యాన్ని కూడా కనిపించని దుస్థితి. పట్టణంలో ఎక్కడా కమ్యూనిటీ మూత్రశాలలు, మరుగుదొడ్లు లేవు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చేవారికి కనీసం నీడ లేదు. మండుటెండలోనే కూరగాయలు, ఇతర వస్తువులు విక్రయించుకోవాల్సిన పరిస్థితి. వర్షం వస్తే తలదాచుకోవడానికి షెడ్‌లు సైతం నిర్మించలేదు.

### వ్యాపారాలు కిటకిట

ఈ సంత పేదోడి సూపర్ మార్కెట్‌గా పేరుగాంచింది. వారం రోజులు కష్టపడి.. కూడబెట్టిన సొమ్ముతో కుటుంబంతో కలిసి అనేక మంది ఇక్కడికి వస్తుంటారు. వారం రోజులకు సరిపడా సరుకులతో పాటు తమ చినఆన్నారులకు ఇష్టమైన వస్తువులు కొనుగోలు చేస్తుంటారు. ఈక్రమంలో సంత రోజు జోగిపేటలోని హోటళ్లు, ఇతర వ్యాపారాలు కిటికిటలాడుతున్నాయి.

### 100 గ్రామాల ప్రజల రాక

ఆదివారం జరిగే సంతలో దాదాపు కోటి రూపాయల లావాదేవీలు జరుగుతాయని ఓ అంచనా. పశువులు, మేకల విక్రయాలతో పాటు ఎక్కువగా కిరాణం, దుస్తులు, స్టీలు సామాన్లు, ఎరువులు, చిల్లర వస్తువుల షాపులు కొనసాగుతున్నాయి. దాదాపు 100 గ్రామాల ప్రజలు సంతకు వస్తుంటారు.



### ఎడ్లబండ్లలో వచ్చేటోళ్లు

నా చిన్నప్పటి నుంచే జోగిపేట అంగడి ఉంది. చుట్టుపక్కల గ్రామాల రైతులు ఆదివారం ఇక్కడకు వచ్చి కూరగాయలు, వస్తువులు అమ్ముతుండే. మొదట్లో క్లాక్‌టవర్ వద్ద దుకాణాలు నడిసేవి. దాదాపు 50 ఏళ్లుగా జనాలు మస్తుగా వస్తున్నరు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఎడ్లబండ్లు కట్టుకొని మరీ బట్టలు, బాసాన్లు, కిరాణ సామాన్లు తీసుకొని పోయేటోళ్లు. ఇప్పుడు సంత రోజున బజారులో నడచుకుంటూ వెళ్లే పరిస్థితి కూడా లేదు.

– అరిగె ఆశయ్య, స్వాతంత్ర్య సమరయోధుడు, జోగిపేట

### 40 ఏళ్లుగా మేకల కోసం..

40 ఏళ్లుగా మేకల సంతకు వస్తున్నా. ఏ కార్యమున్నా చుట్టు ప్రక్క ప్రాంతాల వారు జోగిపేటకే వచ్చి కొనుగోలు చేస్తారు. సంత రోజున మేకలు కొంత తక్కువ ధరలకు లభిస్తాయని మా నమ్మకం. ఆషాఢమాసంలో అయితే మేకలు, గొర్రెల అమ్మకాలు బాగా జరుగుతాయి. ఏడాదికి ఒక్కసారి సంత స్థలాలను మారుస్తుండటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అంతేకాకుండా కొన్ని గ్రామాలకు సంత దూరం అవుతుంది.

– మొగులయ్య, డాకూరు



### సౌకర్యాలు కల్పిస్తాం

సంతలో ప్రజలకు అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటాం. కమ్యూనిటీ మూత్రశాలలు, మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలనే ఆలోచన ఉంది. రైతు బజార్ నిర్మాణం చేపట్టేందుకు స్థల సేకరణ కూడా పూర్తయ్యింది. ఎమ్మెల్యే నిధులు మంజూరు చేయిస్తున్నారు. ప్రస్తుతం నిర్మించిన మార్కెట్ భవనంలో మాంసం విక్రయాలు జరిపే అవకాశాలు ఉన్నాయి.

– కవిత సురేందర్‌గౌడ్, చైర్‌పర్సన్, జోగిపేట



## 'చూపు'లో మార్పు

ఇప్పటి క్షణాన్ని రేపటి తీపిగుర్తుగా మార్చడంలో ఫొటోలు కీలకం. ఈక్రమంలో కెమెరాలు రోజుకో విధంగా టెక్నాలజీని అందిపుచ్చుకుంటున్నాయి. పాతతరం నుంచి కొత్తతరం వరకు కెమెరాలను ఎలా రూపుదిద్దుకున్నాయో? ఈ చిత్రాల్లో చూడొచ్చు.

– బి.శివప్రసాద్, స్టాఫ్ ఫొటోగ్రాఫర్, సంగారెడ్డి

# వలస.. వరుస..

గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కరువవడంతో అనేకమంది పట్టణాలకు వలసపోతున్నారు. వీరిలో కొందరు కంపెనీల్లో.. మరికొందరు రోజు కూలీలుగా పనిచేస్తున్నారు. ఇంకొందరు మాత్రం వంట చెరుకును పట్టణ శివారుల నుంచి తీసుకొచ్చి విక్రయిస్తుంటారు. మెదక్ పట్టణంలో ముగ్గురు మహిళలు ఒకరి వెనుక ఒకరు కట్టెలు మోసుకొస్తుండగా 'సాక్షి' క్లిక్‌మనిపించింది.
- దేవేంద్ర, ఫొటోగ్రాఫర్, మెదక్



## ప్రతి మొక్కనూ సంరక్షించాలి

ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి



మొక్కలు నాటి నీరు పోస్తున్న ఎస్పీ

**సంగారెడ్డి క్రైం:** నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలని ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి సూచించారు. హరితహారం కింద సంగారెడ్డిలోని రాజంపేట పోలీస్ క్వార్టర్స్ వద్ద శుక్రవారం ఐదువందల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఇప్పటికే జిల్లావ్యాప్తంగా 62వేల501 మొక్కలు నాటామని, వర్షకాలం పూర్తయ్యేనాటికి ఇంకా విస్తృతంగా మొక్కలు నాటుతామని అన్నారు. కార్యాలయ ఆవరణలో, డీటీసీలో మొక్కలు నాటినట్లు తలెఇపారు. కార్యక్రమంలో డీఎస్పీ తిరుపతన్న, పట్టణ సీఐ రామకృష్ణరెడ్డి, రఘు, ఆర్ఐ హరిలాల్, ఆర్ఎస్ఐ కృష్ణ పాల్గొన్నారు.

## రోహిత్ ఆత్మహత్యకు కేంద్ర మంత్రులే కారణం

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దహనం




దిష్టిబొమ్మ దహనం చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

**సంగారెడ్డి క్రైం:** రోహిత్ వేముల ఆత్మహత్యకు కేంద్ర మంత్రులే కారకులని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమేశ్ ఆరోపించారు. శుక్రవారం సంగారెడ్డి కొత్తబస్టాండ్ ప్రాంతంలో రూపన్‌వాలా కమిటీ నివేదికకు వ్యతిరేకంగా కేంద్ర మంత్రుల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆయన మాట్లాడుతూ హెచ్‌సీయూలో కుల వివక్ష తాండవిస్తోందని, ఆత్మహత్యకు కారకులను బయటకు రానీయకుండా కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. కేంద్ర మంత్రులకు క్లీన్ చీట్ ఇవ్వడం, వీసీని సమర్థించడం సిగ్గుచేటన్నారు. రవితేజ, మహేశ్, మల్లేశ్, ప్రశాంత్, కుమార్, సురేశ్, యూసుఫ్ పాల్గొన్నారు.

# గేట్లు తెరుచుకున్నాయ్..!

- అందుబాటులోకి ఐబీ అతిథి గృహం
- రాజకీయ కారణాలతో 38 రోజులుగా తాళం



తెరిచిన ఐబీ అతిథిగృహం

**సంగారెడ్డి అర్బన్:** రాజకీయ కారణాలతో 38 రోజులుగా మూతపడిని సంగారెడ్డి ఐబీ ద్వారాలు శుక్రవారం తెరచుకున్నాయి. రెండు వర్గాల మధ్య రాజకీయ విభేదాలతో ఐబీ ద్వారానికి తాళం పడిన విషయం తెలిసిందే. దాంతో ఎప్పుడూ సందడిగా ఉండే ఐబీ బోసిపోయింది. ఇటీవలే జేఏసీ నాయకులు విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో తిరిగి యథావిధిగా ఐబీలో కార్యక్రమాలు జరుగుతున్నాయి.

గత నెల ఏడో తేదీన మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి జన్మదిన వేడుకలను ఐబీ ఆవరణలో అట్టహాసంగా నిర్వహించిన సమయంలో టీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య విభేదాలు తలెత్తాయి. రెండు పార్టీల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితులున్నాయి. మెడికల్ కాలేజి, తదితర అంశాలపై పరస్పర విమర్శలు, ఆరోపణలు చేసుకుంటున్నారు. సదాశివపేటలో 5,500 ఇళ్ల పట్టాల అంశంపైనా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. విలేకరుల సమావేశాలు నిర్వహించి ఇరుపార్టీల నాయకులు పరస్పర ఆరోపణలు చేసుకున్నారు. ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, జగ్గారెడ్డి అనుచరులు కరపత్రాల ద్వారా పరస్పర వ్యతిరేక ప్రచారాన్ని జరిపారు.

కాగా జూలైలో జగ్గారెడ్డి జన్మదినానికి అనుమతి లేదంటూ టీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. ఆయన వెంటనే ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎంపీ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో మాట్లాడినట్లు సమాచారం. ఆర్అండ్‌బీ అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో అప్పటి నుంచి ప్రధాన ద్వారానికి తాళం వేసి ఉంచారు. ఎప్పుడూ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో సందడిగా ఉండే ఐబీ అప్పటినుంచి చిన్నబోయింది. అయితే ఐబీ అతిథి గృహాన్ని వినియోగంలోకి తేవాలని, రాష్ట్రంలో ఎక్కడా లేని ఆంక్షలు ఇక్కడే ఎందుకు విధిస్తున్నారని జేఏసీ జిల్లా నాయకులు ఆర్అండ్‌బీ ఈఈని సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు ఇవ్వాలని కోరారు. అనంతరం జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఐబీ అతిథిగృహాన్ని వెంటనే తెరిచేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన అధికారులు అతిథిగృహాన్ని యథావిధిగా అందుబాటులోకి తెచ్చారు. దాంతో అక్కడ ఎప్పటిలాగే సందడి వాతావరణం కనిపిస్తోంది. ఇటీవలే మున్సిపాలిటీ సిబ్బంది ఆవరణలో పిచ్చి మొక్కలు తొలగించారు. ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంది.

## ట్రాన్స్‌కో కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన

**సంగారెడ్డిజోన్:** విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్స్ రిపేరింగ్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్మికులు శుక్రవారం సంగారెడ్డిలోని ట్రాన్స్‌కో ఎస్ఈ కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు అర్జున్‌రెడ్డి మాట్లాడుతూ.. 18 రోజులుగా కార్మికులు ఆందోళన చేస్తున్నా జిల్లా యంత్రాంగం స్పందించడం లేదన్నారు. కార్మిక చట్టాల ప్రకారం సమానపనికి, సమాన వేతనం కల్పించడంతో పాటు ఉద్యోగభద్రత, ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం జేసీ వాసం వెంకటేశ్వర్లుకు వినతిపత్రాన్ని అందజేశారు. అంతకు ముందు డీటీఓ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన కార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## 'గీతం'లో ఏరో మోడలింగ్ వర్క్‌షాప్



కెప్టెన్ ప్రభాత్‌తో విద్యార్థులు

**పటాన్‌చెరు:** పటాన్‌చెరు మండలం రుద్రారం పరిధిలోని గీతం యూనివర్సిటీలో శుక్రవారం నిర్వహించిన ఏరో మోడలింగ్ వర్క్‌షాప్ విద్యార్థులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు టాయ్ ఏరోప్లేన్‌లను ఎగరేశారు. ఇండిగో ఎయిర్‌లైన్స్ పైలట్, ఇండియన్ ఎయిర్ ఫోర్స్ కమాండర్ కెప్టెన్ ప్రభాత్ నేతృత్వంలో నిర్వహించిన కార్యక్రమం గీతం ఏరోస్పేస్ విద్యార్థుల్లో ఉత్తేజం నింపింది. తాను నడిపిన విమానాల విశేషాలను, అనుభవాలను పైలట్ వివరించారు. అప్పటికప్పుడు రెండు రకాల విమానాలను తయారు చేయించి రిమోట్ సాయంతో ఎగిరేలా చేశారు.

# ఒక్క రోజే 50వేల మందికి టీకాలు

- జిల్లాలో విశేష స్పందన
- మీజిల్స్, రుబెల్లా వ్యాధుల నిర్మూలన
- వైద్య, ఆరోగ్యశాఖ జిల్లా అధికారి ఎంఆర్ రాథోడ్



ఎంఆర్ టీకా వేస్తున్న డీఎంహెచ్ఓ



వ్యాక్సినేషన్‌ను పరిశీలిస్తున్న రాష్ట్రబృందం

**జోగిపేట(అందోలు):** జిల్లాలో ఎంఆర్ టీకాలకు విశేష స్పందన వస్తోందని, గురువారం ఒక్కరోజే జిల్లావ్యాప్తంగా దాదాపు 50వేల మంది పాఠశాల విద్యార్థులకు టీకాలు వేశామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎంఆర్ రాథోడ్ తెలిపారు. శుక్రవారం జోగిపేటలోని బాలికోన్నత పాఠశాల, డాన్‌బాస్కో పాఠశాలల్లో విద్యార్థులకు స్వయంగా టీకాలు వేశారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలు, గురుకుల, ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలల్లో కూడా టీకాలు వేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని పాఠశాలల్లో 2లక్షల57వేల923 మంది, అంగన్‌వాడీ కేంద్రాల్లో లక్షకుపైగా పిల్లలున్నారని, నిర్దేశిత సమయంలోగా వారందరికీ టీకాలు వేస్తామని వెల్లడించారు. టీకాలతో ఎలాంటి ఇబ్బందులూ ఉండవని, ఇప్పటి వరకు అలాంటి సమాచారం ఎక్కడి నుంచి రాలేదని చెప్పారు. కొంతమంది భయంతో టీకాను నిరాకరరిస్తున్నట్లు తెలిసిందని, అలాంటి వారికి సిబ్బంది నచ్చజెప్పి టీకాలు వేస్తున్నారని అన్నారు. ఆయన వెంట ఎంఆర్ వ్యాక్సిన్ డివిజన్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ మహేందర్‌రెడ్డి, లెప్రసీ డీపీఎం విప్లవరెడ్డి, మెడికల్ ఆఫీసర్ నృపేన్ చక్రవర్తి, హెచ్ఈఓ విజయ్‌కుమార్, ప్రధానోపాధ్యాయురాలు రాధాబాయి తదితరులు ఉన్నారు.

### వ్యాక్సినేషన్ తప్పనిసరి

ప్రోగ్రాం అధికారి గాయత్రి

**జహీరాబాద్:** తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పక టీకాలు వేయించాలని ప్రోగ్రాం జిల్లా అధికారి డాక్టర్ గాయత్రి సూచించారు. జహీరాబాద్‌లోని గాంధీ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో టీకాలు వేశారు. ముఖ్య అతిథిగా గాయత్రి పాల్గొన్నారు. తల్లి దండ్రులు పిల్లలకు టీకాలు వేయించడంపై శ్రద్ధచూపాలన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డబ్ల్యూహెచ్ఓ డాక్టర్ చిరాగ్, జహీరాబాద్ అధ్యక్షుడు డాక్టర్ నాగరాజ్‌పాటిల్, సభ్యులు గౌతం, చందు, చంద్రశేఖర్, శ్రీరాములు, అరుణ్‌కుమార్, బసవకుమార్, ప్రిన్సిపాల్ రమాదేవి పాల్గొన్నారు.

### వ్యాక్సినేషన్‌ను పరిశీలించిన రాష్ట్ర బృందం

**నారాయణఖేడ్:** మీజిల్స్, రుబెల్లా వ్యాక్సినేషన్‌ను రాష్ట్ర పరిశీలకుల బృందం సభ్యులు శుక్రవారం నారాయణఖేడ్‌లో పరిశీలించారు. పరిశీలకులు డా.జితేంద్ర, డా.శోయబ్ టీకాలు వేసే కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. కృష్ణవేణి పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇన్‌చార్జి డీఎంహెచ్ఓ కె.భాస్కర్, వైద్యసిబ్బంది జెట్ల భాస్కర్, పరశురాం, గోపీనాథ్, ఇందిరారాణి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఇమ్యూనైజేషన్ అధికారిపై కలెక్టర్ ఆగ్రహం?

**సంగారెడ్డి టౌన్:** జిల్లావ్యాప్తంగా గురువారం ప్రారంభించిన ఎంఆర్ వ్యాక్సినేషన్ వివరాలు ఎప్పటికప్పుడు మీడియాకు వివరించడంలో అలసత్వం వహించిన జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి పనితీరుపై కలెక్టర్ మాణిక్కరాజ్ కణ్ణన్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు విశ్వసనీయ సమాచారం. శుక్రవారం కలెక్టర్ మహిళాశిశు ఆరోగ్యం ప్రాజెక్టు అధికారి డాక్టర్ గాయత్రిదేవికి ఫోన్ చేసి సదరు అధికారి నుంచి వివరణ తీసుకోవాలని కోరినట్లు తెలిసింది. అన్ని జిల్లాల్లో కార్యక్రమ వివరాలు మీడియాకు వెల్లడించగా ఒక్క సంగారెడ్డి జిల్లాలోనే ఎందుకు తెలపలేదని కలెక్టర్ ప్రశ్నించినట్లు సమాచారం.

## బొమ్మరిల్లు



కాలాలు మారిన.. తరాలు అంతరించిపోయినా.. పల్లె వాతావరణం ఎప్పటికీ ఆకర్షణీయంగానే కనిపిస్తుంటుంది. చిన్నారులు ఉదయం వేళలో పాఠశాలకు వెళ్తూ.. సాయంత్రం పూట కాసేపు ఆటలాడుకుంటూ ఎంజాయ్ చేస్తుంటారు. పట్టణాలలో కనిపించని అనేక ఆటలు గ్రామాల్లో తరచూ కనిపిస్తుంటాయి. మిరుదొడ్డి మండలంలో ఓ ఇంటి వద్ద చిన్నారులు మట్టితో ఓ ఇంటిని నిర్మించేందుకు సిద్ధమవ్వగా 'సాక్షి' క్లిక్‌మనిపించింది.
- మిరుదొడ్డి(దుబ్బాక)

# 'రాచ'యోగం లేదా..?



కోతకు గురైన రాచకట్ట



ముళ్లపొదలతో నిండిన కాల్వ



కట్టపై ఏపుగా పెరిగిన పొదలు, చెట్లు

- కనుమరుగవుతున్న రాచకట్ట జలాశయం
- ఏపుగా పెరిగిన ముళ్లపొదలు
- శిథిలావస్థలో కాల్వలు, మత్తడి
- మూడు విడతల్లో 'మిషన్ కాకతీయ'కు నోచుకోని వైనం
- మంత్రి హరీశ్‌రావుపై రైతుల ఆశలు

జగదేవ్‌పూర్(గజ్వేల్) : జగదేవ్‌పూర్ మండలంలోని చేబర్తి గ్రామంలో వాల్దివాగు(కూడవెల్లి వాగు)కు జన్మనిచ్చింది. వాగు చేబర్తి, ఇటిక్యాల, అలిరాజ్‌పేట, తిగుల్, రాయవరం గ్రామాల మీదుగా దుబ్బాక మండలంలోని కూడవెల్లి వాగులో కలుస్తుంది. తిగుల్, రాయవరం గ్రామాల మధ్య రాచకట్టకు బీజం పడింది. రాచకట్టను అభివృద్ధి చేస్తే ఆయా గ్రామాల రైతుల భూమిలకు ప్రయోజనం ఉంటుందని భావించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 2004లో రాచకట్ట జలాశయానికి రూ.394.40 లక్షలు మంజూరు చేసింది. ఏడాదిలో జలాశయం పనులు పూర్తి చేశారు. 1,560 ఎకరాలకు సాగునీరు అందించేలా లక్ష్యం నిర్ణయించారు. జలాశయం నిర్మాణంతో తిగుల్, తిమ్మాపూర్, రాయవరం గ్రామాల రైతులకు సంబంధించిన 560 ఎకరాల భూములు మునిగిపోయాయి. అనంతరం ఐదారు ఏళ్ల క్రితం మత్తడి నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. మత్తడిని ఫీట్ ఎత్తు పెంచారు. రెండో విడతలో తిగుల్ గ్రామ రైతులకు సంబంధించిన 90 ఎకరాలు మునిగిపోవడంతో వారికి నష్టపరిహారం అందించారు. మిషన్ కాకతీయ పథకంలో అభివృద్ధికి నోచుకోక రాచకట్ట జలాశయం కనుమరుగయ్యే దుస్థితికి చేరుకుంది.

**అడవిని తలపించేలా..**

రాచకట్ట జలాశయం కట్టపై ఇరువైపులా సర్కారు తుమ్మ చెట్లు విపరీతంగా పెరిగాయి. మిషన్ కాకతీయ పథకం కింద అభివృద్ధికి నోచుకోకపోవడంతో రాచకట్ట జలాశయం రూపురేఖలు మారిపోతున్నాయి. కట్ట పూర్తిగా ముళ్లపొదలతో నిండిపోయింది. మత్తడి దగ్గర కూడా తుమ్మ చెట్లు పెరిగి కనిపించకుండాపోయింది. చెరువులో లొట్టపీచు చెట్లు ఏపుగా పెరిగాయి.

**కాల్వ పారింది లేదు..**

రాచకట్ట జలాశయం రిజర్వాయర్‌కు రెండువైపులా కుడి కాలువ, ఎడమ కాల్వలు నిర్మించారు. కుడి కాల్వ నుంచి 7 గ్రామాల రైతులకు, ఎడమ కాల్వ ద్వారా 8 గ్రామాలకు రైతులకు సాగునీరు అందించేలా నిర్మించారు. రాచకట్ట జలాశయం నిర్మించి 13 ఏళ్లవుతున్నా ఇంతవరకు చుక్క నీరు కాల్వల్లో పారింది లేదు. కాల్వలు కూడా పూర్తిస్థాయిలో నిర్మించకపోవడంతో ప్రస్తుతం ముళ్లపొదలతో పూడ్చుకుపోయాయి. రాచకట్ట జలాశయాన్ని నమ్ముకుని వరిపంట వేసింది లేదు. పత్తి, మొక్కజొన్న పంటలు ఎక్కువ శాతం సాగు చేస్తున్నారు. కాల్వల నిర్మాణం కోసం ఐదేళ్ల క్రితం రూ.15 లక్షలు మంజూరైనా పనులు జరగక పోవడంతో నిధులు వెనుక్కి మళ్లిపోయాయి.

**ఆమడదూరంలో అభివృద్ధి**

కాకతీయుల కాలంలోనే ఏర్పడిన రాచకట్ట చెరువు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. కాంగ్రెస్ హయాంలోని 2004లో అప్పటి మంత్రి గీతారెడ్డి రాచకట్ట జలాశయానికి శ్రీకారం చుట్టారు. రూ.394.40 లక్షలతో రిజర్వాయర్‌గా మార్చారు. తర్వాత దశలవారీగా అభివృద్ధి చెస్తామని అధికారులు చెప్పారు. ఇప్పటి వరకు అభివృద్ధికి నోచుకోవడం లేదు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం చెరువు, కుంటల అభివృద్ధికి ప్రవేశపెట్టిన మిషన్‌కాకతీయ పథకంలో రాచకట్ట జలాశయం పునరుద్ధరణకు నోచుకోవడం లేదు. రాచకట్టపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని ఆయకట్టు రైతులు వాపోతున్నారు.

**రాచకట్టను అభివృద్ధి చేయాలి**

రాచకట్టను నిర్మించినా రైతులకు ఎలాంటి లాభం లేదు. మొదట్లో రాచకట్ట కడుతున్నారంటే సంతోషించాం. కాల్వ పక్కనే ఎకరంలో పంట వేసుకుంటే నాలుగు గింజలు పండుతాయని అనుకున్నా. రాచకట్టను అభివృద్ధి చేయాలి. – సత్తయ్య, తిగుల్

**చుక్కనీరు రాలేదు**

రాచకట్ట నిర్మించి 13 ఏళ్లు అవుతోంది. ఇప్పటికీ చుక్క నీరు కాల్వ ద్వారా రాలేదు. కాల్వలను పూర్తిగా కట్టలేదు. కాల్వల ద్వారా నీరు వస్తే పంటలు పండించుకుంటామని ఆశగా ఉన్నాం. కాల్వలు, కట్టపై, చెరువులో పిచ్చిమొక్కలు పెరిగాయి. – భూపతి, తిగుల్

**ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం**

రాచకట్ట జలాశయం అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం. ప్రస్తుతం రాచకట్ట జలాశయం మత్తడి శిథిలమైంది. కట్ట, చెరువులో విపరీతంగా ముళ్లపొదలు పెరిగాయి. కట్టపై గుంతలు ఏర్పడ్డాయి. చెరువు మొత్తాన్ని సర్వే చేసే పనుల్లో ఉన్నాం. పూర్తిగానే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తాం.
– పాండు, ఇరిగేషన్ ఏఈ

## తెలంగాణ పంచాయతీరాజ్ చాంబర్స్ జిల్లా కన్వీనర్‌గా యాదగిరి



యాదగిరికి నియామకపత్రం అందజేస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు

నంగునూరు(సిద్దిపేట): తెలంగాణ పంచాయతీరాజ్ చాంబర్స్ సిద్దిపేట జిల్లా కన్వీనర్‌గా నంగునూరు సర్పంచ్ దేవులపల్లి యాదగిరి నియమితులయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు చింపుల సత్యనారాయణరెడ్డి శుక్రవారం యాదగిరికి నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ టీఆర్‌ఎస్ ప్రభుత్వం సర్పంచ్‌ల హక్కులను కాలరాస్తోందన్నారు. సర్పంచ్‌లను ఏకతాటిపైకి తెచ్చి హక్కుల సాధన కోసం పోరాటం చేస్తామన్నారు. త్వరలోనే అన్ని గ్రామాలు తిరిగి నూతన కమిటీని ప్రకటిస్తామని చెప్పారు. తన నియామకానికి సహకరించిన తెలంగాణ సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర కన్వీనర్ పురుషోత్తంరెడ్డి, చాంబర్స్ అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## కొనసాగుతున్న వేములఘాట్ దీక్షలు




దీక్షలో కూర్చున్న గ్రామస్తులు

తొగుట(దుబ్బాక): కొమురవెల్లి మల్లన్న సాగర్ రిజర్వాయర్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ వేములఘాట్ గ్రామస్తులు చేపట్టిన నిరసన దీక్షలు నేటికీ 440వ రోజుకు చేరాయి. శుక్రవారం దీక్షల్లో గాండ్ల నాగయ్య, శ్రీశైలం, ఎర్రన్న గారి హన్మంతారెడ్డి, శేరుపల్లి నర్సింహారెడ్డి, దాతారుపల్లి పోశయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు పంటలు పండే మాగాణి భూమిల్లో రిజర్వాయర్ నిర్మించడం అన్యాయమన్నారు. 2013 చట్టం ప్రకారం భూసేకరణ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## సమస్యలను పరిష్కరించాలంటూ ఉద్యోగుల ధర్నా



ధర్నా చేస్తున్న ఉద్యోగులు


సిద్దిపేటఅర్బన్: సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామీణ పేదరికి నిర్మూలన సంస్థ (సెర్ప్) మండల స్థాయి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు జ్యోతి, ప్రధాన కార్యదర్శి భాస్కర్ మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో పని చేస్తున్నామని చెప్పారు. వేతనాలు చాలక అకౌంటెంట్లు, ఆపరేటర్లు, అటెండర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. కనీసం వేతనం రూ.18,500 చెల్లించాలన్నారు. హెచ్‌ఆర్ అమలు చేయాలన్నారు. సంఘం కోశాధికారి బాలనారాయణ, ఉద్యోగులు పాల్గొన్నారు.

# భూస్వామ్య దోపిడీ వ్యవస్థపై తిరుగుబాటు చేసిన పాపన్న

హుస్నాబాద్: భూస్వామ్య దోపిడీ వ్యవస్థపై తిరుగుబాటు చేసి బహుజన ప్రజారాజ్యాన్ని ఏర్పాటు చేసిన సర్వాయి పాపన్న ఆశయాల సాధన కోసం కంకణబద్ధులు కావాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొయ్యడ కొమురయ్య అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొమురయ్య మాట్లాడుతూ కోటల్లో దాచుకున్న సంపదను పేదలకు పంచిపెట్టి, బందీలుగా మగ్గుతున్న ప్రజలను విడిపించి స్వేచ్ఛా జీవితాన్ని కల్పించిన పాపన్న బహుజన ప్రజారాజ్య నిర్మాతగా ప్రజాదరణ పొందారని అన్నారు. సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎల్లమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ పచ్చిమట్ల శ్రీనివాస్‌గౌడ్, గౌడ సంఘ నాయకులు పచ్చిమట్ల రవీందర్ గౌడ్, పచ్చిమట్ల సంపత్‌గౌడ్, పూదరి వర ప్రసాద్, బండారి రామస్వామి, రవీందర్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



సర్వాయి పాపన్న జయంతి వేడుకల్లో పాల్గొన్న గౌడ సంఘం నాయకులు



మన సంగారెడ్డి

సాక్షి సంగారెడ్డి

శనివారం | ఆగస్టు | 19 | 2017

## వెండితెర



**ఫిదా:**
రుక్మిణి 70ఎం.ఎం(సంగారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15
**జయ జానకి నాయక**
నటరాజ్ 70.ఎం.ఎం
11.00,2.00,6.00,9.00
**లై:** సితార
**జయ జానకి నాయక:**
జ్యోతి 70ఎం.ఎం.
(సదాశివపేట) 11.15, 2.15,
6.15, 9.15
**నేనే రాజు నేనే మంత్రి:**
మహేశ్వరి

## న్యూస్ బాక్స్

### చట్టాలపై అవగాహన ఉండాలి

**సంగారెడ్డి జోన్:**న్యాయవాద పరిషత్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం బార్అసోసియేషన్ హాల్లో న్యాయ శాస్త్ర శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఏడో ప్రధాన న్యాయమూర్తి శాంతరాజ్ మాట్లాడుతూ న్యాయవాదులకు క్రిమినల్ చట్టాలపై పూర్తి స్థాయి అవగాహన కలిగి హుండాలన్నారు.చట్టాలపై పట్టు వున్నప్పుడే సమాజంతో పాటు వృత్తిలోనూ రాణిస్తామన్నారు. మరో న్యాయవాది జోషి నారాయణ ఇన్కంటాక్స్ చట్టాలపై అవగాహన కల్పించారు.

### సీఐటీయూ మద్దతు

**సంగారెడ్డి జోన్:** దేశ వ్యాప్తంగా పోస్టల్ ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు సీఐటీయూ సంపూర్ణ మద్దతు ఇస్తుందని ఆ సంఘం జిల్లా కార్యదర్శి రాజయ్య వెల్లడించారు.శుక్రవారం పోస్టల్ ఉద్యోగులు చేస్తున్న సమ్మె శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం వెంటనే పోస్టల్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.7వ పే కమిషన్ వర్తింపచేయడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని పేర్కొన్నారు. సీఐటీయూ నాయకులు బస్వరాజు, సత్యనారాయణ, చంద్రశేఖర్రెడ్డి, రాంరెడ్డి, వీరారెడ్డి పాల్గొన్నారు.

### సమస్యలు పరిష్కరించాలి

**కొండాపూర్(సంగారెడ్డి):**మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, పెండింగ్ బిల్లులు చెల్లించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి సీఐటీయూ ఆధ్వర్యంలో డీఈఓ కార్యాలయం ఎదుటధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడంలేదన్నారు. కనీస వేతనం రూ.18 వేలు అమలు చేయాలని, పెండింగ్ బిల్లులను చెల్లించడంతో పాటు ఈఎస్ఐ, పీఎఫ్, ప్రమాద బీమా వంటి కనీస సౌకర్యాలను కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



**భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం**

వైకుంఠపురంలోని శ్రీలక్ష్మీ గోదా సమేత విరాట్ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా ప్రధాన అర్చకుడు కందాడై వరదాచార్యులు ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. -సంగారెడ్డి జోన్

# వైభవంగా శివపార్వతుల కల్యాణం



కల్యాణోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే తదితరులు



భక్తులకు తాళిబొట్టు చూపుతున్న అర్చకులు

**సదాశివపేట:** ప్రతి ఒక్కరూ దైవచింతన అలవర్చుకొని భగవంతుడ్ని ఆరాధిస్తే ఆయురారోగ్యాలు కలుగుతాయని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. పట్టణంలోని ఎడ్ల బజార్ బసవేశ్వర మందిరంలో శుక్రవారం శివపార్వతుల కల్యాణం కనులపండువగా నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రభాకర్, ఆయన సతీమణి అరుణలు హాజరయ్యారు. ఆలయ పూజారి బస్వరాజ్స్వామి ఆధ్వర్యంలో గణపతి పూజ, అభిషేకం, తదితర ప్రత్యేక పూజలు చేపట్టారు. ఎడ్ల బజార్ వీరశైవసమాజం అధ్యక్షుడు ముద్దనాగు దంపతులు, కోశాధికారిఅంరాది రాచన్న దంపతులు శివనామస్మరణ భక్తిశ్రద్ధలతో శివపార్వతుల కల్యాణోత్సవం నిర్వహించారు, తొలుత అమ్మవారిని పట్టువస్త్రాలు, ఆభరణాలు పూలమాలతో శోభాయామానంగా ఆలంకరించి పార్వతీ పరమేశ్వర దేవాతా మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలోవీరశైవ సమాజం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్మిశెట్టి జయప్రకాష్, మున్సిపల్ చైర్పర్సన్ పట్నం విజయలక్ష్మి, వైస్ చైర్మన్ పిల్లోడి విశ్వనాధం, కౌన్సిలర్లు చింతా గోపాల్, నల్లజయరాములుగౌడ్, అనురాధ, మాజీ కౌన్సిలర్లు చీలమల్లన్న, అన్మిశెట్టి మల్లేశం, ఎడ్ల బజార్ వీరశైవసమాజం ప్రధాన కార్యదర్శి గందిగరాజు, ఉపాధ్యక్షులు బిర్నేల్లి సిద్దేశ్వర్, సతీష్, సంయుక్త కార్యదర్శులు ఎస్, వినోద్, కాశినాథ్, గౌరవ అధ్యక్షులు బస్వరాజ్, సమాజం సభ్యులు బిర్నేల్లి కిరణ్, సోమశేఖర్, వీర్కుమార్, సురేష్, గుణాకర్, రవిశంకర్, వీర్మహేందర్లున్నారు.

# రెండేళ్లు అయినా నీటి బిల్లులు రాలేదు

## మండల సమావేశంలో సర్పంచ్లు

**కొండాపూర్(సంగారెడ్డి):** నీటి బిల్లులు చెల్లించాలంటూ మండల సమావేశంలో పలువురు సభ్యులు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఎంపీపీ విఠల్ అధ్యక్షతన మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్లు మాట్లాడుతూ రెండేళ్ళ క్రితం తాగునీటి ఎద్దడి తీర్చేందుకు ట్యాంకర్లతో నీటిని సరఫరా చేశామన్నారు. అయితే వాటికి సంబంధించిన బిల్లులు ఇంతవరకూ రాలేదని సర్పంచ్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఎంపీడీఓ స్పందిస్తూ బిల్లుల సమస్య కేవలం మండలంది కాదని, రాష్ట్రం అంతటా నీటి సరఫరా బిల్లులు పెండింగ్లో ఉన్నాయన్నారు. త్వరలోనే బిల్లులు వచ్చేలా చూస్తామన్నారు. మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు విజయభాస్కర్రెడ్డి మాట్లాడుతూ మల్కాపూర్ మదిర గ్రామం కిష్టయ్యగూడెంలో అంగన్వాడీ కేంద్రం పూర్తిగా శిథిలావస్థకు చేరిందన్నారు.చిన్నారులకు ఎటువంటి అపాయం జరగకముందే అధికారులు స్పందించి అంగన్వాడీ కేంద్రాన్ని వేరే చోటికీ మార్చాలన్నారు.లేని పక్షంలో పంచాయతీ నిధుల నుండి మరమ్మతులు చేసేందుకు అనుమతి ఇవ్వాల్సిందిగా సీడీపీఓను కోరారు. ఉద్యానవన అధికారి సమత మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ రైతులకు వందశాతం సబ్సిడీతో డ్రిప్లను అందిస్తున్నామన్నారు. విద్యుత్ ఏఈ అశోక్కుమార్ మాట్లాడుతూ దీన్దయాల్ పథకం ద్వారా తెల్లరేషన్కార్డు కలిగివున్న ప్రతి ఒక్కరికీ రూ 125కే మీటర్తో పాటు,సర్వీస్ వైరు.చెక్కబోర్డు,ఒక ఎల్ఈడీ బల్బును,అవసరమైతే విద్యుత్ స్తంభాన్ని కూడా ఉచితంగానే ఏర్పాటు చేస్తామన్నారు. ఎంపీపీ విఠల్ మాట్లాడుతూ రైతుల కోసం నిరంతరంగా 24 గంటల నాణ్యమైన విద్యుత్ను అందిస్తామని పేర్కొన్నారు. సమావేశంలో మండల ఉపాధ్యక్షురాలు జ్యోతిరాజేంద్రప్రసాద్, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## Zone Guide

### నేడు మహా కుంభాభిషేకం

**సంగారెడ్డిజోన్:** పట్టణంలోని వినాయక్సాగర్ పక్కన ఉన్న ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన జరిగి పన్నెండేళ్లు పూర్తి అవుతున్న సందర్భంగా శనివారం ఉదయం 9 నుండి 12 గంటల వరకు ఆంజనేయస్వామికి మహాకుంభాబిషేకం నిర్వహిస్తున్నట్లు విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ బాధ్యులు ఒక ప్రకటనతో తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాల్సిందిగా కోరారు.

### నేడు శనిత్రయోదశి పూజలు

**కొండాపూర్(సంగారెడ్డి):** మండల పరిధిలోని మాందాపూర్ గ్రామ శివారులో గల శ్రీ శనిఘాట్ దేవస్థానమైన శనీశ్వర ఆలయంలో శని త్రయోదశి పూజలు చేయనున్నట్లు ఆలయ ప్రధాన పూజారి పరమేశ్వర స్వామి తెలిపారు. నువ్వుల నూనెతో తైలాభిషేకం నిర్వహిస్తే సకల పాపాలు తొలగుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసమని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దేవుని కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

### నేడు ప్రత్యేక పూజలు

**సదాశివపేట రూరల్(సంగారెడ్డి):**మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలోని వేంకటేశ్వరాలయంలో శనివారం ప్రత్యేక పూజలు జరగనున్నాయి.ఉదయం ఆలయంలో సుప్రభాత సేవ,అభిషేకం వంటి కార్యక్రమాలను నిర్వహించనున్నారు.అనంతరం భక్తులకు అన్నదానం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తారు.

### టీకాలు తప్పనిసరి

**కొండాపూర్(సంగారెడ్డి):** ప్రాణాంతకమైన మీజిల్స్, రూబెల్లా వ్యాదుల నుండి కాపాడుకునేందుకు 9 నెలల నుండి 15ఏళ్ల వయస్సు గల పిల్లలందరికీ టీకాలు తప్పనిసరిగా వేయించాలని మల్కాపూర్ సర్పంచ్ విజయభాస్కర్రెడ్డి అన్నారు.

## ఇంటర్వ్యూ

**అంశం: ఆరోగ్యశ్రీ పథకం**



**అశోక్**
**ఆరోగ్యమిత్ర**



ప్రశ్న:ఆరోగ్యశ్రీకి ఎవరు అర్హులు ?
**జవాబు:** తెల్లరేషన్ కార్డు, ఆర్ఏపీ, టీఏపీ కార్డులు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ ఆరోగ్యశ్రీ పథకానికి అర్హులు
ప్రశ్న:ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ఎన్ని రోగాలకు చికిత్సలు అందిస్తారు?
**జవాబు:** 948 రకాల వ్యాధులకు చికిత్సలు అందిస్తారు.
ప్రశ్న:చికిత్స గురించి తెలుసుకోవాలంటే ఎవరిని సంప్రదించాలి?
**జవాబు:**ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు ప్రతి ప్రైవేట్ ఆస్పత్రిలో ఆరోగ్యమిత్రలు అందుబాటులో ఉంటారు. అత్యవసర సమయాల్లోనూ 104 ఫోన్ చేసి ఆరోగ్య శ్రీ పథకం సమాచారాన్ని తెలుసుకోవచ్చు
ప్రశ్న:ఆరోగ్యశ్రీ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలు ఏమిటి?
**జవాబు:**126 రోగాలకు సంబంధించి ఉచితంగా వైద్యం అందించడమే కాకుండా ఏడాది పాటు మందులు పంపిణీ చే స్తాం.
ప్రశ్న:మండలంలో ఇప్పటివరకు ఎంతమందికి ఆరోగ్యశ్రీ చికిత్సలను అందించారు?
**జవాబు:**మండలంలో ఇప్పటికి వరకు 1658 మందికి సుమారు 6 కోట్ల రూపాయల ద్వారా ఆరోగ్యశ్రీ పథకం ద్వారా చికిత్సలు అందించాం.

-కొండాపూర్(సంగారెడ్డి)

# సీబీఎఫ్‌సీ నూతన చైర్మన్‌గా నియమితులైందెవరు?



**ఎన్. విజయేందర్‌రెడ్డి**
సబ్జెక్టు నిపుణులు,
హైదరాబాద్.

## జనరల్ స్టడీస్

### జీకే & కరెంట్ అఫైర్స్

ప్రత్యేకం

## మాదిరి ప్రశ్నలు

**1. ఐక్యరాజ్య సమితి సాధారణ సభ నూతన అధ్యక్షుడిగా ఎవరు ఎన్నికయ్యారు? (ఆయన 2017 సెప్టెంబర్‌లో బాధ్యతలు చేపట్టనున్నారు)**
1) మిరోస్లావ్ లాజ్ కాక్ (స్లొవేకియా)
2) జాన్ కానన్ (చెక్ రిపబ్లిక్)
3) హారీ హోల్కేరీ (ఫిన్లాండ్)
4) రజాలీ ఇస్మాయిల్ (మలేసియా)

**2. 2017 ఆగస్టు 11న సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) నూతన చైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు?**
1) నరేంద్ర కోహ్లీ 2) ప్రసూన్ జోషి
3) శ్యాం బెనగల్ 4) వివేక్ అగ్నిహోత్రి

**3. 2017 జూన్‌లో ప్రసార భారతి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈవో)గా ఎవరు నియమితులయ్యారు?**
1) రాజీవ్ సింగ్ 2) సునీల్ అలఘ్
3) శశిశేఖర్ వెంపటి
4) అశోక్ కుమార్ టాండన్

**4. 2017 జూన్ 2న నిర్వహించిన సెయింట్ పీటర్స్‌బర్గ్ ఇంటర్నేషనల్ ఎకనమిక్ ఫోరమ్‌కు అతిథి దేశంగా కింది వాటిలో దేన్ని ఆహ్వానించారు?**
1) అమెరికా 2) జపాన్
3) భారత్ 4) సింగపూర్

**5. 2017 జూలై 1న టెడ్రోస్ అధనోమ్ గెబ్రేసస్ ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆయన ఏ దేశానికి చెందినవారు?**
1) నైజీరియా 2) ఇథియోపియా
3) ఈజిప్ట్ 4) అల్జీరియా

**6. 2017 మేలో ఫోర్బ్స్ మేగజైన్ విడుదల చేసిన టాప్ టెన్ గ్లోబల్ కన్సూమర్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీల జాబితాలో స్థానం దక్కించుకున్న ఏకైక భారతీయ కంపెనీ ఏది?**
1) రిలయన్స్ కేపిటల్
2) ఇండియా బుల్స్ 3) హెచ్‌డీఎఫ్‌సీ
4) బజాజ్ కేపిటల్

**7. ఫోర్బ్స్ టాప్‌టెన్ గ్లోబల్ కన్సూమర్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీల జాబితాలో అగ్రస్థానం దక్కించుకున్న కంపెనీ?**
1) అమెరికన్ ఎక్స్‌ప్రెస్
2) వీసా 3) మాస్టర్ కార్డ్
4) కేపిటల్ వన్ ఫైనాన్షియల్

**8. భారత్‌లో అత్యంత పొడవైన ధోలా-సాదియా వంతెనను (9.15 కి.మీ.) ఏ నదిపై నిర్మించారు?**
1) గంగ 2) గోదావరి
3) నర్మద 4) బ్రహ్మపుత్ర

**9. ఏటా ఏప్రిల్ 24వ తేదీని ఏ దినంగా నిర్వహిస్తారు?**
1) జాతీయ బాలికా శిశు దినోత్సవం
2) సివిల్ సర్వీసెస్ దినోత్సవం
3) జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం
4) జాతీయ సాంకేతిక దినోత్సవం

**10. 2017 మేలో 'డేన్ డేవిడ్ పురస్కారం' ఏ భారతీయ శాస్త్రవేత్తకు లభించింది?**
1) శ్రీనివాస్ కులకర్ణి
2) సందీప్ చక్రబర్తి
3) సోమ్‌నాథ్ భరద్వాజ్
4) తను పద్మనాభన్

**11. 2017 మేలో ఇరాన్ అధ్యక్షుడిగా రెండోసారి ఎవరు ఎన్నికయ్యారు?**
1) ఇబ్రహీం రైసీ 2) అహ్మదీ నెజాద్
3) హసన్ రౌహానీ 4) అబ్దుల్ హమీద్

**12. ఐక్యరాజ్యసమితి 2011-2020 దశాబ్దాన్ని ఏ విధంగా గుర్తించింది?**
1) అక్షరాస్యత దశాబ్ది
2) జీవ వైవిధ్య దశాబ్ది
3) పేదరిక నిర్మూలన దశాబ్ది
4) నిరాయుధీకరణ దశాబ్ది

**13. కేవలం ఐదు రోజుల వ్యవధిలో ప్రపంచంలోనే ఎత్తైన ఎవరెస్ట్ శిఖరాన్ని రెండుసార్లు అధిరోహించిన తొలి మహిళగా చరిత్ర సృష్టించిన పర్వతారోహకురాలు ఎవరు?**
1) అరుణిమా సిన్హా 2) బచేంద్రి పాల్
3) సంతోష్ యాదవ్ 4) అన్షు జంసేన్‌పా

**14. 2017 మేలో కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) వెల్లడించిన గణాంకాల ప్రకారం ఆదాయ వృద్ధిరేటులో అగ్రస్థానంలో నిలిచిన రాష్ట్రం?**
1) గుజరాత్ 2) పశ్చిమబెంగాల్
3) ఆంధ్రప్రదేశ్ 4) తెలంగాణ

**15. 44వ జీ 7 సదస్సును 2018లో ఏ దేశంలో నిర్వహిస్తారు?**
1) ఫ్రాన్స్ 2) జర్మనీ
3) కెనడా 4) జపాన్



**16. సూపర్ కాప్‌గా పేరొందిన కేపీఎస్ గిల్ ఇటీవల మరణించారు. ఆయన ఏ రాష్ట్ర మాజీ డీజీపీ?**
1) రాజస్థాన్ 2) జమ్ము-కశ్మీర్
3) హరియాణా 4) పంజాబ్

**17. అమెరికాలో అప్పీళ్ల కోర్టు న్యాయమూర్తిగా ఇటీవల నియమితుడైన భారతీయ అమెరికన్ ఎవరు?**
1) రో ఖన్నా 2) రాజా కృష్ణమూర్తి
3) అమూల్ థాపర్
4) వివేక్ మూర్తి

**18. హిందూ మహాసముద్రంలో చాగోస్ దీవులపై ఏ రెండు దేశాల మధ్య దీర్ఘకాలికంగా ఆధిపత్య పోరు కొనసాగుతోంది?**
1) చైనా, జపాన్
2) మాల్దీవులు, ఫ్రాన్స్
3) శ్రీలంక, ఫ్రాన్స్ 4) మారిషస్, యూకే

**19. 2017 మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో భారత్‌లో అత్యంత లాభదాయక ప్రభుత్వ రంగ సంస్థ ఏది?**
1) ఐఓసీ 2) ఓఎన్‌జీసీ
3) హెచ్‌పీసీఎల్ 4) బీపీసీఎల్

**20. 2016-17లో ప్రైవేట్ రంగ కంపెనీల్లో అత్యధిక లాభదాయక కంపెనీ ఏది?**
1) టీసీఎస్ 2) రిలయన్స్ ఇండస్ట్రీస్
3) విప్రో 4) ఇన్ఫోసిస్

**21. జామియా మిలియా ఇస్లామియా విశ్వవిద్యాలయం తొలి మహిళా చాన్స్‌లర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?**
1) సునయన సింగ్ 2) మీరా కుమార్
3) నజ్మా హెప్తుల్లా 4) మీనాక్షి లేఖి

**22. జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ చైర్మన్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?**
1) రాంశంకర్ కథేరియా
2) ఎల్. మురుగన్ 3) కె. రాములు
4) యోగేంద్ర పాశ్వాన్

**23. మరియానో రజోయ్ ఏ దేశ ప్రధాని?**
1) ఫ్రాన్స్ 2) ఇటలీ
3) స్పెయిన్ 4) ఇజ్రాయెల్

**24. గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని ఏ హైకోర్టు సూచించింది?**
1) కేరళ హైకోర్టు
2) అలహాబాద్ హైకోర్టు
3) గుజరాత్ హైకోర్టు
4) రాజస్థాన్ హైకోర్టు

**25. 70వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రతిష్టాత్మక 'పామ్ డీ ఓర్' పురస్కారాన్ని 'ది స్క్వేర్' చిత్రం గెలుచుకుంది. ఈ సినిమా ఏ దేశానికి చెందింది?**
1) ఇరాన్ 2) దక్షిణ కొరియా
3) స్వీడన్ 4) పోలాండ్

**26. 2016-17లో స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) ఎంత శాతంగా నమోదైంది?**
1) 7.1 2) 7.5
3) 8.1 4) 8.2

**27. 2017 జూన్ 1న పారిస్ వాతావరణ ఒప్పందం నుంచి వైదొలగుతున్నట్లు ప్రకటించిన దేశం ఏది?**
1) చైనా 2) అమెరికా
3) జర్మనీ 4) మెక్సికో

**28. తమిళనాడులో కుడంకుళం అణు విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలోని 5, 6 యూనిట్ల నిర్మాణానికి ఇటీవల ఏ దేశం అంగీకరించింది?**
1) ఫ్రాన్స్ 2) యూకే
3) జపాన్ 4) రష్యా

**29. ఏ దేశ ప్రధాని అధికార నివాస భవనాన్ని 'మంకోలా ప్యాలెస్' అని పిలుస్తారు?**
1) కెనడా 2) అర్జెంటీనా
3) ఐస్‌లాండ్ 4) స్పెయిన్

**30. 2017 జూన్ 1న 18వ భారత్ – రష్యా వార్షిక సదస్సును రష్యాలోని ఏ నగరంలో నిర్వహించారు?**
1) మాస్కో 2) వ్లాదివోస్తాక్
3) సెయింట్ పీటర్స్‌బర్గ్
4) ఎకాతెరిన్‌బర్గ్

**31. 2018 డిసెంబర్‌లో ఐక్యరాజ్య సమితి వాతావరణ మార్పు సదస్సును ఏ దేశంలో నిర్వహిస్తారు?**
1) పోలాండ్ 2) దక్షిణాఫ్రికా
3) కొలంబియా 4) పెరూ

**32. అమెరికాలో నిర్వహించిన 2017 స్క్రిప్స్ నేషనల్ స్పెల్లింగ్‌బీ పోటీల్లో విజేతగా నిలిచిన భారత సంతతికి చెందిన బాలిక?**
1) శ్రీనిధి గోపాల్ 2) అనన్య వినయ్
3) కావ్య శివశంకర్
4) మీరా దెథియా

**33. 2017 మేలో మాస్కో గ్రాండ్ ప్రి చెస్ టోర్నమెంట్‌ను గెలుచుకున్న క్రీడాకారుడెవరు?**
1) పెంటేల హరికృష్ణ (భారత్)
2) పీటర్ స్విడ్లర్ (రష్యా)
3) అనీష్ గిరి (నెదర్లాండ్స్)
4) డింగ్ లీరెన్ (చైనా)

**34. 2017 ఫెడరేషన్ కప్ ఫుట్‌బాల్ టైటిల్‌ను ఏ జట్టు గెలుచుకుంది?**
1) బెంగళూరు ఎఫ్‌సీ
2) మోహన్ బాగాన్
3) చర్చిల్ బ్రదర్స్ 4) చెన్నై సిటీ

**35. 2017 మేలో నాలుగు దేశాల వన్డే టోర్నీలో ఏ దేశ మహిళా క్రికెట్ జట్టు విజేతగా నిలిచింది?**
1) దక్షిణాఫ్రికా 2) ఇంగ్లండ్
3) భారత్ 4) ఆస్ట్రేలియా

**36. 2017 సంవత్సరానికి 'సియట్ ఇంటర్నేషనల్ క్రికెట్ ఆఫ్ ది ఇయర్' అవార్డు గెలుచుకున్న భారత క్రీడాకారుడెవరు?**
1) విరాట్ కోహ్లీ
2) రవిచంద్రన్ అశ్విన్
3) రవీంద్ర జడేజా 4) చెతేశ్వర్ పుజార

**37. 2017 మేలో మాల్దీవుల్లో నిర్వహించిన దక్షిణాసియా బాస్కెట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచిన జట్టు?**
1) నేపాల్ 2) భారత్
3) బంగ్లాదేశ్ 4) శ్రీలంక

**38. 2017 మేలో మొనాకో గ్రాండ్ ప్రి ఫార్ములా వన్ టైటిల్‌ను ఎవరు గెలుచుకున్నారు?**
1) సెబాస్టియన్ వెటెల్
2) కిమీ రైకోనెన్
3) లూయిస్ హామిల్టన్
4) నికో రోస్‌బర్గ్

**39. 2017 సుదిర్మన్ కప్ బ్యాడ్మింటన్ మిక్స్‌డ్ టీమ్ చాంపియన్‌షిప్ విజేత?**
1) చైనా 2) ఇండోనేసియా
3) దక్షిణ కొరియా 4) భారత్

**40. స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన పృథ్వీ-2 క్షిపణిని ఇటీవల భారత సైన్యం విజయవంతంగా పరీక్షించింది. ఈ క్షిపణి ఎన్ని కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను ఛేదించగలదు?**
1) 350 కి.మీ. 2) 500 కి.మీ.
3) 700 కి.మీ. 4) 290 కి.మీ.

### సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) 1 | 2) 2 | 3) 3 | 4) 3 | 5) 2 |
| 6) 3 | 7) 1 | 8) 4 | 9) 3 | 10) 1 |
| 11) 3 | 12) 2 | 13) 4 | 14) 4 | 15) 3 |
| 16) 4 | 17) 3 | 18) 4 | 19) 1 | 20) 2 |
| 21) 3 | 22) 1 | 23) 3 | 24) 4 | 25) 3 |
| 26) 1 | 27) 2 | 28) 4 | 29) 4 | 30) 3 |
| 31) 1 | 32) 2 | 33) 4 | 34) 1 | 35) 3 |
| 36) 2 | 37) 2 | 38) 1 | 39) 3 | 40) 1 |

## స్వతంత్ర భారత తొలి మంత్రి వర్గం

ఇటీవల భారత్ 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకొంది. ఈ సందర్భంగా స్వతంత్ర భారత్‌లో తొలి కేబినెట్ మంత్రులు, వారు నిర్వహించిన శాఖలను పరిశీలిద్దాం.

1947 ఆగస్టు 15న జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానిగా 14 మందితో కూడిన కేబినెట్ ఏర్పడింది.

**జవహర్ లాల్ నెహ్రూ:** ప్రధానమంత్రి, విదేశీ వ్యవహారాలు, కామన్వెల్త్ వ్యవహారాలు, శాస్త్రీయ పరిశోధన
**సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్:** ఉపప్రధాని, హోం, సమాచార ప్రసార శాఖ, రాష్ట్రాలు
**రాజేంద్రప్రసాద్:** ఆహారం, వ్యవసాయ శాఖ
**మౌలానా అబుల్ కలాం ఆజాద్:** విద్యాశాఖ
**జాన్ మతాయ్:** రైల్వే, రవాణా శాఖ
**సర్దార్ బల్దేవ్ సింగ్:** రక్షణ శాఖ
**జగ్జీవన్ రామ్:** కార్మిక శాఖ
**సి.హెచ్. బాబా** – వాణిజ్యం
**రఫి అహ్మద్ కిద్వాయ్:** కమ్యూనికేషన్స్
**రాజ్‌కుమారి అమృత్ కౌర్:** ఆరోగ్యం
**బి.ఆర్. అంబేద్కర్:** న్యాయశాఖ
**ఆర్.కె. షణ్ముఖం చెట్టి:** ఆర్థిక శాఖ
**శ్యామప్రసాద్ ముఖర్జీ:** పరిశ్రమలు
**ఎన్.వి. గాడ్గిల్:** గనులు, ఇంధనం

# The synonym of Evidence is:

K. Lalitha Bai
*Subject Expert*

## MODEL QUESTIONS

***Directions (Q.No. 1 - 5): Read each sentence to find out whether there is any grammatical mistake /error in it. The error, if any, will be in one part of the sentence, mark the number of that part with error as your answer. If there is 'No error', mark (5) as your answer.***

**1.** The arbitrary manner in which the Radcliffe Award drew up (1)/ the border lead to confusion and chaos (2)/ in determining what would be India (3)/ and what would be Pakistan. (4)/ No error (5)

**2.** The Central government has asked all firms to sell (1)/ Smartphone handsets in the country to share details of the processes they follow (2)/ to ensure there is no possibility (3)/ of data thefts or leakages from their devices. (4)/ No error (5)

**3.** The students of Tamil Nadu feel that the recent ordinance of the State government (1)/ to exempt Tamil Nadu from NEET this year (2)/ was merely political bargaining chip (3)/ which would affect the lives and careers. (4)/ No error (5)

**4.** The most frightening aspect of malnutrition (1)/ is that it was likely (2)/ to cause permanent damage (3)/ to the brain. (4)/ No error (5)

**5.** This summary highlight (1)/ some information (2)/ already included (3)/ in the prospectus. (4)/ No error (5)

***Directions (Q.No. 6-10): Rearrange the following six sentences (A), (B), (C), (D), (E) and (F) in a proper sequence to form a meaningful paragraph and then answer the questions given below.***

A) Five minutes from the Golden Temple, the Town Hall now houses the memories and history of the life and times that scarred two nations as they were born.

B) In the massively disruptive event that was the splitting of India and Pakistan in 1947.

C) August 17, 2017, is when the Museum begins its formal existence, for it is 70 years to the date that the process of partition was announced in 1947, rendering millions homeless and nationless overnight.

D) A strange amnesia and loss and lack of memory appear to be partly addressed by the Partition Museum, now formally open in Amritsar.

E) The trauma has diminished in memory for newer generations of Indians and Pakistanis even as it continues to be a life changing, nightmare inducing thought for those who lived through it.

F) Eighteen million lives were disrupted, people died, women were raped, plundered, displaced, and in many cases, dehumanized.

**6.** What is the FIRST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

**7.** What is the THIRD sentence after rearrangement?
1) A 2) B 3) C 4) E 5) F

**8.** What is the FOURTH sentence after rearrangement?
1) A 2) B 3) D 4) E 5) F

**9.** What is the FIFTH sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

**10.** What is the LAST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

***Directions (Q.No 11-15): Each question below has a blank/ two blanks, each blank indicating that something has been omitted. Choose the word/ set of words from the five options for each blank that best fits the meaning of the sentence as a whole.***

**11.** The ____ of the museum have now received ____documents.
1) curators, ample
2) caretakers, deficit
3) warden, surplus
4) steward, additional
5) guardian, extra

**12.** A parade of prominent Republicans and US ally Britain also ____ Trump, leaving him increasingly ____after his comments on Tuesday.
1) censure; remote
2) chided; lonely
3) scolded; inaccessible
4) reproach; secluded
5) rebuked; isolated

**13.** He would face ____ action for ____ in anti-party activities if he goes ahead with his protest.
1) stern, inviting
2) disciplinary; indulging
3) rigorous; propagating
4) violent; performing
5) necessary; getting

**14.** The Indian Medical Association has sent a three-member team to ____the BRD hospital ____and submit a report.
1) probe; irregularity
2) examine; victims
3) investigate; fatalities
4) inspect; loss
5) study; wounds

**15.** The speaker ____ his presentation by narrating jokes.






1) invigorated 2) vitalized
3) fatigued 4) exhausted
5) delivered

***Directions (Q.No. 16 - 20) Read the following passage carefully and answer the questions given below it. Certain words have been printed in bold to help you locate them while answering some of the questions.***

Given the widespread acceptance of the image of the ocean depths as **serene** and undisturbed, it is surprising that researchers initially greeted the **evidence** for powerful deep-sea storms and dynamic currents with disbelief. The earliest arguments in support of the **existence** of such powerful deep-sea currents were based on models of ocean circulation derived from hydrodynamic theory. Because the density of cold water is greater than that of warm water, cold water tends to sink. Thus, near the poles, the chilly water sinks, in theory, this sinking should create powerful, regular deep-sea currents flowing from the poles toward the warm equatorial regions.

**16.** The topic narrated in the passage is about ____
1) Ocean circulation
2) Corroboration
3) Deep sea currents
4) Theory of dynamics
5) Oceanography

**17.** Which statement is true according to the passage?
a) Deep-sea storms and dynamic currents came as a rude shock to the researchers.
b) Earlier arguments in support were ruled out.
1) Only a 2) Only b
3) Both a & b 4) Neither a nor b
5) Either a or b

**18.** The synonym of Evidence is:
1) Induction 2) Seduction
3) Procrastination 4) Stimulation 5) Confirmation

**19.** The antonym of Serene is:
1) Bustling 2) Tranquil
3) Pristine 4) Immaculate
5) Content

**20.** The antonym of Existence is:
1) Reality 2) Survival
3) Continuation
4) Extinction 5) Fossil

***Directions: (Q.No. 21- 25) Which of the phrases (1), (2), (3), and (4) given below each sentence should replace the phrase underlined in the sentence to make it grammatically correct? If there is no error mark (5) No correction required as your answer.***

**21.** Devotees of Salman <u>Rushdie's maintained that his writing has</u> all the qualities found in the highest order of Indian writers.
1) Rushdie's maintained that his writing have
2) Rushdie's maintained that his writing had
3) Rushdie maintained that his writing has
4) Rushdie maintained that his writing had
5) No correction required

**22.** Drinking milk enriched with vitamin D may significantly <u>reduce the risk of rickets and also aid for</u> sufferers of heart disease.
1) reduce risk of rickets and aid for
2) reduces the risk of rickets and also aid for
3) reduce the risk of rickets and aid
4) reduce the risk of rickets and aid for
5) No correction required

**23.** Many of these environmentalists proclaim <u>to save nothing less than</u> the planet itself.
1) to save nothing lesser than
2) that they are saving nothing lesser than
3) to save nothing less
4) that they save nothing less than
5) No correction required

**24.** Generally, in the fine print of insurance documents <u>lies the clauses that make a fool</u> out of the gullible consumer.
1) lies the clause that make a fool
2) lie the clauses that makes a fool
3) lie the clauses that make a fool
4) lies the clauses that makes fools
5) No correction required

**25.** The expedition did not enter the Himalayas because it believed that <u>to do it endangers</u> the team and might cause fatal injuries.
1) doing so would endanger
2) to do it is endangering
3) doing is endanger
4) doing it endangers
5) No correction required

***Directions (Q.No. 26-35): In the following passage there are blanks, each of which has been numbered. These numbers are printed below the passage and against each, five words/ phrases are suggested, one of which fits the blank appropriately. Find out the appropriate word/ phrase in each case and mark your answer.***

The Union Cabinet has ___ (26) a new policy for expanding and___ (27) metro rail services in cities across India. This is the first such policy document ____(28) by the Centre ___ (29) metro rail operations began in Delhi in 2002. The 14-page document approved on Wednesday has seven key points, of which the ___ (30) significant is the one on funding pattern. The policy gives a ___(31) boost to private players by making private participation __(32) for all the three funding options - be it a public-private partnership (PPP) model with central ___(33) under the Viability Gap Funding scheme of the Finance Ministry, a grant ___(34) the Centre under which 10% of the project cost would be given as a lump sum, or a 50:50 ___(35) sharing model between the Central and State governments.

**26.** 1) approved 2) accepted
3) standard 4) agreed
5) official

**27.** 1) adapting 2) regulating
3) flexible 4) variable
5) changing

**28.** 1) prepared 2) arranged
3) equipped 4) organized
5) ready

**29.** 1) while 2) for 3) as
4) since 5) from

**30.** 1) many 2) most 3) much
4) very 5) all

**29.** 1) robust 2) tough 3) big
4) strong 5) healthy

**32.** 1) binding 2) enforced
3) forced 4) compelling
5) mandatory

**33.** 1) assurance 2) supervision
3) prejudice 4) assistance
5) forceful


**34.** 1) of 2) for 3) with
4) from 5) since

**35.** 1) partner 2) equity
3) associate 4) pair
5) just

### KEY

| | | | | |
|---|---|---|---|---|
| 1) 2 | 2) 1 | 3) 3 | 4) 2 | 5) 1 |
| 6) 4 | 7) 2 | 8) 4 | 9) 1 | 10) 3 |
| 11) 1 | 12) 5 | 13) 2 | 14) 3 | 15) 1 |
| 16) 3 | 17) 1 | 18) 5 | 19) 1 | 20) 4 |
| 21) 4 | 22) 3 | 23) 4 | 24) 3 | 25) 1 |
| 26) 1 | 27) 2 | 28) 1 | 29) 4 | 30) 2 |
| 31) 3 | 32) 5 | 33) 4 | 34) 4 | 35) 2 |


## ఈ రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





ఇక్కడ వస్తున్న వ్యక్తి పౌండ్ నుండి బయటకు వచ్చే దారి చూపండి.

## కింద ఇచ్చిన బొమ్మను రెండవ భాగం పూరించండి.



### నాన్నా చెప్పవా?

## శనిగ్రహపు వలయాలు ఎంత మందంగా ఉంటాయి?



మన సౌరమండలంలో భూమి తరువాత చాలా అందంగా కనిపించే గ్రహం శనిగ్రహమని కొందరు అంటుంటారు. ఈ గ్రహపు అందమంతా దీని వలయాల్లోనే ఉంది అనడంలో సందేహం లేదు. సౌరమండలంలో రెండవ అతి పెద్ద గ్రహమైన శని సూర్యుడి నుంచి సుమారు 887 కోట్ల మైళ్ల దూరంలో ఉంది. ఇది సూర్యుడి చుట్టూ ఒక పరిభ్రమణం పూర్తిచేయడానికి 291/2 సంవత్సరాల సమయం తీసుకుంటుంది. ఈ గ్రహపు వ్యాసం74,000 మైళ్లు. అది మన భూమి వ్యాసంకన్నా 9 రెట్లు ఎక్కువ. 95 భూగోళాల ద్రవ్యరాశితో ఉండే ఈ మహా గ్రహానికి సైజుకి తగినట్లుగానే 60కి పైగా ఉపగ్రహాలు కూడా ఉన్నాయి. శని గ్రహం చుట్టూ ఈ ఉపగ్రహాలేగాక ... ఓ చిన్న గులకరాయి సైజు మొదలుకొని ఓ పెద్ద ఇల్లంత సైజు దాకా ఉండే లక్షలాది శకలాలు కూడా పరిభ్రమిస్తూ ఉన్నాయి. గిర గిరా తిరుగుతూ ఉండే ఈ శకలాలన్నీ కలసి మనకు అందమైన వలయాల్లాగా కనిపిస్తుంటాయి. శని గ్రహం చుట్టూ కనిపించే ఈ వలయాల్లోని ఖగోళ శకలాలు అడ్డంగా 1,70,500 మైళ్లదాకా వ్యాపించి ఉంటే, నిలువుగా కేవలం 10 మైళ్ల మందంతో మాత్రమే ఉన్నాయి. గతంలో ఎన్నడో శని గ్రహానికి చెందిన ఉపగ్రహాల్లో రెండు గాని, లేదాఅంతకన్నా ఎక్కువగాని పరస్పరం ఢీ కొట్టుకోవడం వల్ల ఈ శకలాలు రూపొంది ఉండవచ్చని శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.

### మీకు తెలుసా?



ఢాకా నగరంలో చదరపు కిలోమీటర్‌కు 44,500 జనసాంద్రత ఉంటుంది. ఈ భూమిపై అత్యంత రద్దీగా ఉండే నగరం ఢాకా



ఈజిప్టుకన్నా సూడాన్‌లో ఎక్కువ పిరమిడ్‌లు ఉన్నాయి



ఆస్తిని కాపాడుకోవడంకోసం ఎవరినైనా చంపడానికి టెక్సాస్‌లో చట్టం అనుమతిస్తుంది

### గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పక్కన ఇచ్చిన గళ్లలో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.




| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| root | k | r | l | i | z | a | r | d | z |
| hike | r | n | e | k | c | i | h | c | g |
| nail | e | d | q | a | h | i | z | z | n |
| lizard | k | a | x | e | s | z | k | d | o |
| donkey | c | x | m | e | c | t | n | o | y |
| crayon | a | s | s | k | a | o | a | n | a |
| chicken | r | r | u | i | n | o | i | k | r |
| cracker | c | e | w | h | w | r | l | e | c |
| | k | f | o | r | x | q | u | y | d |

### దారి చూపండి

క్యారట్ లోపలి నుంచి గేటు బయటికి రావడానికి అక్కడ ఉన్న మూడు దారుల్లో నుండి ఏ దారిలో రావాలో దారి చూపండి.



## అంకెలు కలపండి.. రంగులు వేయండి





ఉచితం
హోండా 2 వీలర్
రూ.69,999*
ఫర్నీచర్ కొనుగోలుపై
భారీ డిమాండ్ కారణంగా
పొడిగించబడింది
అమ్మకం
ఆగస్ట్ 20 వరకు
పొడిగించబడింది
AUG 11-15
5 DAYS SALE
Upto 80% off
ఉచితం
రూ.19,999*
ఫర్నీచర్ కొనుగోలుపై
లియోనియా రిసార్ట్‌లో
2 రాత్రులు 3 రోజులు బస
చెల్లించండి ₹ 1
డౌన్ పేమెంట్
ఫర్నీచర్ ఇంటికి
తీసుకువెళ్ళండి మిగిలినది
24 EMIలలో చెల్లించండి
బోడుప్పల్
షోరూం ఇప్పుడు
ప్రారంభమయింది
డ్రీమ్‌హోమ్ ప్యాకేజ్ : (21 పీస్‌ల సెట్) బాటమ్ డ్రా స్టోరేజ్‌తో కాట్ + సోఫా 3+2+4 కుర్చీలతో డైనింగ్ టేబుల్ + షూ ర్యాక్ + సెంటర్ టేబుల్ + డ్రెస్సింగ్ మిర్రర్ +3 పీస్‌ల కిచెన్ సెట్ + 6 పీస్‌ల బెడ్ షీట్ సెట్ + ఉచితం హోండా 2 వీలర్
లియోనియో రిసార్ట్‌లో 2 రాత్రులు 3 రోజులు కోసం ఉచిత బస
HOT BUY
EMI ₹ 3,340
MRP ₹ 1,52,998
5 రోజుల ధర
₹ 69,999
బెవర్లి సోఫా : 3 సీటర్ + 2 సీటర్ + దివాన్ + 1 పఫ్ఫీ + సైడ్ టేబుల్ (9 సీటర్) + ఉచితం సెంటర్ టేబుల్
ఉచితం సెంటర్ టేబుల్ మరియు సైడ్ టేబుల్ రూ. 9,000 విలువ గలది
లియోనియో రిసార్ట్‌లో 2 రాత్రులు 3 రోజులు కోసం ఉచిత బస
MRP ₹ 69,998
5 రోజుల ధర ₹ 29,999 EMI ₹ 1,431
వెరోనా సోఫా : రిక్లైనర్ సోఫా సెట్ 3+1+1 (5 సీటర్)
ఆర్ట్ లెదర్ సోఫా 3+1+1
MRP ₹ 79,900
5 రోజుల ధర ₹ 39,999 EMI ₹ 1,908
లియోనియో రిసార్ట్‌లో 2 రాత్రులు 3 రోజులు కోసం ఉచిత బస
మాస్కో టేక్‌వుడ్ సోఫాసెట్ : ప్రీమియం ఫ్యాబ్రిక్‌తో
EMI ₹ 859
3+2 (5 seater) MRP ₹ 38,500 5 రోజుల ధర ₹ 17,999
3+1+1 (5 seater) MRP ₹ 42,500 5 రోజుల ధర ₹ 19,999
లండన్: ఎల్ టైప్ సోఫా (7 సీటర్)
లియోనియో రిసార్ట్‌లో 2 రాత్రులు 3 రోజులు కోసం ఉచిత బస
MRP ₹ 65,000
5 రోజుల ధర ₹ 21,999 EMI ₹ 1,050
యాంటియాక్ : సాలిడ్ ఉడెన్ డైనింగ్ టేబుల్
4 సీటర్ (2 కుర్చీలు + 1 బెంచ్) MRP ₹ 43,500 5 రోజుల ధర ₹ 16,999
6 సీటర్ (4 కుర్చీలు + 1 బెంచ్) MRP ₹ 47,500 5 రోజుల ధర ₹ 19,999
8 సీటర్ (3 కుర్చీలు + 1 బెంచ్ + ఆర్మ్స్‌తో 2 కుర్చీలు) MRP ₹ 76,500 5 రోజుల ధర ₹ 29,999
EMI ₹ 810
డైసీ కాట్
గొప్ప ధర
క్వీన్ సైజ్ MRP ₹ 37,998 5 రోజుల ధర ₹ 16,999
కింగ్ సైజ్ MRP ₹ 41,998 5 రోజుల ధర ₹ 18,999
EMI ₹ 811
డైనింగ్ టేబుల్
4 సీటర్ MRP ₹ 30,900 5 రోజుల ధర ₹ 11,999
6 సీటర్ MRP ₹ 40,900 5 రోజుల ధర ₹ 15,999
EMI ₹ 572
జెస్సికా : డైనింగ్ టేబుల్
4 కుర్చీలతో MRP ₹ 18,500 5 రోజుల ధర ₹ 6,999
6 కుర్చీలతో MRP ₹ 26,500 5 రోజుల ధర ₹ 10,999
EMI ₹ 334
గాంజెల్స్ : సింగిల్ బెడ్
ఉచితం రూ. 6,000 విలువ గల పరుపు
MRP ₹ 17,995 5 రోజుల ధర ₹ 9,999
EMI ₹ 477
ప్రీమియం క్వాలిటీ వార్డ్‌రోబ్ : మెంబ్రేన్ ఫినిష్
ఎక్స్‌ట్రా లార్జ్ సైజ్
కొనండి 1 పొందండి 1 ఉచితం
2 డోర్ MRP ₹ 32,500 5 రోజుల ధర ₹ 15,999
4 డోర్ MRP ₹ 46,500 5 రోజుల ధర ₹ 26,999
EMI ₹ 763
షూ ర్యాక్
ఫర్న్ : 2 డోర్ MRP ₹ 3,998 5 రోజుల ధర ₹ 1,999
వీనస్ : 3 డోర్ MRP ₹ 5,998 5 రోజుల ధర ₹ 2,999
సెంటర్ టేబుల్
క్రిస్టల్ MRP ₹ 5,500 5 రోజుల ధర ₹ 1,999
మొనాకో MRP ₹ 9,500 5 రోజుల ధర ₹ 3,999
Buy 1 Get 1 FREE
మార్చుకోండి
మీ పాత ఫర్నీచర్ 20% వరకు తగ్గింపు
ఏదైనా కాట్ కొనండి & పొందండి పరుపు ఉచితం
ఏదైనా సోఫా సెట్ కొనండి & పొందండి సెంటర్ టేబుల్ ఉచితం
మ. 1.00 గం. లోగా షాపింగ్ చేయండి & ఆశ్చర్యకరమైన బహుమతి పొందండి
An ISO-9001:2008 Certified Company
BANTIA
Furnitures
Affordable Lifestyles Since 1955
ఉ. 11.00 ముందుగా షాపింగ్ చేయండి మరియు పొందండి అదనంగా 20% డిస్కౌంట్ కూపన్ కోడ్‌ను ఉపయోగించండి : Special20 www.bantia.in
సికింద్రాబాద్ : 040-27841562/63/65 కొంపల్లి : 93905 88000 / 27841563 అత్తాపూర్ : 32956006 / 35957007 కూకట్‌పల్లి : 23059000/32943003
ఎ.ఎస్.రావ్ నగర్ : 27141562 / 9393130908 దిల్‌సుఖ్‌నగర్ : 24556877 / 32954004 జూబ్లీహిల్స్ : 27841563/93931 30921 బోడుప్పల్ : 29704550 / 27841562/63



ఝరాసంగం మండల వనంపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మరుగుదొడ్లు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాల ఆవరణలో నిర్మించిన మరుగుదొడ్డి గోడలు కూలిపోయాయి. పక్కనే ఉన్నవి కూడా శిథిలావస్థకు చేరుకున్నాయి. అధికారులు స్పందించి, మరుగుదొడ్లు నిర్మించాలి.

**వాట్సాప్ చేయండి..**

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

**మా ఫోన్ నంబర్ : 9948499244**

# షిఫ్టింగ్ పద్ధతికి చరమగీతం

- 37 ఏళ్ల తరువాత బైఫర్‌కేషన్
- విడిపోయిన పాఠశాల, కళాశాల

**కోహీర్(జహీరాబాద్):** ఎట్టకేలకు 37 ఏళ్ల తరువాత కోహీర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వోన్నత పాఠశాలలో షిఫ్టింగ్ పద్ధతికి చమరగీతం పాడారు. తొలిసారిగా గురువారం పాఠశాలలో పూర్తి సమయం పాఠశాల తరగతులను తీసుకొన్నారు. దీంతో విద్యార్థులకు మరింత మెరుగైన విద్యను అందించే అవకాశం కలిగింది. కోహీర్ మండలానికి 1980–81 విద్యా సంవత్సరంలో జూనియర్ కళాశాల మంజూరైంది. సొంత భవనం నిర్మించకపోవడంతో ప్రభుత్వోన్న పాఠశాలలోనే కళాశాలను ప్రారంభించారు. అయితే పాఠశాల, కళాశాల తరగతులు నిర్వహించడానికి సరిపడ గదులు లేకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో షిఫ్టింగ్ పద్ధతిన ఉదయం పాఠశాల, మధ్యాహ్నం కళాశాల తరగతులు నిర్వహించారు. కళాశాల నిర్మాణానికి నిధులు మంజూరైనప్పటికి స్థల ఎంపికల్లో కోహీర్ నాయకుల మధ్య సయోధ్య కుదరకపోవడంతో నిర్మాణానికి నోచుకోలేకపోయింది. అయితే పాఠశాలకు మూడు దఫాలుగా నిధులు మంజూరై 12 తరగతి గదులు నిర్మించారు. కళాశాలకు సైతం 5 నూతన తరగతి గదులను నిర్మించారు. సరిపడ తరగతి గదులు సమకూరడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాఠశాల బైఫర్‌కేషన్ కోసం డీఈఓకు ప్రతిపాదనలు పంపించారు. గత వారం రోజుల క్రితమే అనుమతి లభించింది.దీంతో గురువారం నుంచి పూర్తి సమయం పాఠశాల కళాశాల తరగతులు కొనసాగాయి.



నూతనంగా నిర్మించిన కోహీర్ ప్రభుత్వోన్నత పాఠశాల భవనం

**నాల్గున్నర గంటలే...**

షిఫ్టింగ్ పద్ధతితో కేవలం 4:30 గంటల సమయం మాత్రమే అందుబాటులో ఉండేది. కేవలం ఒక్కో సబ్జెక్టు బోధించడానికి 35 నిమిషాలకు మాత్రమే కేటాయించేవారు. అయితే ప్రస్తుతం షిఫ్టింగ్ పద్ధతి రద్దులో 7:15 గంటల సమయంలో ఒక్కో సబ్జెక్టుకు 50 నిమిషాల సమయం కేటాయించగలుగుతున్నారు. విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుంది.

**కళాశాల విద్యార్థులకు ఇబ్బందులే..**

బైఫర్‌కేషన్‌తో కళాశాల ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది. కళాశాలలో 8 తరగతులకు కేవలం 5 గదులు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. కార్యాలయం, ఫిజిక్స్, కెమిస్ట్రీ, జూవాలజి, బాటనీ ల్యాబ్స్, గ్రంథాలయానికి సైతం అదనపు గదుల అవసరం ఉంది. ఈ నేపథ్యంలో తప్పనిసరి పరిస్థితుల్లో గదుల కొరతను అదిగమించడానికి శిథిలమైన పాఠశాల పాత తరగతి గదులను వినియోగించుకోవాల్సివస్తోంది. పైగా నీటి కొరత, మరుగుదొడ్లు, మూత్రశాలల కొరత సైతం ఉంది. బైఫర్‌కేషన్ నేపథ్యంలో అవసరమగు సదుపాయాను కల్పించాలని విద్యార్థులు అధికారులను కోరుతున్నారు.

## న్యూస్ బాక్స్

### పీఆర్‌టీయూ నూతన కార్యవర్గం



మొగులయ్య



చంద్రరాథోడ్

**జహీరాబాద్ టౌన్:** మొగుడంపల్లి మండల పీఆర్‌టీయూ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణంలోని మాస్టర్ మైండ్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన సమావేశంలో మండల అధ్యక్షుడిగా యూ. మొగులయ్య, ప్రధాన కార్యదర్శిగా చంద్రురాథోడ్, అసోసియట్ అధ్యక్షుడిగా ముక్తర్ హుసేన్, ఉపాధ్యక్షురాలుగా పద్మ, కార్యదర్శిగా దేవిసింగ్, మొగుడంపల్లి కాంప్లెక్స్ కార్యదర్శిగా నాగరాజ్, అసంద్‌గంజ్ కాంప్లెక్స్ కార్యదర్శిగా విజయ్‌కుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో పీటీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేందర్‌రావు, ఎంఈఓ బస్వరాజ్, జహీరాబాద్ మండల అధ్యక్షుడు తులసీరాంరాథోడ్, ప్రధాన కార్యదర్శి వరాలు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మోజెస్, రాష్ట్ర కార్యదర్శి నర్సింలు, నాయకులు డి.శ్రీనివాస్, శివరాజ్, అర్జున్ చౌవ్వాన్, జైసింగ్ చౌవ్వాణ్, ధర్మ్యా, హన్మంతులు పాల్గొన్నారు.

# నిరక్షరాస్యులకు పరీక్షలు నిర్వహించాలి

**ఝరాసంగం(జహీరాబాద్):** మండలంలోని ఆయా గ్రామాలలో నిరక్షరాస్యులకు ఎన్ఐఓఎస్ ద్వారా పరీక్షలు తప్పకుండా నిర్వహించాలిన ఎంపీడీఓ ఎల్లయ్య, మండల సాక్షర భారత్ కోఆర్డినేటర్ బి.జగదీశ్వర్‌లు సిబ్బందికి సూచించారు. శుక్రవారం ఝరాసంగంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో కోఆర్టినేటర్లకు ప్రశ్నాపత్రాలను పంపిణీ చేశారు. ఆదివారం సాక్షర భారత్ కేంద్రాలలో పరీక్షలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో సాక్షర భారత్ కోఆర్డినేటర్లు వెంకన్న, పాండు, విజయమ్మ, నిర్మల తదితరులు పాల్గొన్నారు.



పరీక్ష పత్రాలను అందిస్తున్న ఎంపీడీఓ, ఎమ్‌సీఓ

### గిర్దావర్ షఫీకి సన్మానం

**జహీరాబాద్ టౌన్:** జహీరాబాద్ మండల గిర్దావర్ షఫీని ముస్లిం డెవలప్ అసోసియెషన్ జిల్లా అధ్యక్షుడు అక్తర్ అహ్మద్ సన్మానించారు. జిల్లా స్థాయిలో ఉత్తమ గిర్దావర్‌గా ఆవార్డు అందుకున్న విషయం తెలిసిందే. ప్రధాన కార్యదర్శి అమీర్, షేక్ వాహీద్, అక్బర్, ఖదీర్ పాషా, ఎంపీ ఫారూర్, ఫేరోజ్, మగ్ధుంలు పాల్గొన్నారు.

### ఆర్యసమాజ్‌లో ప్రత్యేక పూజలు

**జహీరాబాద్ టౌన్:** శ్రావణ మాసం పురష్కరించుకుని పట్టణంలోని ఆర్యసమాజ్‌లో శుక్రవారం యజ్ఞం నిర్వహించారు.ఈ నెల 20 వరకు కొనసాగుతుందన్నారు. యజ్ఞంలో పట్టణంలోని ప్రముఖల దంపతులు కూర్చున్నారు. ఆచార్య ఓం ప్రకాష్ యజ్ఞాచారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఉదయం నారాయణ దాస్ ఉపదేశం నిచ్చారు. సమాజంలోని జాతి కుల మత ప్రాంతీయ భేదాన్ని రూపుమాపాలన్నారు. మహార్షి దయానంద సరస్వతి కూడా ఇవే విషయాలను సూచించారన్నారు. కార్యక్రమంలో ఆర్యసమాజ్ నాయకులు రాంచందర్, ఈశ్వర్, సుధీర్ బండారీ, బరూర్ దత్తాత్రి తదితరులు పాల్గొన్నారు.



యజ్ఞం నిర్వహిస్తున్న భక్తులు

### వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు



ముర్తుజాకు కేక్ తినిపిస్తున్న నాయకులు

**జహీరాబాద్ టౌన్:** వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు ముర్తుజా జన్మదిన వేడుకలను శుక్రవారం పార్టీ నాయకులు, అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముర్తుజకు పూల మాలలు వేసి, కేక్ కట్ చేశారు.కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టఫర్, మైనార్టీసెల్ జిల్లా అధ్యక్షుడు యాదుల్లా, నరేందర్‌రెడ్డి, ఫసీ, మండల అధ్యక్షుడు బాల్‌రాజ్ పలువురు పాల్గొన్నారు.ఇతర పార్టీల నాయకులు కూడా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

### స్కాలర్‌షిప్‌ల కోసం విద్యార్థులకు ఖాతాలు

**డీసీసీబీ బ్యాంక్ ఏజీఎం రవీందర్**

**జహీరాబాద్ టౌన్:**

ఉపకార వేతనాలను పొందడానికి డీసీసీబీ బ్యాంక్‌లో విద్యార్థులకు ఖాతాలు తీస్తామని ఆ బ్యాంక్ ఏజీఎం రవీందర్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన జహీరాబాద్ బ్రాంచిని సందర్శించారు.ఈ సందర్భంగా పలువురు విద్యార్థులకు బ్యాంక్ ఖాతాకు సంబంధించిన పాస్ పుస్తకాలను అందచేశారు. విద్యార్థులకు బ్యాంక్‌లో వెంటనే ఖాతా ఇస్తామన్నారు. రైతులందరికి ఏటీఎం కార్డులను అందచేశామన్నారు. బ్యాంక్ నుంచి అందుతున్న సేవలని వినియోగించుకొవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ రాజు, సిబ్బంది రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లోకల్ వాయిస్

### బస్సు సౌకర్యం కల్పించాలి



**ఝరాసంగం(జహీరాబాద్):** మండల పరిధిలోని మేదపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి. గతంలో గ్రామానికి బస్సు వచ్చేది. గత జనవరిలో క్రితం జహీరాబాద్ డీపో మేనేజరు గ్రామాన్ని సందర్శించి బస్సు వచ్చే విధంగా చూస్తానన్నారు. కాని నెలలు గడుస్తున్నా గ్రామానికి బస్సు మాత్రం రావటం లేదు. పలు మార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవటం లేదు. పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

– ఖలీల్ పటేల్, మేదపల్లి

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో...

## వెండితెర




ఫిదా: మోహన్
11.30, 2.30, 6.30, 9.30
బాహుబలి–2:
మహేశ్వరీ (11.30, 2.30, 6.30; 9.30)
నేనే రాజు నేనే మంత్రి:
సినిమాక్స్
11.30, 2.30, 6.30, 9.30.
జయ జానికి నాయక: అనురాగ్
(11.30, 2.30, 6.30, 9.30)

## భానుడి అస్తమయం.. అరుణ వర్ణ శోభితం



భానుడి అస్తమయం ఒక సుందర దృశ్యం. ఎత్తైన గుట్ట, గుట్ట వెనుక నుంచి వెలుగులు విరజిమ్ముతున్న సూర్యుడు... మండల పరిధిలోని వనంపల్లి గ్రామ శివారులో పలువురిని అలరించిన ఈ ప్రకృతి చిత్రం 'సాక్షి' కెమెరాకు చిక్కింది. - ఝరాసంగం(జహీరాబాద్)

# ప్రతి విద్యార్థికి వ్యాక్సినేషన్ చేయించాలి

**సెంటర్లను తనిఖీ చేసిన డబ్ల్యూహెచ్ఓ అబ్జర్వర్, జిల్లా ప్రోగ్రాం అధికారి**

**ఝరాసంగం(జహీరాబాద్):** మీజల్స్ మరియు రుబెల్లా వ్యాధుల నివారణలో భాగంగా తప్పకుండా ఎంఆర్ వ్యాక్సినేషన్ వేయించాలని డబ్ల్యూహెచ్ఓ అబ్జర్వర్ డాక్టర్ చిరాగ్, జిల్లా ప్రోగ్రాం అధికారిని గాయత్రిలు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మాచ్నూర్, క్రిష్ణాపూర్ గ్రామాలలోని పాఠశాలలో నిర్వహిస్తున్న సెంటర్లను వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా పాఠశాలల్లోని విద్యార్థుల సంఖ్య, వ్యాక్సినేషన్ పనితీరును అడిగి తెలుసుకున్నారు. మండలంలో ఇప్పటి వరకు 1,059మంది విద్యార్థులకు టీకాలు వేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు టీకాలను తప్పకుండా వేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు మను, సుధాకర్, ఏఎన్ఎమ్‌లు, ఆశకార్యకర్తలు ఉన్నారు

**1,287 మందికి ఎంఆర్ వ్యాక్సిన్**

**కోహీర్(జహీరాబాద్):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిజిల్ రుబెల్లా వ్యాధి నిరోధక టీకామందు పంపిణీ కార్యక్రమం రెండో రోజు శుక్రవారం కొనసాగింది. మండలంలోని ఆయా గ్రామాల్లో 1,287 మంది విద్యార్థులకు టీకా మందును పంపిణీ చేశారు. శనివారం మండలంలోని కోహీర్, దిగ్వాల్, చింతల్‌ఘాట్, వెంకటాపూర్, మాచిరెడ్డిపల్లి, పోతిరెడ్డిపల్లి, కవేలి, రాజనెల్లి, పీచేర్యాగడి, పీచేర్యాగడి తండా, బిలాల్‌పూర్, గొడిగార్‌పల్లి, బడంపేట, ఖానాపూర్, లాల్‌సింగ్ తండాల్లో వ్యాధి నిరోధక టీకామందు పంపిణీ చేస్తామని మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీధర్ తెలిపారు.



కోహీర్: కవేలిలో ఎంఆర్ టీకా మందు వేస్తున్న సిబ్బంది

**కొనసాగుతున్న మీజిల్స్, రుబెల్లా టీకా కార్యక్రమం**

**న్యాల్‌కల్(జహీరాబాద్):** మండల పరిధిలోని వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు మీజెల్స్ రుబెల్లా టీకా కార్యక్రమం కొనసాగుతుంది. అందులో భాగంగా రెండో రోజైన శుక్రవారం న్యాల్‌కల్ పీహెచ్‌సీ పరిధిలోని చాల్కిలోని జెడ్పీహెచ్ఎస్‌తో పాటు మరో రెండు ప్రైవేట్ పాఠశాలల్లోని విద్యార్థులకు టీకా మందు వేసినట్లు డాక్టర్ ప్రశాంతి తెలిపారు. మిర్జాపూర్(బి) పీహెచ్‌సీ పరిధిలోని పలు పాఠశాలల్లో విద్యార్థులకు టీకా మందు వేసినట్లు వైద్యులు సుదాకర్ తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో సిబ్బంది శ్యామల, మొగులయ్య, గోపిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## గీతారెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**ఝరాసంగం(జహీరాబాద్):** ఏఐసీసీలో నూతన విభాగంలో ఏర్పాటు చేసిన ఆలిండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ సౌత్ జోన్ రీజినల్ కోఆర్డినేటర్‌గా నియమితులైన జహీరాబాద్ ఎమ్మెల్యే (పీఏసీ చైర్మెన్) గీతారెడ్డిని కాంగ్రెస్ నాయకులు కలిశారు. గురువారం సికింద్రాబాద్‌లో ఆమె నివాసంలో పుష్పగుచ్ఛం అందించారు. కార్యక్రమంలో ఝరాసంగం జెడ్పీటీసీ సభ్యురాలు సునితాపాటిల్, మంకాల్‌సుభాష్, ఝరాసంగం, కోహీర్, న్యాలకల్ మండల కాంగ్రెస్ పార్టీల అధ్యక్షులు హన్మంత్‌రావుపాటిల్, రాంలింగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## ధ్యానంపై విద్యార్థులకు శిక్షణ



ధ్యానంపై శిక్షణ ఇస్తున్న రాబర్ట్ లింకన్

**జహీరాబాద్:** ధ్యానం చేయడం వల్ల విద్యార్థులకు ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని శిక్షకుడు రాబర్ట్ లింకన్ అన్నారు. శుక్రవారం జహీరాబాద్ పట్టణంలోని శ్రీమాణిక్‌ప్రభు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ధ్యానం గురించి వివరించారు. ధాన్యం వల్ల పరీక్షల సమయంలో ఎదురయ్యే మానసిక వత్తిడిని దూరం చేసుకోవచ్చన్నారు. ఏకాగ్రత శక్తి పెరుగుతుందన్నారు. ఈనెల 20న కొండాపూర్‌లోని మెడిటేషన్ సెంటర్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి అధిక సంఖ్యలో తరలి వచ్చి ధ్యానం వల్ల కలిగే ఉపయోగాల గురించి అవగాహన పొందాలని సూచించారు.

## అర్థమయ్యేలా బోధించాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఈఓ

**న్యాల్‌కల్(జహీరాబాద్):** విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధన చేయాలని ఎంఈఓ మారుతి రాథోడ్ ఉపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని మామిడ్గి ప్రాథమిక పాఠశాలను ఆయన తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం నిర్వహణను పరిశీలించి వివరాలను ఉపాధ్యాయులకు అడిగి తెలుసుకున్నారు.

## ఆర్మీ సంక్షేమ నిధికి విద్యార్థుల విరాళం

**జహీరాబాద్:** ఆర్మీ సంక్షేమ నిధికి స్థానిక వశిష్ట డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు విరాళం అందజేశారు. శుక్రవారం వారు ఈ మేరకు విరాళాలు పోగు చేశారు. రూ.5,555లు సేకరించి ఆర్మీ సంక్షేమ నిధికి పంపారు. ఈ మేరకు సేకరించిన నిధిని స్థానిక సిండికేట్ బ్యాంకులో ఆర్మీ సంక్షేమ నిధి ఖాతాలో జమ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సిధారెడ్డి మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలకు తెగించి పోరాడి అమరులైన కుటుంబాల సహాయార్థం అందజేశామన్నారు. కార్యక్రమంలో మాజీ సైనికులు శ్రీనివాస్, కిష్టయ్యలు హాజరయ్యారు.

## కొనసాగుతున్న సన్మాన పర్వం

**కోహీర్(జహీరాబాద్):** జిల్లాస్థాయిలో అవార్డులు అందుకొన్న అధికారులకు సన్మాన పర్వం కొనసాగుతోంది. ఎస్ఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డిని శుక్రవారం ముస్లిం డెవలప్‌మెంట్ అసోషియేషన్ మండల అధ్యక్షులు అత్తర్ అహమద్ సన్మానించారు. మాజీ ఎంపీపీ శౌకత్‌అలీ, దిగ్వాల్ సర్పంచ్ రాందాస్, బడంపేట అంబేద్కర్ యూత్ అసోషియేషన్ ఆధ్వర్యంలో పలువురు యువకులు ఎస్ఐనీ సన్మానించారు. దిగ్వాల్ సర్పంచ్ రాందాస్ ఎంపీడీఓ భిక్షపతి, తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్‌ను సన్మానించారు.

## Zone Guide

### రేపు 'చలో శంషాబాద్'



**జహీరాబాద్ టౌన్:** తెలంగాణ కంట్రిబ్యూటరీ పెన్సన్ స్కీమ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 20న నిర్వహించనున్న 'చలో శంషాబాద్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ ప్రకటనలో కోరారు. పాత విధానాన్ని కొనసాగించాలన్నారు. ప్రభుత్వంపై వత్తిడి తీసుకొచ్చేందుకు చలో శంషాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

### నేడు హాస్టల్‌లో సామగ్రి పంపిణీ

**జహీరాబాద్ టౌన్:** జహీరాబాద్, మొగడంపల్లి ఎస్టీ బాలుర వసతి గృహం విద్యార్థులకు శనివారం సామగ్రిని పంపిణీ చేస్తున్నట్లు వార్డెన్ యాదయ్య తెలిపారు. మధ్యాహ్నం 1.30 గంటలకు ప్రారంభమైయ్యే ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ ఫరీదొద్దీన్ పాల్గొంటారన్నారు

## ఇంటర్వ్యూ

సాబేర్ పాష
అంశం: తాగు నీటి సరఫరా
ఆర్‌డ్బ్యూఎస్ ఏఈ, న్యాల్‌కల్



సాక్షి: మండలంలో నీటి సమస్య ఏమైనా ఉందా?
అధికారి: ప్రస్తుతం మండలంలో నీటి సమస్య ఎక్కడా లేదు. ఒక వేళ్ల ఎక్కడైనా ఉన్నట్లు తన దృష్టికి వస్తే సమస్యను పరిష్కరిస్తాం.
ప్రశ్న:మండలంలో ఎన్ని గ్రామాలకు మంచి నీటి సరఫరా జరుగుతుంది?
అధికారి:మండలంలోని 31 గ్రామ పంచాయతీలతో పాటు వాటి పరిధిలోని 8 గ్రామాలు, తాండలకు మంచి నీటి సరఫరా జరుగుతుంది.
సాక్షి: మిషన్ భగీరథ పనులు ఎలా కొనసాగుతున్నాయి?
అధికారి: ఇప్పటి వరకు మండలంలో 46 వాటర్ ట్యాంక్‌లు నిర్మించల్సి ఉండగా 45 ట్యాంక్‌లు పూర్తి అయ్యాయి. రుక్మాపూర్ సమీపంలోని ఓ తాండ నిమ్జ్ పరిధిలోకి రావడం వలన దానిని సమీప తాండలో విలీనం చేస్తుండడంతో అక్కడ ట్యాంక్ నిర్మాణం జరగడం లేదు.
ప్రశ్న: మిషన్ భగీరథ పనులు ఎప్పటి వరకు పూర్తి చేస్తారు? తాగు నీటిని ఎప్పుడు అందిస్తారు?
అధికారి:మిషన్ భగీరథ పనులను ఈ ఏడాది చివరి వరకు పూర్తి చేయించి వచ్చే ఏడాది మార్చిలోపు ఇంటింటికి తాగు నీటిని అందిస్తాం.
ప్రశ్న:మండలంంలో ఎన్ని చేతి పంపులు ఉన్నాయి? వాటిలో ఎన్ని పని చేస్తున్నాయి? పాడైన వాటిని సకాలంలో మరమ్మతులు చేయిస్తున్నారా?
అధికారి:మండలంలో 185 వరకు చేతి పంపులు ఉన్నాయి. అందులో 150 వరకు పని చేస్తున్నాయి. ఎక్కడైనా పాడైనట్లు సర్పంచ్‌లు కాని ప్రజలు కాని తమ దృష్టికి తీసుకవస్తే వెంటనే బాగు చేయిస్తాం.
ప్రశ్న:గ్రామాల్లో పైప్‌లైన్ లీకేజీలు ఏమైనా ఉన్నాయా? వాటి మరమ్మతుల కోసం ఏలాంటి చర్యలు తీసుకుంటున్నారు?
అధికారి:ప్రస్తుతం ఎక్కడ కూడా పైప్‌లైన్ లీకేజీలు లేవు. ఎక్కడైనా ఉన్నట్లు తెలిస్తే వాటిని బాగు చేయిస్తాం. వర్షాకాలం కావడం వలన లీకేజీల వలన నీరు కలుషితం అయి ప్రజలు రోగాల భారిన పడే అవకాశం ఉన్నందున ఎక్కడ కూడా లీకేజీలు లేకుండా చూడాలని సర్పంచ్‌లను కోరడం జరిగింది.

– న్యాల్‌కల్(జహీరాబాద్)

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..



జోగిపేట పట్టణం జోగినాథ కాలనీలోని రెండో వార్డులో మురికి కాలువ శిథిలావస్థకు చేరినా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. రోజు రోజుకూ మురికి కాలువ కూలిపోతోంది. అధికారులు కాలువలకు మరమ్మతులు చేయాలి.

**వాట్సాప్ చేయండి..**

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్ : 84650 19333

# ప్రభుత్వ బడులకు రక్షణేది?

- సరస్వతీ నిలయాల్లో అసాంఘీక కార్యకలాపాలు
- భద్రతపై దృష్టి సారించని అధికారులు
- చర్యలు చేపట్టాలని కోరుతున్న విద్యావంతులు



ఇటికేపల్లి తరగతి గదిలో మద్యం బాటిళ్లు



గదిని శుభ్రం చేస్తున్న సిబ్బంది

**రాయికోడ్(అందోల్):** ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలతో నాణ్యమైన విద్యనందిస్తామని చెప్పే అధికారుల మాటలు నీటిమూటలుగా మారుతున్నాయి. పాఠశాలలకు సరైన భద్రతలేని కారణంగా బడిలేని వేళల్లో తరగతి గదులు అసాంఘీక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. పిల్లలు విద్యాబుద్ధులు నేర్చే ప్రభుత్వ పాఠశాలల్లో కొందరు ఆకతాయిలు అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడుతూ సరస్వతి కేంద్రాలను అపవిత్రం చేస్తున్నారు.

**బడిలో బీరు సీసాలు**

మండలంలోని ఇటికేపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో కొన్ని నెలలుగా ఆకతాయిలు అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. పాఠశాలకు గేటు లేకపోవడం, గదులకు తలుపులు, కిటికీలు ధ్వంసం అవడంతో రక్షణ కరువైంది. పాఠశాలలోని తరగతి గదుల్లోనే మద్యం సేవించి మద్యం బాటిళ్లను అక్కడే పారేస్తున్నారు. గుట్కాలు తిని గోడలపై ఉమ్మేయడం, సిగరేట్లు, బీడీలు తాగి పారేయ్యడం, పేకాట ముక్కలను పాటశాల ఆవరణలో చించేయడం సర్వసాధారణంగా మారిందని విద్యార్థులు, ఉపాధ్యాయులు వాపోతున్నారు. ఉదయాన్నే ప్రార్థన ముగించుకుని గదుల్లోకి వెళ్తుంన్న విద్యార్థులు మద్యం బాటిళ్లను చూసి ఒకింత భయాందోళకు గురవుతున్నారు.

**ఉపాధ్యాయులు, విద్యార్థులకు తప్పని తిప్పలు**

తరగతి గదులను శుభ్రం చేయించడానికి నిత్యం విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రయాస పడాల్సిన దుస్థితి నెలకొంది. తప్పని పరిస్థితిలో విద్యార్థులు ఉపాధ్యాయులు ప్రతీ రోజు పాఠశాలను శుభ్రం చేసుకున్నాకే తరగతులు మొదలు పెడుతున్నారు. పాఠశాల గదులు, ఆవరణలో అసాంఘీక కార్యకలాపాలు ఆపడానికి పాఠశాల గోడలపై ఉపాధ్యాయులు 'దయచేసి పాఠశాలలో మద్యం సేవించి అపవిత్రం చేయరాదు' అని గోడలపై రాసారు.దుండగులు, ఆకతాయిలు విద్యార్థులు, ఉపాధ్యాయుల వినతులను పట్టించుకోకుండా అసాంఘీక కార్యకలాపాలను కొనసాగిస్తూనే ఉన్నారు.

**స్పందన లేదు..**

స్థానికులు, గ్రామంలోని పలువురు విద్యావంతుల దృష్టికి ఈ విషయాన్ని ఉపాధ్యాయులు తీసుకువెళ్లినా ఫలితం లేకుండా పోతోంది. స్థానిక నాయకులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఆకతాయిలు రెచ్చిపోతున్నారు. కొందరు చేస్తున్న ఆకతాయి పనుల వల్ల విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ప్రభుత్వ బడుల రక్షణ ఏర్పాట్లను సమీక్షించుకుని చర్యలు చేపట్టాల్సిన సంబంధిత అధికారులు తమకేం పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఎన్ని సార్లని పరిసరాలను శుభ్రం చేయాలని ఉపాధ్యాయులు వాపోతున్నారు.

**ఆటలు మానుకున్నాం..**



కొన్ని నెలలుగా మా పాఠశాల ఆవరణలో గుర్తుతెలియని వారు మద్యం సేవించి సీసాలు పగులగొడుతున్నారు. దీంతో ఆవరణలో గాజు ముక్కలు చెల్లాచెదురుగా పడి ఉంటున్నాయి. ఆటలు ఆడే సమయంలో గాయాలు అవుతున్నాయి. మేము ఆటలు మానుకున్నాం. – నందిని, విద్యార్థిని

**అపరిశుభ్రంగా గదులు..**



నిత్యం శుభ్రం చేస్తున్నా తరగతి గదులు తరుచూ అపరిశుభ్రంగా మారుతోంది. పేకాట ముక్కలు పాఠశాలలో పడి ఉంటున్నాయి. గుట్కాలు తిని తరగతి గదిలో ఉమ్మేస్తుండటంతో గోడలు అపరిశుభ్రం అవుతున్నాయి. ఇలా ఎవరు చేస్తున్నారో గుర్తించాలి. – సానియా, విద్యార్థిని

**చర్యలు తీసుకోవాలి..**



సరస్వతి ఒడిలాంటి ప్రభుత్వ పాఠశాలల్లో అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి. అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోతోంది. ఇప్పటికైనా పిల్లల విద్యాభ్యాసం, పాఠశాల భద్రతపై దృష్టి సారించాలి. – నందగోపాల్, విద్యావలంటీర్

## న్యూస్ బాక్స్

### రేపు సాక్షర భారత్ పరీక్షలు

**మునిపల్లి(అందోల్):** ఈ నెల 20న ఉదయం 10 గంటలకు ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయంలో సాక్షర భారత్ పరీక్షలను నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ పవన్ కుమార్ తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మండలంలో 250 మంది పరీక్ష రాస్తున్నారని తెలిపారు.

### ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడిగా ఇమ్రాన్

**పుల్‌కల్(అందోల్):** ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడిగా బస్వపూర్‌కు చెందిన ఇమ్రాన్‌ను నియమించినట్లు జిల్లా కో అర్డినేటర్ వినయ్‌గౌడ్ తెలిపారు. తర్వాలో మండల స్థాయి పూర్తి కమిటీని నియమించాలని అదేశించారు. అధ్యక్షుడిగా నియమించినందుకు ఇమ్రాన్ కృతాజ్ఞతలు తెలిపారు.

### ఆదర్శ పాఠశాలలో అడ్మిషన్లు

**23 వరకు గడువు**

**జోగిపేట(అందోలు):** అందోల్ మండలం అక్సాన్‌పల్లి ఆదర్శ పాఠశాలలో ఆయా తరగతుల్లోని ఖాళీలను భర్తీ చేసేందుకు దరఖాస్తును ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఆహ్మద్ హుస్సేన్ తెలిపారు. 6వ తరగతి నుంచి ఇంటర్మీడియేట్ వరకు ఖాళీలు ఉన్నాయని ఆయన తెలిపారు. 6వ తరగతిలో 25, 7వ తరగతిలో 5, 8వ తరగతిలో 19, 9వ తరగతిలో 22, 10వ తరగతిలో 25, అలాగే ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరాలలో బైపీసీ, ఎంపీసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూపులలో సీట్లు ఖాళీలు ఉన్నాయని ఆయన తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఈనెల 23 వరకు నేరుగా పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. పాఠశాలలో చేరేందుకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలతో పాఠశాలకు రావాలని ప్రిన్సిపాల్ సూచించారు.

### 21న సూర్యగ్రహణ ప్రభావం లేదు

**జోగిపేట(అందోలు):** ఈనెల 21న సూర్యగ్రహణం ఉన్నప్పటికిని దాని ప్రభావం మనకు ఉండదని, కేవలం నార్త్, సౌత్ అమెరికా, ఫసిపిక్, అట్లాంటా ప్రాంతాలలో మాత్రమే ప్రభావం చూపుతుందని జోగిపేటకు చెందిన పురోహితుడు శ్యామ్‌నాథ్ శర్మ తెలిపారు. ఈ సూర్యగ్రహణం కొన్ని చోట్ల పాక్షికంగా, మరికొన్ని ప్రాంతాలలో సంపూర్ణంగా కనిపిస్తుందని, భారతదేశంలో ప్రభావం ఉండదు కాబట్టి ఎలాంటి నియమాలు ఆచరించాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు.

# ఘనంగా సర్వాయి పాపన్నగౌడ్ జయంతి



వట్‌పల్లి: కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు



మునిపల్లి: నివాళి అర్పిస్తున్న కల్లుగీత కార్మికులు

**వట్‌పల్లి(అందోల్):** మండల కేంద్రంలో శుక్రవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ 367వ జయంతిని ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర గౌడ సంఘం కార్యదర్శి ప్రతాప్ లింగాగౌడ్ జయంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడారు దళిత బహుజనులు సర్వాయి పాపన్నగౌడ్‌ను ఆదర్శంగా తీసుకొని రాజ్యాధికారం సాధించుకోవాలన్నారు. బడుగులు, పేదలపై అనిచివేతలు ఉన్నచోటే విప్లవ పోరాటాలు పుట్టుకొస్తాయని దానిక పాపన్నగౌడ్ పోరాటమే ఒక నిదర్శనమన్నారు. ఏఎంసీ వైస్ చైర్మెన్ అశోక్ గౌడ్, గౌడ సంఘం నాయకులు వీరన్నా గౌడ్ పాల్గొన్నారు.

**మునిపల్లిలో...**

**మునిపల్లి(అందోల్):** సర్ధార్ సర్వాయి పాపన్న 367వ జయంతి ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండలంలోని తాటిపల్లి, మునిపల్లి, ఖమ్మంపల్లి, పొల్కంపల్లి గ్రామాలతో పాటు ఆయా గ్రామాల్లో సర్ధార్ సర్వాయి పాపన్న జయంతోత్సవ కార్యక్రమంను నిర్వహించారు. కార్యక్రమంలో దుర్గయ్య, రాజుగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, నరేందర్‌గౌడ్, రమేశ్‌గౌడ్‌తో పాటు పాల్గొన్నారు.

## లోకల్ వాయిస్

### తాగునీటి సమస్య తీర్చండి



**జోగిపేట(అందోల్):** అందోల్ లోని 8 వార్డులో మంచినీటి సమస్య ఉంది. గత కొన్ని రోజులుగా మంజీర నీరు కూడా రావడంలేదు. వార్డులో ఉన్న బోరు కూడా చెడిపోయి నది. నగర పంచాయతీ అధికారులు గ్రామంలో తిరగడంలేదు. బోరు చెడిపోయిందని చెప్పినా పట్టించుకోవడంలేదు.తాగేందుకు జోగిపేట నుంచి నీటిని కొనుక్కొని తెచ్చుకుంటున్నాము. ప్రతి రోజు మంచినీరు పంపిణీ అయ్యేలా చర్యలు తీసుకోవాలి.

– ఏజాస్, అందోలు

## వెండితెర




జయ జానకీ నాయకా: వెంకటేశ్వర 70 ఎంఎం ( జోగిపేట)
బాహుబలి–2: మహేశ్వరీ (11.30, 2.30, 6.30; 9.30)
పటేల్ ఎస్ఐఆర్: సినిమాక్స్ 11.30, 2.30, 6.30, 9.30.
నిన్ను కోరి: అనురాగ్ (11.30, 2.30, 6.30, 9.30)

## టీకా 'క్యూ'



ఈ విద్యార్థినులంతా మధ్యాహ్న భోజనానికో... లేక దేనికోసమో క్యూలో నిలబడలేదు. ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు మీజిల్స్, రుబెల్లా వ్యాధుల నిర్మూలనకు ఇస్తున్న ఎంఆర్ టీకా కోసం శుక్రవారం జోగిపేటలోని బాలికల ఉన్నత పాఠశాలలో బారులు తీరి ఉన్నారు. పాఠశాలలో విద్యార్థినులు ఉత్సాహంగా టీకాలు కోసం క్యూలో నిలబడి మరీ తీసుకున్నారు. ఈ క్యూను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చూసి అభినందించడం విశేషం. - జోగిపేట(అందోల్)

## Zone Guide

### నేటి నుంచి స్పాట్ అడ్మిషన్స్

వట్‌పల్లి(అందోల్): మండల పరిధిలోని పోతులబోగుడ మోడల్ పాఠశాలలో 2017–18 సంవత్సరానికి గాను 6, 9, 10 తరగతులకు మరియు ఇంటర్మీడియట్‌లో ఉన్న ఖాళీలను భర్తీ చేసేందుకు నేటి నుంచి స్పాట్ అడ్మిషన్స్ స్వీకరిస్తామని మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ మల్లీక తెలిపారు. ఆసక్తి గల అర్హులైన వారు ఈ నెల 23లోపు సంబందిత ధ్రువపత్రాలతో పాఠశాలలో సంప్రదించాలన్నారు.

## మన్‌సాన్‌పల్లిలో తరగతుల బహిష్కరణ

జోగిపేట(అందోలు): అందోలు మండలం మన్‌సాన్‌పల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల తరగతులను గ్రామస్తులు బహిష్కరించారు. ఈనెల 3న పాఠశాలలో జరిగిన ఎస్ఎంసీ సమావేశం అనంతరం జరిగిన వివాదానికి సంబంధించి అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో నిరసనగా గ్రామ పెద్దలంతా వచ్చి పాఠశాలను బహిష్కరించారు. పాఠశాలలో ఎస్ఎంసీ మీటింగ్‌లో గొడవ జరిగి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకున్న విషయం తెలిసిందే. అనంతరం జరిగిన పరిణామాలపై జిల్లా కలెక్టర్, డీఈఓలకు చేసిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామ పెద్దలే విద్యార్థులను ఇళ్లకు పంపించేశారు.

**పాఠశాలలు బహిష్కరించొద్దు: ఎంఈఓ కృష్ణ**

పాఠశాలలో జరిగిన సంఘటనకు సంబంధించిన విషయాలను డీఈఓకు నివేదికను సమర్పించామని, అనవసరంగా పాఠశాల తరగతులను బహిష్కరించకూడదని ఎంఈఓ కృష్ణ తెలిపారు. తరగతులను బహిష్కరిస్తే క్రిమినల్ కేసులు అవుతాయని డీఈఓ చెప్పారని కృష్ణ తెలిపారు.

# ప్రాణాంతక వ్యాధులను అరికట్టాలి

**వైద్యాధికారి శ్రీలక్ష్మి**

వట్‌పల్లి(అందోల్): రుబెల్లా టీకాల ద్వారా ప్రాణాంతక వ్యాధులు దూరమవుతారని పెద్దాపూర్ ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి శ్రీ లక్ష్మి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పోతులబోగుడ మోడల్ పాఠశాలలో, బిజ్లీపూర్ ప్రాథమిక పాఠశాలలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మీజిల్స్, రుబెల్లాటీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 9 నెలల శిశువు నుంచి 15 ఏళ్లలోపు పిల్లలకు ఈ టీకాలను తప్పనిసరిగా వేయించాలన్నారు. మీజిల్స్ వ్యాధి తీవ్రమైన అంటువ్యాధి, పిల్లల మరణాలకు కారణమవుతుందన్నారు. ఇది 15 సంవత్సరాలలోపు పిల్లలకు వస్తుందని, రుబెల్లా వైరస్ సోకినవారికి పుట్టబోయే శిశువుల్లో గుండె సంబందిత, చెవుడు వంటి సమస్యలు రావచ్చన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం పాండురంగం, ఉపాధ్యాయులు పాండు, ప్రభాకర్, సూపర్‌వైజర్ వినోద, హెచ్ఎం రవీందర్, అంగన్‌వాడీ టీచర్లు యాదమ్మ, పుష్పలత, ఏఎన్ఎం బుజ్జమ్మ, ఆశ కార్యకర్త సుశీల తదితరులు పాల్గొన్నారు.

**డాకూర్ పాఠశాలలో...**

జోగిపేట(అందోల్): మీజిల్స్, రుబెల్లా వ్యాధులను అరికట్టేందుకుగాను వైద్యశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మండల పరిధిలోని డాకూరు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎంఆర్ టీకాలను ఇచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న జోగిపేట ఏఎంసీ చైర్మన్ డీబీ నాగభూషణం మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏ.శంకరయ్య, మండల విద్యాధికారి బండి కృష్ణ, ప్రదానోపాధ్యాయుడు శేరి నాగేశ్వరరావు, ఎస్ఎంసీ సభ్యుడు జీ.ఎల్లయ్యతో పాటు ఏఎన్ఎం నర్సమ్మ, ఆశ కార్యకర్తలు యాదమ్మ, మరియమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



జోగిపేట: డాకూరులో ఎంఆర్ టీకాలు వేస్తున్న సిబ్బంది



వట్‌పల్లి: బిజ్లీపూర్‌లో టీకా ఇస్తున్న వైద్య సిబ్బంది

**ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలి**

మునిపల్లి(అందోల్): పిల్లలందరికి ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలని మునిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ వినయ్ కోరారు. శుక్రవారం మండలంలోని బుదేరా, కంకోల్, చిన్నచల్మెడ, పెద్దలోడి, మక్తక్యాసారం గ్రామాలలో వ్యాక్సినేషన్‌ను పరిశీలించారు. మండలంలో 1,206 మంది పిల్లలు ఉండగా ఇప్పటి వరకు 11,680 మంది పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది మురళి, శైలెందర్, సురేందర్, చంద్రబాను, సోము ఎఎన్ఎంలు పాల్గొన్నారు.



మునిపల్లి: లింగంపల్లిలో పాల్గొన్న డాక్టర్ వినయ్

## ఇంటర్వ్యూ



**జానకిరామ్**
**అంశం: చెరువుల అభివృద్ధి**
**ఇరిగేషన్ ఏఈ, రాయికోడ్**

సాక్షి: మూడో విడత మిషన్ కాకతీయ పనులు ఎలా సాగుతున్నాయి?

ఏఈ: మూడో విడతలో మొత్తం 24 నీటి వనరుల అభివృద్ధికి మంజూరు లభించింది. ఇందులో 5 ఎంఐ ట్యాంకులు, 7 పర్కులేషన్ ట్యాంకులు, 13 చెక్ డ్యాంలు ఉన్నాయి. 20 నీటి వనరుల అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. మూడో విడతలో కాకతీయ పనుల కోసం ప్రభుత్వం రూ.10 కోట్లకు పైగా నిధులు కెటాయించింది.

సాక్షి: బిల్లులు సకాలంలో అందక కాంట్రాక్టర్లు ఇబ్బంది పడుతున్నట్లు తెలుస్తోంది. వాస్తవమా?

ఏఈ: పూర్తి స్థాయిలో పనులు పూర్తిచేసిన వారికి బిల్లులు చెల్లిస్తున్నాం. పలు నీటి వనరుల అభివృద్ధికి సంబంధించి బిల్లుల చెల్లింపులో జాప్యం జరుగుతున్నది వాస్తవమే.

సాక్షి: పనులు నాసిరకంగా చేస్తున్నారనే ఆరోపణలున్నాయి?

ఏఈ: నాణ్యత విషయంలో రాజీ పడటంలేదు. పనులను నిత్యం పర్యవేక్షిస్తున్నాం. నాసిరకంగా పనులు చేస్తే తిరిగి రెండోసారి పనులు చేయిస్తాం.

సాక్షి: పనులు ప్రారంభించని చెరువుల పరిస్థితి ఎంటీ?

ఏఈ: మూడో విడతలో భాగంగా మంజూరైన నిధులను పూర్తిగా వినియోగించి క్రమంగా అన్ని నీటి వనరులను అభివృద్ధి చేస్తాం.

సాక్షి: కాకతీయ పనులపై రైతుల అభిప్రాయమెలా ఉంది?

ఏఈ: ఆయా గ్రామాల్లో చేపడుతున్న నీటి వనరుల అభివృద్ధి పనుల కొనసాగింపులో రైతుల అభిప్రాయాలను సేకరిస్తున్నాం. వారి ప్రయోజనాలకు ప్రాధాన్యతనిచ్చి పనులు కొనసాగిస్తున్నాం. పనుల పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. – రాయికోడ్(అందోల్)

## పార్వతీశ్వరాలయంలో ప్రత్యేక పూజలు

జోగిపేట(అందోల్): జోగిపేట పట్టణంలోని పార్వతీశ్వరాలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలను నిర్వహించారు. శ్రావణ మాసంలో చివరి శుక్రవారం కావడంతో ఆలయంలో మహిళలు ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు లక్ష పూలతో పార్వతీ పరమేశ్వరులకు పుష్పార్చన చేశారు. పట్టణంలోని హనుమాన్ దేవాలయం, జోగినాథ ఆలయం, సాయిబాబా ఆలయాల్లో కూడా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. పట్టణానికి చెందిన భక్తులు శ్రీ చాముండేశ్వరీ ఆలయానికి వెళ్లి పూజలు నిర్వహించారు.



పూజలు నిర్వహిస్తున్న భక్తులు

# కేసీఆర్ మాట నిలబెట్టుకోవాలి

**బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌గౌడ్**

జోగిపేట(అందోలు): తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహిస్తామని కేసీఆర్ ప్రకటించి అధికారం వచ్చిన తర్వాత మాట తప్పారని జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి ఆర్.ప్రభాకర్ గౌడ్ ఆరోపించారు. శుక్రవారం జోగిపేటలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 30 వరకు జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో వ్యాసరచన పోటీలను నిర్వహిస్తామని తెలిపారు. వచ్చే నెల 1 నుంచి 7 వరకు యూవమోర్చా ఆధ్వర్యంలో రన్‌ఫర్ నవ భారత్, కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. పట్టణ అధ్యక్షుడు ఎర్రారం సతీష్ ముదిరాజ్, జిల్లా నాయకులు వెల్డింగ్ మాణయ్య, వెంకటేశం పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న ప్రభాకర్ గౌడ్

## నిరంతరాయంగా వెలుగులు



నారాయణఖేడ్ పట్టణంలోని 132 కేవీ సబ్‌స్టేషన్ సమీపంలోని జూకల్ వెళ్లే దారిలో రోడ్డుపై ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభంపై 24 గంటలూ బల్బు వెలుగుతూనే ఉంది. కార్యాలయానికి నిత్యం అధికారులు, సిబ్బంది వెళ్తున్నా పట్టించుకొనే వారు కరువయ్యారు. అధికారులు స్పందించి బల్బుకు ఆన్, ఆఫ్ స్విచ్‌ను ఏర్పాటు చేయాలి.

### వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

**మా ఫోన్ నంబర్ : 90101 44464**

# అందని ఇంకుడు గుంతల బిల్లులు

- అయోమయంలో లబ్ధిదారులు
- పట్టించుకోని అధికారులు

మనూరు(నారాయణఖేడ్): ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని విస్తృత ప్రచారం నిర్వహించి ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలను ఉపాధి హామీద్వారా నిర్మింకుంటే ఒక్కో గుంతకు రూ.4,096 నగదు ఇస్తామన్నారు. దీంతో గ్రామాల్లోని ఆసక్తి ఉన్న లబ్ధిదారులు పెద్ద మొత్తంలో ఇంకుడు గుంతలు నిర్మించుకున్నారు. కానీ ఇప్పడి వరకు ఇంకుడు గుంతల బిల్లులు అందకపోవడంతో మండలంలోని లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మనూరు, నాగల్‌గిద్ద ఉమ్మడి మండలాలో ఏడాదిక్రితం 33 పంచాయతీలలో 2,278 ఇంకుడు గుంతల లక్షం ఉండగా ఇందులో 1518 గుంతల నిర్మాణం పూర్తిఅయింది. కాగా 760 నిర్మాణంలో ఉన్నట్లు సంబంధిత అధికారుల లెక్కలు తెలువుతున్నాయి. కాగా ఇందులో 1,518 గోతులకు డబ్బులు



శేరిదామర్‌గిద్దలో నిర్మించుకున్న ఇంకుడు గుంత

చెల్లించినట్లు అధికారిక లెక్కలు పేర్కొంటున్నా ఇందులో 384 మంది లబ్ధిదారులకు ఇంకా వారి ఖాతాలో డబ్బులు పడకపోవడంతో సంబంధిత ఉపాధి కార్యాలయం చుట్టు తిరుగుతున్నారు. తమ డబ్బులు ఎందుకు రావడంలేనిదని సంబందిత ఫీల్డ్ అసిస్టెంట్లను, టెక్నికల్ అసిస్టెంట్లను నిలదీసున్నారు.

**ఆందోళన తొలగడం లేదు..**

ఇటివలే ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సైతం ఇంకుడు గోతులకు సంబంధించి పూర్తి స్థాయిలో మనూరులో సమీక్ష నిర్వహించారు. గ్రామాల వారిగా వివరాలను సేకరించారు. సమస్యకు ఉన్న కారణాన్ని ఆయన పరిశీలించి పరిష్కరించెందుకు తగు చర్యలను తీసుకుంటామని పేర్కొన్నారు. అయినా కూడా గ్రామాలోని లబ్ధిదారుల్లో ఆందోళన మాత్రం తొలగడంలేదు. కరస్‌గుత్తిలో 39, బోరంచలో 45 ఇంకుడు గోతుల డబ్బులు ఇంకా రాలేదు.

### సమాచారం కనిపించడం లేదు..



384 గుంతల బిల్లులు కంప్యూటర్‌లో చూయించడంలేదు. ఈ విషయాన్ని ఉన్నత అధికారులకు నివేదించాం. సమస్య పరిష్కారం అవ్వాలంటే సీఆర్‌డీలో అనుమతి పొంది గోతులు నిర్మించుకున్న వారి వివరాలు మరోమారు అఫ్‌లోడ్ చేయాలి. ఇది జిల్లా స్థాయి అధికారులు చేపట్టాల్సిన విషయం.

–సుధాకర్, టెక్నికల్ అసిస్టెంట్, మనూరు

# రెండో రోజు కొనసాగిన ఎంఆర్ వ్యాక్సినేషన్

సిర్గాపూర్(నారాయణఖేడ్) : మండలంలోని నల్లవాగు, సిర్గాపూర్ తదితర గ్రామాల్లోని పాఠశాలల్లో తట్టు, రూబెల్లా వ్యాధుల ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమం రెండో రోజైన శుక్రవారం కొనసాగింది. కార్యక్రమంలో భాగంగా సిర్గాపూర్ ప్రాథమిక పాఠశాలలో డాక్టర్ సుశీల్ కుమార్, ఎంపీహెచ్ఈఓ షాహెద్ కలిసి విద్యార్థులకి వ్యాక్సిన్ ఇచ్చారు. నల్లవాగు పాఠశాలలో 118 మంది విద్యార్థులకి వ్యాక్సిన్ ఇచ్చారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు రామయ్య, నర్సింగ్, ఉపాధ్యాయులు రాజ్‌కుమార్, వినయ్, ధూమ నాయక్, మహాదేవి, శంకర్, శివ రుద్ర , ఏఎన్‌ఎం రామలక్ష్మి, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

కంగ్టి(నారాయణఖేడ్): సమష్టి కృషితో పిల్లలకు మీజిల్స్, రుబెల్లా వ్యాధులు రాకుండా తరిమివేద్దామని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రశాంత్ పిలుపునిచ్చారు. మండలంలోని పలు గ్రామాల్లోని పాఠశాలల విద్యార్థులకు శుక్రవారం ఎంఆర్ వ్యాక్సిన్ ఇచ్చారు. కార్యక్రమంలో సీహెచ్ఓ గాళన్న , ప్రధానోపాధ్యాయులు విఠల్‌రెడ్డి, సంగ్‌శెట్టి, ఏఎన్‌ఎంలు కమల, అనిత, సంగమ్మ, శోభ పాల్గొన్నారు.

కల్హేర్(నారాయణఖేడ్): మండలంలోని మాసాన్‌పల్లిలో విద్యార్థులకు శుక్రవారం ప్రభుత్వం కొత్తగా ప్రవేశ పెట్టిన మిజిల్స్ రూబెల్ల వ్యాక్సినేషన్ టీకాలు ఇచ్చారు. పీహెచ్‌సీ



టీకాలు వేస్తున్న వైద్యులు

డాక్టర్ మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక జెడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులకు టీకాలు ఇచ్చారు. కార్యక్రమంలో సీహెచ్ఓ నారాయణ, ఫార్మసిస్టు ఎండి.జబ్బార్, సర్పంచ్ గోపాల్, హెచ్‌ఎం సవితా, ఎఎన్‌ఎంలు శాంత, రుణుక, టీచర్లు సంజీవరెడ్డి, గోపాలకృష్ణ పాల్గొన్నారు.

మనూరు(నారాయణఖేడ్): మండల పరిధిలోని బెల్లాపూర్ లోని శివసాయి విద్యాలయంలో విద్యార్థులకు రుబెల్లా వ్యాక్సినేషన్ కార్యక్రమాని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని 297మంది విద్యార్థులకు టీకాలను వేశారని కరస్పండెంట్ సంజీవ్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మనూరు పీహెచ్‌సీ వైద్య సిబ్బంది సూపర్ వైజర్ పూలమ్మ, ఎఎన్‌ఎం నీలమ్మలు పాల్గొన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ



చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

నారాయణఖేడ్: ఖేడ్ పట్టణానికి చెందిన షాబాజ్‌కు సీఎంఆర్‌ఎఫ్ ద్వారా మంజూరు అయిన రూ.6వేల చెక్కును ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి శుక్రవారం అందజేశారు. అనారోగ్యంతో ఆస్పత్రిలో షాబాజ్ చికిత్స పొందారు. కార్యక్రమంలో ఖేడ్ ఇన్‌చార్జి సర్పంచ్ ఎం.ఎ నజీబ్, బాసిత్, గౌస్‌చిస్తి, నవాబ్ పాల్గొన్నారు.

## న్యూస్ బాక్స్

### మోడల్ పాఠశాలలో అడ్మిషన్ల ఆహ్వానం

మనూరు(నారాయణఖేడ్): నాగల్‌గిద్ద మండల పరిధిలోని మోర్గి మోడల్ పాఠశాలల్లో ఇంటర్మీడియట్, పదోతరగతిలో అడ్మిషన్‌లు చేసుకోబడునని పాఠశాల ప్రిన్సిపాల్ రమేశ్ శుక్రవారం తెలిపారు. ఇంటరల్‌లో మొదటి సంవత్సంలో ఎంపీసీలో 33, బైపీసీలో 12, సీఈసీలో 32, రెండో సంత్సరంలో బైపీసీలో 12, ఎంపీసీలో 30, సీఈసీలో 40, పదోతరగతిలో 14సీట్లు ఖాళీ ఉన్నాయని తెలిపారు.

### అంగన్‌వాడీ కేంద్రాల పరిశీలన

కంగ్టి(నారాయణఖేడ్): మండలంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల పనితీరును ఐసీడీఎస్ సూపర్‌వైజర్ చంద్రకళ శుక్రవారం పరిశీలించారు. బాబుల్‌గాం, బోర్గి, చౌకన్‌పల్లి, ఎన్కెమూరి తదితర గ్రామాల్లో విద్యార్థుల హాజరు, బాలింతలు, గర్భవతులకు పంపిణీ చేస్తున్న పోషకాహారం తదితర రిజిష్టర్లు పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాలు సమయపాలన పాటించాలన్నారు.

### గర్భిణులకు వైద్య పరీక్షలు

కల్హేర్(నారాయణఖేడ్): గర్భిణులు ఆరోగ్యంగా ఉండేందుకు జాగ్రత్తలు పాటించాలని కల్హేర్ పీహెచ్‌సీ డాక్టర్ మనోహర్‌రెడ్డి సూచించారు. శుక్రవారం స్థానిక పీహెచ్‌సీలో గర్భిణులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవం చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఫార్మసిస్టు ఎండి.జబ్బార్, బాలమణి పాల్గొన్నారు.

### కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నారాయణఖేడ్: సమస్యల పరిష్కారం కోసం మధ్యాహ్న భోజన కార్మికులు జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో నిర్వహించనున్న ధర్నాకు నారాయణఖేడ్ నుంచి భారీఎత్తున తరలివెళ్లారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాణిక్యం, డివిజన్ కార్యదర్శి చిరంజీవి ఆధ్వర్యంలో ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు.

## ఆటలతో మానసిక ఉల్లాసం



బహుమతులు ప్రదానం చేస్తున్న ఎస్ఐ

నారాయణఖేడ్: ప్రతి విద్యార్థికి చదువుతో పాటు ఆటలు కూడా అత్యవసరమని ఖేడ్ ఎస్ఐ నరేందర్ అన్నారు. పట్టణంలోని అప్పారావు షెట్కార్ మినీస్టేడియంలో శుక్రవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండలస్థాయి క్రీడా పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ దిల్‌దార్‌అహ్మద్, పీఈటీలు మారుతి, గణేశ్, విజయ్, మనోహర్, షాజిద్, లింగం, అజీజ్, మోహన్‌నాయక్, యాదగిరి పాల్గొన్నారు.

## గ్రౌండింగ్ పూర్తి చేయాలి

మనూరు(నారాయణఖేడ్): మనూరు, నాగల్‌గిద్ద మండలలోని స్త్రీనిధి రుణాలను గ్రౌండింగ్ చేయాలని ఐకేపీ ఏపీఎం టిక్యా నాయక్ అన్నారు. శుక్రవారం స్థానిక ఐకేపీ కార్యాలయంలో మహిళా సంఘాలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. మనూరు, నాగల్‌గిద్ద మండలాలకు సంబంధించిన మండల సమైఖ్య ఫండ్‌ను డివైడ్ చేయడం జరిగిందన్నారు. సమావేశంలో కిషోర్, ఆడిటర్ నార నర్సప్ప, సుజాత, వీఓలు, సీసీలు పాల్గొన్నారు.

## లోకల్ వాయిస్

### మురికి కాల్వలు నిర్మించాలి



నారాయణఖేడ్: పట్టణంలోని బుడగ జంగాల కాలనీకి సీసీ రోడ్డు నిర్మించాలి. పీడబ్ల్యూడీ రోడ్డు నుండి పాత పౌరసఫరాల గోడౌన్ వరకు రోడ్డు అధ్వానంగా మారింది. సీసీ రోడ్డు లేకపోవడంతో వర్షాకాలంలో బురదమయంగా తయారవుతుంది. దీనికి తోడు మురికి కాల్వలు కూడా సక్రమంగా లేవు. అధికారులు మురికి కాలవ్లలను కూడా నిర్మించి సమస్యలను పరిష్కరించాలి.

– సాయిలు, బుడగజంగాల కాలనీ నారాయణఖేడ్

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..



## వెండితెర



నారాయణఖేడ్:
షెట్కార్ సువర్ణ: ఫిదా
11.30, 2.30,6.15, 9.15,
వెంకటేశ్వర : గౌతమ్‌నంద
11.30, 2.30,6.15, 9.15,
జోగిపేట :
వెంకటేశ్వర 70 ఎంఎం:
హంతకుడు
11.15, 2.15, 6.15, 9.15

## న్యూస్ బాక్స్

### చర్యలు తీసుకోవాలి

**కంగ్టి(నారాయణఖేడ్):** ఖరీఫ్ సీజన్‌లో పత్తి పంట వేయగా అక్రమంగా పంటను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ రాజయ్యకు చాప్టా(బీ) గ్రామానికి చెందిన బాధితులు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. గ్రామ శివారులోని సర్వేనెంబర్ 12లో 1.31 ఎకరాల భూమిలో ఒక ఎకరం పత్తి మిగితా కంది, మినుము పంట సాగు చేయగా ఈ నెల 14వ తేదీ రాత్రి గ్రామానికి చెందిన మాశెట్టి సిద్దమ్మ, శంకర్, రాజు ఎకరం మేర నిలువు పత్తి పంట పీకేసినట్లు బాధితురాలు మాశెట్టి మహాదేవి తెలిపారు.

### వనితాక్లబ్ ఆధ్వర్యంలో వరలక్ష్మి వ్రతాలు

**నారాయణఖేడ్:** నారాయణఖేడ్ వనితా క్లబ్ ఆధ్వర్యంలో ఖేడ్ పట్టణంలోని సాయిబాబ ఆలయంలో శుక్రవారం వరలక్ష్మి వ్రతాలు, కుంకుమార్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమం క్లబ్ అధ్యక్షురాలు బి.స్వాతి ఆధ్వర్యంలో నిర్వహించారు. పురోహితులు మోహన్‌జ్యోషి పలు పూజాది కార్యక్రమాలు చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి కె.పద్మావతి, కోశాధికారి కె.అనురాధ వాసవి వనితలు పాల్గొన్నారు.

### శిక్షణ కేంద్రం ప్రారంభం

**సిర్గాపూర్(నారాయణఖేడ్):** నిరుద్యోగ మహిళలకు, యువతులకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో సిర్గాపూర్ సర్పంచ్ మనీష్‌పాటిల్ కృషి చేస్తున్నారని అభ్యుదయ సొసైటీ హైదరాబాద్ డైరెక్టర్ అశోక్ అన్నారు. శుక్రవారం సిర్గాపూర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఉచిత బ్యూటీపార్లర్ శిక్షణ కేంద్రాన్ని సర్పంచ్ మనీష్‌పాటిల్ ప్రారంభించారు. కార్యక్రమంలో రామానంద తీర్థ కేంద్ర శిక్షకుడు షాహేద్, బ్యూటీషియన్ జ్యోతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

### ఎమ్మార్పీఎస్ నాయకుడి మృతి

**నారాయణఖేడ్:** అనారోగ్యంతో ఎమ్మార్పీఎస్ నారాయణఖేడ్ మండలశాఖ నాయకుడు కర్కని రాజు మాదిగ(26) మృతి చెందాడు. ఎమ్మార్పీఎస్ ఖేడ్ అధ్యక్షుడు ప్రభాకర్ మాదిగ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురై మరణించినట్లు తెలిపారు. ఈమేరకు నాయకులు సంతాపం ప్రకటించారు.

## మయూరంలా పచ్చని చెట్టు

మండల కేంద్రమైన మనూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న చెట్టు చూపరులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. పసుపు రంగు పూలు, పచ్చని ఆకుల మధ్య కనిపిస్తూ చూసేవారికి మయూరంగా కన్పిస్తూ ఆకర్షిస్తోంది.

-మనూరు(నారాయణఖేడ్)



# ఘనంగా సర్దార్ పాపన్న జయంతి

**నారాయణఖేడ్:** సర్దార్ పాపన్న 367వ జయంతి ఉత్సవాలు గౌడ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నారాయణఖేడ్ ఆర్అండ్‌బీ అతిథిగృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్దార్ పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయనకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సర్దార్ పాపన్నను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. సర్దార్ పాపన్న గౌడ కులస్తులకు చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. కార్యక్రమంలో సంఘం నాయకులు అంజాగౌడ్, సత్యాగౌడ్, రాంచెందర్‌గౌడ్, నర్సింహగౌడ్, పండరిగౌడ్, వేణుగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, శంకర్‌గౌడ్, సుభాష్‌గౌడ్, బోరంచ రాచెందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**కంగ్టి(నారాయణఖేడ్):** మండలంలోని భీంరా గ్రామంలో శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు గౌడసంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన గౌడ కులస్తులకు చేసిన సేవల గురించి కొనియాడారు. కార్యక్రమంలో చంద్రకాంత్ గౌడ్, అనీల్ గౌడ్, మధుగౌడ్, మల్లేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న గౌడ సంఘం సభ్యులు

### వైభవంగా భవానీమాత దీక్షలు

**కల్హేర్(నారాయణఖేడ్):** మండలంలోని బాచేపల్లి బల్కంచెల్క తండాలోని విశ్వమాలిని, జగదాంబ మందిరంలో శుక్రవారం భవానీమాత మండల దీక్షధారణ వైభవంగా జరిగింది. తండాకు చెందిన మందిరం ధర్మకర్త ఎంపీఐ మూడ్ కిషన్‌సింగ్ ఆధ్వర్యంలో గిరిజనులు 41 రోజుల భవానీమాత మండల దీక్షలు చేపట్టారు. కోండాపూర్ ఆశ్రమ పిఠాధిపతి సంగ్రామ్ మహరాజు గిరిజనులచే మాలధారణ చేయించారు. గిరిజనులు సత్ప్రవర్తన అలవర్చుకోవాలని కోండాపూర్ ఆశ్రమ పిఠాధిపతి సంగ్రామ్ మహరాజు హితబోధ చేశారు. కార్యక్రమంలో నారాయణఖేడ్‌కు చెందిన వేద పండితులు మనోజ్‌పంతులు, భవానీమాత దీక్షదారులు రాములు, శంకర్, కిషన్, తండా ప్రముఖులు రూప్‌సింగ్, జైపాల్, సవాయ్‌సింగ్, నేహ్రూ పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న దీక్షాదారులు

### ఖేడ్ పట్టణంలో ఎమ్మెల్యే పర్యటన

**నారాయణఖేడ్:** ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి నారాయణఖేడ్ పట్ట ణంలో శుక్రవారం మధ్యాహ్నం ఆకస్మికంగా పర్యటించారు. ఇన్‌చార్జి సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన నజీబ్‌ను వెంట తీసుకొని పలు వార్డులను పరిశీలించారు. వీధిదీపాలు, తాగునీటి సరఫరాల గూర్చి కాలనీల వారిని అడిగి తెలుసుకున్నారు. ఇన్‌చార్జి సర్పంచ్, వార్డు సభ్యులు, ఎంపీటీసీలు, అధికారులు అందరూ సమన్వయంతో పట్టణంలో తిరుగుతూ సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈయన వెంట నజీబ్, ఈఓ మిస్కిన్, ఏఎంసీ వైస్ చైర్మన్ బాసిత్, ఎంపీటీసీలు ముజమిల్, మూఢ రామకృష్ణ, వార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

### డాక్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**నారాయణఖేడ్:** డాక్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాణిక్యం, సీఐటీయూ డివిజన్ కార్యదర్శి చిరంజీవి డిమాండ్ చేశారు. ఖేడ్‌లోని పోస్టాఫీస్ కార్యాలయం ఎదుట అఖిల భారత డాక్ ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు డాక్ ఉద్యోగులు శుక్రవారం సైతం సమ్మె నిర్వహించారు. వీరి సమ్మె శిబిరానికి సీపీఎం, సీఐటీయూ నాయకులు సంఘీభావం ప్రకటించారు.

### మండల పీఆర్టీయూ కమిటీ ఎన్నిక

**కంగ్టి(నారాయణఖేడ్):** మండల పరిధిలోని తడ్కల్‌లో శుక్రవారం నిర్వహించిన పీఆర్టీయూ సమావేశంలో మండల పీఆర్‌టీయూ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మల్కయ్య, ప్రధాన కార్యదర్శిగా శంశోద్దిన్, సహాయ అధ్యక్షుడిగా తుకారాం, మహిళాఅధ్యక్షులుగా చంద్రమ్మ, కార్యదర్శిగా విష్ణువర్ధన్‌రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షుడు గుండు లక్ష్మణ్ పాల్గొన్నారు.

## Zone Guide

### 21 నుంచి గణితం క్విజ్

**సిర్గాపూర్(నారాయణఖేడ్):** ఈ నెల 21 నుంచి మండల స్థాయి గణితం క్విజ్ నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రతి పాఠశాల నుంచి నలుగురు విద్యార్థులు పాల్గొనేలా చర్యలు చేపట్టాలని ప్రధానోపాధ్యాయులను ఆయన కోరారు. సోమవారం ఉదయం 10గంటలకు సిర్గాపూర్ జెడ్పీహెచ్ఎస్‌లో, కల్హేర్ జెడ్పీహెచ్ఎస్‌లో ఉంటుందని ఆయన తెలిపారు.

### నేడు అండర్ -17 ఆటగాళ్ల ఎంపిక

**నారాయణఖేడ్:** స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) అండర్ 17 విద్యార్థులకు ఈనెల 19వ తేదీన క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు ఫిజికల్ డైరెక్టర్ దిల్‌దార్‌అహ్మద్ శుక్రవారం తెలిపారు. నారాయణఖేడ్ పట్టణంలోని అప్పారావుషెట్కార్ మినీ స్టేడియంలో ఈ క్రీడాకారుల ఎంపిక ఉంటుందని అన్నారు. పట్టణంతోపాటు, మండంలోని పాఠశాలల విద్యార్థులు ఈ ఎంపిక పోటీలకు హాజరు కావాలని సూచించారు. ఉదయం 9గంటలలోపు హాజరు కావాల్సి ఉంటుందని అన్నారు.

### 28లోగా డిగ్రీ పరీక్ష ఫీజులు చెల్లించాలి

**నారాయణఖేడ్:** డిగ్రీ ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులు తప్పిన సబ్జెక్టులతోపాటు, బ్యాక్‌లాగ్ సబ్జెక్టులకు సంబందించిన పరీక్షలకు హాజరయ్యేందకు ఈనెల 28వ తేదీలోగా పరీక్ష ఫీజులు చెల్లించాలని కళాశాల ప్రిన్సిపాల్ అశోక్‌రెడ్డి శుక్రవారం తెలిపారు.

### రేపు అభివృద్ధిపై చర్చాగోష్టి

**నారాయణఖేడ్:** ఖేడ్ ప్రాంత సమగ్రాభివృద్ధిపై ఈనెల 20వ తేదీన చర్చాగోష్టి నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ డివిజన్ కార్యదర్శి చిరంజీవి శుక్రవారం తెలిపారు. ఖేడ్ పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో ఈ కార్యక్రమం ఉదయం 11గంటలకు ప్రారంభం అవుతుందని అన్నారు. వెనుకబాటుతనం, జీవన ప్రమాణాల అంశాలపై చర్చించనున్నారు. కార్యక్రమానికి ఆలిండియా కిసాన్‌సభ జాతీయ ఉపాధ్యక్షుడు సారంపల్లి మల్లారెడ్డి అతిథిగా హాజరు కానున్నారు.

## ఇంటర్వ్యూ



మిస్కిన్
అంశం : గణేశ్ మండపాలు
ఈఓ, ఖేడ్ గ్రామపంచాయతీ



**సాక్షి :** గణేశ్ మండపాలకు అనుమతి తీసుకోవాలా?

**అధికారి:** పోలీసు, విద్యుత్‌శాఖల అనుమతులు తప్పక తీసుకోవాలి. గ్రామ పంచాయతీకి కూడా సమాచారం ఇవ్వాలి.

**సాక్షి :** మండపాలవద్ద పారిశుద్ధ్యం పనులు పరిస్థితి ఏమిటి?

**అధికారి:** గ్రామ పంచాయతీ ద్వారా మండపాల వద్ద పారిశుద్ధ్య పనులు చేపడతాం.

**సాక్షి :** మండపాల వద్ద మరమ్మతులు చేస్తారా?

**అధికారి:** అవసరమైతే మొరం పోయడం లాంటివి చేపడతాం. రోడ్లపై అవసరమైన చోట మరమ్మతులు చేస్తాం.

**సాక్షి :** మైక్, విద్యుత్‌కు మీకేమైనా సమాచారం ఇవ్వాలా?

**అధికారి:** విద్యుత్‌కు మాత్రం విద్యుత్‌శాఖ ద్వారా, మైక్‌కు పోలీసుశాఖ ద్వారా అనుమతులు తీసుకోవాలి.

**సాక్షి :** పట్టణంలో ఎన్ని మండపాలు ఉండోచ్చని అంచనా?

**అధికారి:** సుమారు 60కి పైగా మండపాలు ఏర్పాటు చేస్తారు.

**సాక్షి :** నిమజ్జనానికి ఎక్కడ ఏర్పాట్లు చేస్తున్నారు?

**అధికారి:** ప్రతీ ఏడు లాగానే కమలాపూర్ చెరువులో నిమజ్జనానికి ఏర్పాట్లు చేస్తున్నాం.

**సాక్షి :** పంచాయతీ ద్వారా ఏఏ సదుపాయాలు కల్పిస్తారు?

**అధికారి:** గ్రామ పంచాయతీ ద్వారా క్రేన్ సదుపాయం, విద్యుత్ బల్బుల సదుపాయం కల్పిస్తాం.

-నారాయణఖేడ్

హలో సాక్షి..

| | |
|---|---|
| పటాన్‌చెరు : | 9550408956 |
| పటాన్‌చెరుటౌన్: | 7207725678 |
| జిన్నారం: | 9966540811 |
| రామచంద్రాపురం: | 9348222999 |

సాక్షి మన పటాన్‌చెరు
సంగారెడ్డి
శనివారం | ఆగస్టు | 19 | 2017







పటాన్‌చెరు పట్టణంలోని ఆల్విన్‌కాలనీ కమాన్ వద్ద రోడ్డుపై డ్రైనేజీ పొంగి ప్రవహిస్తున్నా జీహెచ్‌ఎంసీ సిబ్బంది, అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదు. కాలనీ రోడ్డుపై డ్రైనేజీ నీరు పారుతుడంతో ఇబ్బందికరంగా మారింది.అధికారులు స్పందించాలి.

## వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

**మా ఫోన్ నంబర్ : 9550408956**

# తప్పని విద్యుత్ సమస్యలు

- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- సబ్‌స్టేషన్లపై భారం

రామచంద్రాపురం (పటాన్‌చెరు):

రామచంద్రాపురం పట్టణం, గ్రామాల్లో ని త్యం విద్యుత్ సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వే ళల్లో ఎప్పుడు కరెంటు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ప్రతి నెల మరమ్మతుల పే రిట విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్పిస్తున్నా తిరిగి నిత్యం అదే సమస్య పునరావృతం అవుతోంది. ప్రధానంగా రామచంద్రాపురం, ఎంఐజీ సబ్‌స్టేషన్‌లలో ఈ సమస్య తీవ్రంగా ఉంది. ఈ సబ్‌స్టేషన్ పరిధిలో కొత్తకాలనీలు రావడంతో కనెక్షన్లు కూడా ఎక్కువగా ఉండటంతో సబ్‌స్టేషన్‌లపై ఎక్కువ భారం పడుతుంది. అధిక లోడ్ కారణంగా సబ్‌స్టేషన్‌లలో నిత్యం ఏదోక సమస్య తలెత్తుతూనే ఉంది. సమస్యరోజురోజుకు జఠిలంగా తయారైంది. దీనికి తగ్గట్టు రాత్రి వేళల్లో విద్యుత్ ఎప్పుడు పోతుందో, ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది. ప్రధానంగా విద్యుత్‌నగర్‌లో ఈ సమస్య నెల రోజులుగా మరింత ఎక్కువైంది. ఈ సబ్‌స్టేషన్ పరిధిలోని కాలనీవాసులు నరకయాతన పడుతున్నారు. ఒక పక్క వర్షాలతో మరో పక్క విద్యుత్ సరఫరా లేకపోవడంతో వారి బాధలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక సతమతమవుతున్నారు. నూతన సబ్‌స్టేషన్లు మంజూరైనప్పటికీ ఆ పనులు కూడా పలు చోట్ల నత్తనడకన సాగుతున్నాయి. పాలకులు నిరంతరం విద్యుత్ సరఫరా అందిస్తున్నామని ప్రకటనలు చేస్తున్నారే తప్ప ఆచరణలో లేదని స్థానికులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.



విద్యుత్‌నగర్ సబ్‌స్టేషన్

### ఇబ్బందులు పడుతున్నాం

నిత్యం విద్యుత్ సమస్యలతో నరకయాతన పడుతున్నాం. కరెంటు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొంది. వర్షాకాలంలో రాత్రి వేళల్లో కరెంటు పోవడం వల్ల విష పురుగులు ఇళ్లలోకి వస్తున్నాయి. రాత్రి వేళల్లో ఈ సమస్య ఎక్కువగా ఉంది. సమస్యను పరిష్కరించాలి.

– శ్రీధర్, విద్యుత్‌నగర్

### రెండు రోజుల్లో పరిష్కారం

గత కొద్ది రోజులుగా రాత్రి వేళల్లో స్వల్పంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉన్న మాట వాస్తవమే. విద్యుత్ నగర్ సబ్‌స్టేషన్‌కు భెల్ పరిశ్రమ వెనుక ఉన్న సబ్‌స్టేషన్ నుంచి విద్యుత్‌సరఫరా అవుతుంది. టెక్నీకల్ సమస్యల వల్ల విద్యుత్ సమస్య ఏర్పడుతుంది. సుమారు 90 లక్షలు మంజూరయ్యాయి. సమస్యను త్వరలో పరిష్కరిస్తాం.

–వీరేశలింగం, ఏఈ, విద్యుత్‌నగర్

## న్యూస్ బాక్స్

### స్కాలర్‌షిప్ నిధులు విడుదల చేయాలి



మాట్లాడుతున్న ఆనందీశ్వర్

పటాన్‌చెరు టౌన్:స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ ఆనందీశ్వర్ డిమాండ్ చేశారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణంలో శుక్రవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. స్కాలర్‌షిప్‌లు సరైన సమయానికి రాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికై న ప్రభుత్వం స్పందించి సకాలంలో స్కాలర్‌షిప్‌లు విడుల చేయాలని లేని పక్షంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో శ్రీకాంత్, ఆనంద్, నవీన్ పాల్గొన్నారు.

### బీజేవైఎం నూతన కమిటీ



అధ్యక్షుడికి నియామకపత్రం ఇస్తున్న దృశ్యం

పటాన్‌చెరు టౌన్ :బీజేవైఎం మండల అధ్యక్షుడిగా అబ్బుగారి సతీష్, ఉపాధ్యక్షులుగా రాజేష్, ప్రధాన కార్యదర్శిగా అరవింద్ తదితరులను శుక్రవారం పార్టీ కార్యాలయంలో నాయకులు ఎన్నుకున్నారు. బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బైండ్ల కుమార్, బిజేపీ మండల అధ్యక్షుడు ప్రభాకర్ గుప్తా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగరాజు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాంబాబు గౌడ్ పాల్గొన్నారు.

### పీఎస్‌కు కుర్చీలు అందజేత



జిన్నారం(పటాన్‌చెరు):గుమ్మడిదల పోలీస్ స్టేషన్‌కు పులిగిళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం కుర్చీలను అందించారు. పులిగిళ్ల ఫౌండేషన్ ప్రతినిధి సాయిభరత్ వీటిని పోలీసులకు అందించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ ప్రశాంత్ ఫౌండేషన్ ప్రతినిధులకు కృతజ్ఞతలు చెప్పారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

## క్రీడల్లోనూ రాణించాలి: ఎంఈఓ

జిన్నారం(పటాన్‌చెరు):విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని ఎంఈఓ ప్రకాశ్ పిలుపు నిచ్చారు. శుక్రవారం స్కూల్ ఫెడరేషన్ గేమ్స్‌లో భాగంగా జిన్నారంలోని గురుకుల పాఠశాల ఆవరణలో జిన్నారం, గుమ్మడిదల మండలాలకు చెందిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రీడా పోటీలను ఎంఈఓ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. వాలీబాల్, ఖోఖో, కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఎంఈఓ మాట్లాడుతూ రెండు రోజుల పాటు విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహిస్తామన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులను నియోజకవర్గ స్థాయిలో జరిగే పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. అక్కడి నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.



విద్యార్థులతో ఎంఈఓ తదితరులు

### లక్ష్మణ్‌ను కలిసిన నాయకులు



రామచంద్రాపురం (పటాన్‌చెరు):బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కె.లక్ష్మణ్, కేంద్ర సహాయ మంత్రి హంసరాజ్ హాయర్‌లను శుక్రవారం స్థానిక నాయకులు సతీష్‌గౌడ్ ఆధ్వర్యంలో నగరంలో కలిశారు. సతీష్‌గౌడ్ పుట్టిన రోజు కావడంతో వారు సన్మానించినట్లు స్థానిక విలేకరులకు తెలిపారు. పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## ఘనంగా శ్రీకాంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు





పూజలు నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకుల, చిన్నారుల మధ్య కేక్ కట్ చేస్తున్న దృశ్యం

పటాన్‌చెరు టౌన్:వైఎస్సార్ సీపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గట్టు శ్రీకాంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం నాడిక్కడ ఘనంగా నిర్వహించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్ మహంకాళి దేవాలయంలో శ్రీకాంత్‌రెడ్డి పేరుపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అంబేడ్కర్ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రం పిల్లలకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. చిన్నారుల మధ్య కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు డప్పు రాజు, ప్రధాన కార్యదర్శి చక్రీ, పార్టీ జిల్లా కార్యదర్శి దండు విక్రమ్ యాదవ్, లీగల్ సెల్ నిరంజన్, పార్టీ నియోజికవర్గం ఉపాధ్యక్షుడు విక్రమ్, రామచంద్రాపురం డివిజన్ అధ్యక్షుడు వేణు గోపాల్ ముదిరాజ్, పటాన్‌చెరు మండల అధ్యక్షులు బీసీ సెల్ అధ్యక్షులు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## లోకల్ వాయిస్

### స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేయాలి



పటాన్‌చెరు టౌన్ :పటాన్‌చెరు పట్టణంలోని ఎంజీ రోడ్డు నుండి గోన్నెమ్మ బస్తీ వెళ్లే దారిలో స్పీడ్‌బ్రేకర్లు ఏర్పాటు చేయాలి. వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాహనాలు వేగంగా వెళుతుండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. సంబంధిత అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలి.

–బాలు, స్థానికుడు



## వెండితెర




**లై:**
రుక్మిణి 70ఎం.ఎం
(పటాన్‌చెరు)
11.15, 2.15, 6.15, 9.15
**జయ జానకి నాయక:**
వెంకటేశ్వర 70.ఎం.ఎం
11.00,2.00,6.00,9.00
**జయ జానకి నాయక:**
సంగీత(రామచంద్రాపురం )
**ఫిదా:**
జ్యోతి 70ఎం.ఎం.
**జయ జానకి నాయక:**
జ్యోతి(బొల్లారం)



**అమ్మవారికి ప్రత్యేక పూజలు**

పట్టణంలోని సంతోషిమాత దేవాలయంలో శుక్రవారం మహిళలు కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 5 గంటల నుంచే పూజలు, హోమాలు, వ్రతాలు నిర్వహించినట్లు అర్చకులు సంతోష్ మహరాజ్ తెలిపారు.

- పటాన్‌చెరుటౌన్

## న్యూస్ బాక్స్

### పెంట్ హౌస్ కూల్చివేత



**పటాన్‌చెరు టౌన్:**పట్టణంలోని నర్ర బస్తీలో ఓ భవనంపై నిర్మిస్తున్న పెంట్‌హౌస్‌ను శుక్రవారం టౌన్‌ప్లానింగ్ అధికారులు కూల్చేసినట్లు టీపీఓ భువనేశ్వరి తెలిపారు. తన భవనం పెంట్‌హౌస్ వల్ల కూలే అవకాశం ఉందని పక్క ఇంటి యజమాని కేటీఆర్‌కు ట్విట్టర్‌లో పోస్టు చేశారన్నారు.ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు రావడంతో పెంట్‌హౌస్‌ను కూల్చేశామన్నారు.

### మినీ స్టేడియం ఏర్పాటు చేయాలి



**మంత్రికి వినతిపత్రం ఇస్తున్న చెన్నారెడ్డి**

**రామచంద్రాపురం(పటాన్‌చెరు):**మండల పరిధిలోని తెల్లాపూర్‌లో మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రామానికి చెందిన టీఆర్ఎస్ మండల యువత విభాగం అధ్యక్షులు కె.చెన్నారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలో క్రీడల, ఎక్సైజ్ శాఖమంత్రి పద్మారావుకు వినతిపత్రం అందజేశారు.

### క్యాంటిన్ ప్రారంభం

**పటాన్‌చెరు:** పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి శుక్రవారం క్యాంటిన్‌ను ప్రారంభించారు. టీఆర్ఎస్ నాయకులు శ్రీను, విజయ్ వైద్యాధికారిణి వసుంధర పాల్గొన్నారు.

### అదెల్లికి సన్మానం

**పటాన్‌చెరు:**అమీన్‌పూర్ మండలం కేంద్రంలోని బీరంగూడ నాయకుడు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆదెల్లి రవీందర్‌ను శుక్రవారం హైదరాబాద్‌లో ఘనంగా సన్మానించారు.

# డివిజన్లలో జోనల్ కమిషనర్ పర్యటన

**రామచంద్రాపురం (పటాన్‌చెరు):** భారతీనగర్, రామచంద్రాపురం డివిజన్లలో శుక్రవారం జీహెచ్‌ఎంసీ జోనల్ కమిషనర్ హరిచందన ఆకస్మికంగా పర్యటించారు. మొదట లింగంపల్లి చౌరస్తాను సందర్శించారు. రోడ్డు వెడల్పు పనులను, అక్కడి ఇబ్బందులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. భారతీనగర్ డివిజన్‌లోని ఇక్రిశాట్ ఫెన్సింగ్‌కాలనీని సందర్శించారు. వర్షాల కారణంగా డ్రైనేజీ పైప్‌లైన్లు పగిలిపోవడాన్ని స్థానిక కార్పొరేటర్ వెన్నవరం సింధుఆదర్శ్‌రెడ్డి జోనల్ కమిషనర్ దృష్టికి తెచ్చారు. తిరిగి కొత్త పైప్‌లైన్లు వేయాలని కార్పొరేటర్ కమిషనర్‌ను కోరారు. మ్యాక్స్ సొసైటీ మీదుగా విద్యుత్‌నగర్ వరకు ఉన్న రోడ్లను డబుల్ చేయాలని విన్నవించారు. విద్యుత్ నగర్‌లో అనేక ఏళ్లుగా మూతపడి ఉన్న మురుగు నీరు శుద్ధి ప్లాంట్‌ను జీహెచ్‌ఎంసీ స్వాధీనపర్చుకుని దానిని మెయింటెనెన్స్ చేయాలని కార్పొరేటర్ ఆమె దృష్టికి తెచ్చారు. అనంతరం ఆమె రామచంద్రాపురం డివిజన్‌లో పర్యటించారు. ఆదివారం సంతలో జరుగుతున్న మోడల్ మార్కెట్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా డివిజన్ కార్పోరేటర్ తొంట అంజయ్యయాదవ్ డివిజన్‌లోని సమస్యలను వివరించారు. డివిజన్‌లో డ్రైనేజీ వ్యవస్థతో పాటు మరిన్ని అభివృద్ధి పనులకు సుమారు రూ.5 కోట్లు అవసరమని కార్పొరేటర్ పేర్కొన్నారు కార్యక్రమంలోనాయకులు ఆదర్శ్‌రెడ్డి, స్థానిక జీహెచ్‌ఎంసీ అధికారులు పాల్గొన్నారు.



**సమస్యలు తెలుసుకుంటున్న కమిషనర్ హరిచందన**

# పిల్లలకు టీకాలు తప్పనిసరి



**అనంతారంలో విద్యార్థులకు టీకాలను వేస్తున్న సిబ్బంది**



**ముత్తంగిలో..**

**జిన్నారం(పటాన్‌చెరు):**తట్టు, రుబెల్లా టీకాలను చిన్నారులకు తప్పక వేయించేలా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలని మాదారం సర్పంచ్ సురేందర్‌గౌడ్ సూచించారు. శుక్రవారం గ్రామంలో తట్టు, రుబెల్లా టీకాలను వేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ ముఖ్య అతిధిగాహాజరై చిన్నారులకు టీకాలను వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తట్టు లాంటి రోగాలు రాకుండా ప్రభుత్వం ఉచితంగా టీకాలను పంపిణీ చేస్తుందన్నారు. 5 నుంచి 15ఏళ్ల చిన్నారులు తప్పక టీకాలను వేయించుకోవాలని సూచించారు.

గుమ్మడిదల మండలంలోని అనంతారం గ్రామంలో సర్పంచ్ కిష్టయ్య శుక్రవారం రుబెల్లా టీకాలను విద్యార్థులకు వేశారు. ిష్టయ్య మాట్లాడుతూ తట్టు, రుబెల్లా టీకాలను చిన్నారులు తప్ప వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నరేందర్‌రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

**పటాన్‌చెరు టౌన్:**మండల పరిధిలోని ముత్తంగి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో శుక్రవారం విద్యార్థులకు టీకాలు వేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం పోచయ్య మాట్లాడుతూ ప్రాణాంతకమైన మీజిల్స్,రుబెల్లా వ్యాధులను రెండింటిని నిలవరించడానికే ఒకే వ్యాక్సిన్ రూపొందించారన్నారు.

## Zone Guide

### ఆస్పత్రి సమాచారం

**పటాన్‌చెరు టౌన్ :**ప్రభుత్వ ఆస్పత్రిలో శనివారం నాడు డాక్టర్ పద్మవతి విధులు నిర్వర్తించనున్నారు.ఉదయం 9 నుండి ఆదివారం ఉదయం 9 గంటల వరకు అందుబాటులో ఉంటారు.రోగులు సద్వినియోగం చేసుకోవాలి.

### వర్షాలు విస్తారంగా కురవాలి

**జిన్నారం(పటాన్‌చెరు):**దేవుడి కృపవల్ల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, వర్షాలు విస్తారకంగా కురవాలని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గిద్దెరాజు ఆకాంక్షించారు. శుక్రవారం గుమ్మడిదల మండలంలోని బొంతపల్లిలోని వీరభద్రస్వామి దేవాలయంలో వర్షాలు విస్తారంగా కురవాలని ఆయన కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### ఆలయాలు కిటకిట

**పటాన్‌చెరు టౌన్:**శ్రావణమాసం శుక్రవారం సందర్భంగా పట్టణంలోని మహంకాళీ, రేణుక ఎల్లమ్మ, సంతోషిమాత దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.ఈ సందర్భంగా మహిళలు కుంకుమార్చనలు నిర్వహించారు.తోటి మహిళలకు పసుపు బోట్లు ఇచ్చిపుచ్చుకున్నారు. ఆలయ అర్చకులు నర్సింహరావు, అక్షయ్, మహేష్, సంతోష్‌లతో పాటు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### సామూహిక వరలక్ష్మీ వ్రతాలు



**పటాన్‌చెరు:**అమీన్‌పూర్ బీరంగూడలోని బ్రమరాంభిక మల్లికార్జున దేవాలయంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. మహిళలు పాల్గొన్నారు.

### ఇంటర్వ్యూ

**అంశం: పారిశుద్ధ్యం**
**సుధీర్**
**మండల అభివృద్ధి అధికారి**



**ప్రశ్న :** మండల పరిధిలోని పలు గ్రామాల్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా ఉంది. దానిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

**జవాబు::** పారిశుద్ధ్య విషయంలో ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటున్నాం. వర్షాకాలం కావడంతో దోమలు పెరగకుండా మందు చల్లిస్తున్నాం. ఎక్కడైనా సమస్య ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలి. పారిశుద్ధ్య అమలులో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు.

**ప్రశ్న :** మండలంలో నాలుగు గ్రామాల్లో గ్రామ కార్యదర్శులు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై మీరు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

**జవాబు:** నాగులపల్లి, వెలిమెల, బండ్లగూడ గ్రామాలకు చెందిన కార్యదర్శులకు పదోన్నతి రావడంతో వెళ్లిపోయారు. దాంతో ఉన్న ఇద్దరు గ్రామ కార్యదర్శులతోపాటు ఈఓ పీఆర్‌డీ ఇన్‌చార్జి ఈవోలుగా బాధ్యతలు అప్పజెప్పాం. ప్రజలకు ఇబ్బంది లేకుండా పాలన చేస్తున్నాం.

**ప్రశ్న :** గ్రామాల్లో కార్యదర్శులు అందుబాటులో ఉండటంలేదన్న విమర్శలు ఉన్నాయి ?

**జవాబు:**అలాంటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నాం. ఇన్‌చార్జిగా ఉన్న గ్రామాలలో కొంచం సమస్య ఉన్నది అయినప్పటికీ గ్రామ కార్యదర్శులు గ్రామస్తులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం.

–రామచంద్రాపురం(పటాన్‌చెరు)

హలో సాక్షి..
సంగారెడ్డి టౌన్: 9985489901,
సంగారెడ్డి రూరల్ 7702108156
సంగారెడ్డి అర్బన్: 9573701997
సంగారెడ్డి జోన్: 8501925249
సదాశిపేట:9705347294
సదాశిపేట రూరల్: 9346469540
కొండాపూర్: 9989326068
హత్నూర: 9966910336
సంగారెడ్డి క్రైం 9493537021







కొండాపూర్ మండలంలోని తొగర్‌పల్లి గ్రామంలో డంప్ యార్డు లేక పోవడంతో చెత్తా చెదారం ఇళ్ల మధ్యలో పడేస్తున్నారు. దీంతో ఆ కాలనీ అంతా భరించలేనంత దుర్వాసన వస్తోంది .సంబంధిత అధికారులు స్పందించాలి.

## వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 8501925249

# చిగురించిన ఆశలు

- వర్షాలతో ఆశాజనకంగా పంటలు
- వ్యవసాయ పనుల్లో రైతులు

సదాశివపేట

వారం రోజులుగా ఆడపా దడపా కురుస్తున్న వర్షాలు రైతుల మోముల్లో చిరునవ్వు చిగురించింది. ఈ వానలు ఖరీఫ్ పంటలకు ప్రాణం పోసింది. పత్తి, మొక్క జొన్న, పెసర, కంది, మినుము, సోయాబిన్ తదితర పంటలను రైతులు సాగుచేశారు. పంటలు ఎదిగే దశలో వర్షం ముఖం చాటేయ డంతో ఎండుముఖం పట్టాయి, ఈ నెల 8 నుంచి 15 వరకు వర్షాలు కుర వడంతో ఎండుముఖం పట్టిన పంటలకు జీవం పోసినట్లైంది. పంటలు ఎండిపోతాయనే రైతులు ఆందోళన చెందుతున్న తరుణంలో కురిసిన వర్షాలతో పంటలు పచ్చగా కళకళలాడుతున్నాయి. ఎరువులు వేయడం, కలుపుతీత పనుల్లో రైతన్నలు బిజీ అయ్యా రు.వర్షాభావ పరిస్థితుల్లో కరువుతో కొట్టుమిట్టాడు తున్న రైతులను ఎట్టకేలకు వరుణుడు కరుణించి వర్షం కురిపించాడు. వరి నాట్లు ఆరుతడి పంటలు ఎండిపో వడం ఇక వేసిన పంటలు నాశనమవడం ఆర్థికంగా దెబ్బతింటామని అనుకున్న రైతులకు వరుణదేవుడు కరుణించ డంతో వర్షం పంటలకు జీవం పోసింది, ఖరీఫ్ సిజన్‌లో వర్షం కురిసిందని ఆశపడి రైతులు సాగుచేసిన పంటలు మొలకెత్తిన నెల రోజుల నుంచి వాడిపోవడం ప్రారంభమయ్యాయి. ఎటుచూసిన వాడిపోయిన పత్తి చెలు కనిపించడం, వాడిపోయిన పంటను చూస్తూ రైతులు వర్షం ఎప్పుడు వస్తోందోనని ఆకాశం వైపు చూడసాగారు. వర్షం జాడ కనిపించకపోవ డంతో మొక్కల ఎదుగుదల నిలిచిపోయింది. వర్షాభావ పరిస్థితులను చూసి పెట్టిన పెట్టు బడులు ఎలా అంటూ రైతులు కన్నీరు పెట్టకతప్పలేదు, వరుణదేవుడు కరు ణించడంతో ఎండుతున్న పంటలను బతికించుడంతో ఆటు పంటలకు, ఇటు రైతులకు ప్రాణమొచ్చింది.ప ట్టణ, మండల పరిధిలో పత్తి 29 వేల ఎకరాలు, కంది 875, పెసర 347, మినుము 322, మొక్కజొన్న 130, సోయాబిన్ 62 ఎకరాల్లో రైతులు సాగు చేశారు. కాగా సదాశివ పేట ప్రాంతంలో 8న 11.4 సెంమీ, 9న 10.4, 10న 1.4, 13న 11.6, 14న 2.2, 15న 17.4 సెంమీ వర్షం కురిసింది.



సదాశివపేట పట్టణం ఊభచెరువు కట్ట ప్రాంతంలో కళకళలాడుతున్న పత్తి పంట

### పంటలకు ప్రాణం



ఇటీవల కురిసిన వర్షం ఎంతో మంది రైతుల ప్రాణాలు కాపాడినట్లే, మరో పది రోజులు వర్షాభావ పరిస్థితులు ఇలాగే కొనసాగితే పరిస్థితి దారు ణంగా ఉండేది. ఇటీవల కురిసిన వర్షం కోట్ల రూపాయల విలువ చేసేదిగా చెప్పొచ్చు. పత్తితో పాటు ఆరుతడి పంటలకు చాలా ఉపయోగపడు తుంది, వర్షం కురువడంతో రైతులందరు అనందంగా ఉన్నారు, తాను ఏడు ఎకరాల్లో పత్తి పంటను సాగుచే స్తున్నా. మరో వారం రెండు మూడు వర్షాలు ఇలా వర్షాలు కురిస్తే ఇక భయం లేనట్లే. వర్షం పత్తికి ప్రాణం పోసింది.

–శ్రీధర్‌రెడ్డి రైతు, సదాశివపేట

### పత్తికి మేలు



ప్రస్తుతం కురిసిన వర్షంతో పత్తి పంటకు ప్రాణం పోసినట్లయింది.వ ర్షాలు ఇక రావను కున్న మమ్మల్ని వరుణదేవుడు కరు ణించాడు. మూ డున్నర ఎకరాల్లో పత్తి సాగుచేస్తున్నా. మరో వారం పది రోజులు వర్షం పడకపోతే పరిస్థితి విష మించేది. ఈ సీజన్‌లో ఇలా అడపాద డపా వర్షాలు పడితే చాలా రైతులంతా బతికిబయటపడ్డటే.

–నిమ్మాయి పాపరాజు, సదాశివపేట

## న్యూస్ బాక్స్

### రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి

**హత్నూర(సంగారెడ్డి ):**తెలంగాణ రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి తోపాటు ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం పని చేస్తుందని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నిర్వ హించిన మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. రాజకీ యాలు పక్కన పెట్టి తెలంగాణ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే కేసీఆర్ లక్ష్యంగా పెట్టుకున్నరన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలోని ప్రతి గిరిజన తండాకు బీటీ రోడ్డు నిర్మాణం కోసం రూ.55కోట్లు మంజూర య్యాయన్నారు. రైతులకు 24గంటల ఉచిత విద్యుత్‌ను అందిస్తూ రైతుల సంక్షేమానికి పాటుపడుతున్నామన్నారు. నియోజకవర్గంలో 16 నూతనంగా విద్యుత్ సబ్ స్టేషన్‌లు నిర్మించామని,్రామరో ఐదు పనులు నిర్మాణంలో ఉన్నాయన్నారు. ఎంపీటీసీ సభ్యులకు, సర్పంచ్‌లకు ప్రత్యే కంగా నిధులు తీసుకురావడానికి కృషి చేస్తామన్నారు. వచ్చే ఉగాది వరకు ప్రతిఇంటికి మంచినీటి అందిస్తామన్నారు. సమావేశంలో ఎంపీపీ నిరుడి మల్లమ్మ,ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓ ప్రమీలనాయకులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

### పాపన్నగౌడ్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

**హత్నూర(సంగారెడ్డి):** సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని శుక్ర వారం మండలం లోని పలు గ్రామాల్లో ఘనం గా నిర్వహించారు. దౌల్తా బాద్ సమీపంలోని బీఎన్‌రెడ్డి గార్డెన్ లో తెలంగాణ గౌడసంఘం ఆ.ద్వ ర్యంలో పాపన్నగౌడ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. దేవులపల్లిలో పాపన్నగౌడ్ జయంతిని ఘనంగా నిర్వహిం చారు. తెలంగాణ గౌడసంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజుగౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం అధికారికంగా పాపన్నగౌడ్ జయంతిని నిర్వహిం చాలని డిమాండ్ చేశారు. గౌడ సంఘం నాయకులు వీరేశంగౌడ్, లక్ష్మణ్‌గౌడ్, యాదాగౌడ్, స్వామిగౌడ్, అంజాగౌడ్, రంగాగౌడ్, పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

## 'ఇచ్చిన హామీలు నెరవేర్చాలి'

**సంగారెడ్డి జోన్:** అక్టోబర్ విప్లవం– మనకర్తవ్యం అనే అంశంపై శుక్రవారం సంగారెడ్డిలోని కేవల్ కిషన్ భవన్‌లో సెమినార్ నిర్వహించారు. ఈసంద ర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సాయిలు మాట్లాడుతూ పెట్టుబడిదారి యాజమాన్యాలకు వ్యతిరేకంగా ఆనాడు కార్మిక వర్గం ఐక్యంగా ఉద్య మించిందన్నారు. ఎనిమిది గంటల పనిదినాన్ని సాధించుకున్నామన్నారు. నేటి పాలక పార్టీలు కార్మికులు సాధించుకున్న చట్టాలను తుంగలో తొక్కే ప్రయత్నాలు చేస్తున్నాయని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి కోటి ఉద్యోగాలు కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూ కార్మిక చట్టాలకు తూట్లు పొడుస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికలకు ముందు తర్వాత అనేక సందర్భాల్లో కార్మికులను రెగ్యూలరైజ్ చేస్తానని చెప్పినేడు కార్మికుల్లో అనైక్యతకు చిచ్చుపెట్టే ప్రయ త్నం చేస్తున్నారన్నారు. గ్రామ పంచాయతీ, ఐకేపీ, వీఆర్ఓ,ఫీల్డ్ అసిస్టెంట్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. కనీస వేతనం రూ.18 వేలు చెల్లించడంతో పాటు ఉద్యోగభద్రత, ఆరోగ్య కార్డులు, వారసత్వ ఉద్యోగాలు కల్పిం చాలని డిమాండ్ చేశారు. నాయకులు ఖాజ, శేఖర్, మాణెమ్మ, సుదర్శన్, అమృతలున్నారు.



మన సంగారెడ్డి
సాక్షి సంగారెడ్డి
శనివారం | ఆగస్టు | 19 | 2017

## వెండితెర



**ఫిదా:**
రుక్మిణి 70ఎం.ఎం(సంగారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15

**జయ జానకి నాయక**
నటరాజ్ 70.ఎం.ఎం
11.00,2.00,6.00,9.00

**లై:** సితార

**జయ జానకి నాయక:**
జ్యోతి 70ఎం.ఎం.
(సదాశివపేట) 11.15, 2.15,
6.15, 9.15

**నేనే రాజు నేనే మంత్రి:**
మహేశ్వరి

## న్యూస్ బాక్స్

### చట్టాలపై అవగాహన ఉండాలి

**సంగారెడ్డి జోన్:**న్యాయవాద పరిషత్ సంస్థ ఆద్వర్యంలో శుక్రవారం బార్అసోసియేషన్ హాల్లో న్యాయ శాస్త్ర శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా ఏడో ప్రధాన న్యాయమూర్తి శాంతరాజ్ మాట్లాడుతూ న్యాయవాదులకు క్రిమినల్ చట్టాలపై పూర్తి స్థాయి అవగాహన కలిగి హుండాలన్నారు.చట్టాలపై పట్టు వున్నప్పుడే సమాజంతో పాటు వృత్తిలోనూ రాణిస్తామన్నారు. మరో న్యాయవాది జోషి నారాయణ ఇన్కంటాక్స్ చట్టాలపై అవగాహన కల్పించారు.

### సీఐటీయూ మద్దతు

**సంగారెడ్డి జోన్:** దేశ వ్యాప్తంగా పోస్టల్ ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు సీఐటీయూ సంపూర్ణ మద్దతు ఇస్తుందని ఆ సంఘం జిల్లా కార్యదర్శి రాజయ్య వెల్లడించారు.శుక్రవారం పోస్టల్ ఉద్యోగులు చేస్తున్న సమ్మె శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం వెంటనే పోస్టల్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.7వ పే కమిషన్ వర్తింపచేయడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని పేర్కొన్నారు. సీఐటీయూ నాయకులు బస్వరాజు, సత్యనారాయణ, చంద్రశేఖర్రెడ్డి, రాంరెడ్డి, వీరారెడ్డి పాల్గొన్నారు.

### సమస్యలు పరిష్కరించాలి

**కొండాపూర్(సంగారెడ్డి):**మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, పెండింగ్ బిల్లులు చెల్లించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి సీఐటీయూ ఆధ్వర్యంలో డీఈఓ కార్యాలయం ఎదుటధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడంలేదన్నారు. కనీస వేతనం రూ.18 వేలు అమలు చేయాలని, పెండింగ్ బిల్లులను చెల్లించడంతో పాటు ఈఎస్ఐ, పీఎఫ్, ప్రమాద బీమా వంటి కనీస సౌకర్యాలను కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



**భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం**

వైకుంఠపురంలోని శ్రీలక్ష్మీ గోదా సమేత విరాట్ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా ప్రధాన అర్చకుడు కందాడై వరదాచార్యులు ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. -సంగారెడ్డి జోన్

# వైభవంగా శివపార్వతుల కల్యాణం



కల్యాణోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే తదితరులు



భక్తులకు తాళిబొట్టు చూపుతున్న అర్చకులు

**సదాశివపేట:** ప్రతి ఒక్కరూ దైవచింతన అలవర్చుకొని భగవంతుడ్ని ఆరాధిస్తే ఆయురారోగ్యాలు కలుగుతాయని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. పట్టణంలోని ఎడ్ల బజార్ బసవేశ్వర మందిరంలో శుక్రవారం శివపార్వతుల కల్యాణం కనులపండువగా నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రభాకర్, ఆయన సతీమణి అరుణలు హాజరయ్యారు. ఆలయ పూజారి బస్వరాజ్స్వామి ఆధ్వర్యంలో గణపతి పూజ, అభిషేకం, తదితర ప్రత్యేక పూజలు చేపట్టారు. ఎడ్ల బజార్ వీరశైవసమాజం అధ్యక్షుడు ముద్దనాగు దంపతులు, కోశాధికారిఅంరాది రాచన్న దంపతులు శివనామస్మరణ భక్తిశ్రద్ధలతో శివపార్వతుల కల్యాణోత్సవం నిర్వహించారు, తొలుత అమ్మవారిని పట్టువస్త్రాలు, ఆభరణాలు పూలమాలతో శోభాయామానంగా ఆలంకరించి పార్వతీ పరమేశ్వర దేవాతా మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలోవీరశైవ సమాజం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్మిశెట్టి జయప్రకాష్, మున్సిపల్ చైర్పర్సన్ పట్నం విజయలక్ష్మి, వైస్ చైర్మన్ పిల్లోడి విశ్వనాధం, కౌన్సిలర్లు చింతా గోపాల్, నల్లజయరాములుగౌడ్, అనురాధ, మాజీ కౌన్సిలర్లు చీలమల్లన్న, అన్మిశెట్టి మల్లేశం, ఎడ్ల బజార్ వీరశైవసమాజం ప్రధాన కార్యదర్శి గందిగరాజు, ఉపాధ్యక్షులు బిర్నేల్లి సిద్దేశ్వర్, సతీష్, సంయూక్త కార్యదర్శులు ఎస్, వినోద్, కాశినాధ్, గౌరవ అధ్యక్షులు బస్వరాజ్, సమాజం సభ్యులు బిర్నేల్లి కిరణ్, సోమశేఖర్, వీర్కుమార్, సురేష్, గుణాకర్, రవిశంకర్, వీర్మహేందర్లున్నారు.

# రెండేళ్లు అయినా నీటి బిల్లులు రాలేదు

### మండల సమావేశంలో సర్పంచ్లు

**కొండాపూర్(సంగారెడ్డి):** నీటి బిల్లులు చెల్లించాలంటూ మండల సమావేశంలో పలువురు సభ్యులు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఎంపీపీ విఠల్ అధ్యక్షతన మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్లు మాట్లాడుతూ రెండేళ్ళ క్రితం తాగునీటి ఎద్దడి తీర్చేందుకు ట్యాంకర్లతో నీటిని సరఫరా చేశామన్నారు. అయితే వాటికి సంబంధించిన బిల్లులు ఇంతవరకూ రాలేదని సర్పంచ్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఎంపీడీఓ స్పందిస్తూ బిల్లుల సమస్య కేవలం మండలంది కాదని, రాష్ట్రం అంతటా నీటి సరఫరా బిల్లులు పెండింగ్లో ఉన్నాయన్నారు. త్వరలోనే బిల్లులు వచ్చేలా చూస్తామన్నారు. మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు విజయభాస్కర్రెడ్డి మాట్లాడుతూ మల్కాపూర్ మదిర గ్రామం కిష్టయ్యగూడెంలో అంగన్వాడీ కేంద్రం పూర్తిగా శిథిలావస్థకు చేరిందన్నారు.చిన్నారులకు ఎటువంటి అపాయం జరగకముందే అధికారులు స్పందించి అంగన్వాడీ కేంద్రాన్ని వేరే చోటికీ మార్చాలన్నారు.లేని పక్షంలో పంచాయతీ నిధుల నుండి మరమ్మతులు చేసేందుకు అనుమతి ఇవ్వాల్సిందిగా సీడీపీఓను కోరారు. ఉద్యానవన అధికారి సమత మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ రైతులకు వందశాతం సబ్సిడీతో డ్రిప్లను అందిస్తున్నామన్నారు. విద్యుత్ ఏఈ అశోక్కుమార్ మాట్లాడుతూ దీన్దయాల్ పథకం ద్వారా తెల్లరేషన్కార్డు కలిగివున్న ప్రతి ఒక్కరికీ రూ 125కే మీటర్తో పాటు,సర్వీస్ వైరు.చెక్కబోర్డు,ఒక ఎల్ఈడీ బల్బును,అవసరమైతే విద్యుత్ స్తంభాన్ని కూడా ఉచితంగానే ఏర్పాటు చేస్తామన్నారు. ఎంపీపీ విఠల్ మాట్లాడుతూ రైతుల కోసం నిరంతరంగా 24 గంటల నాణ్యమైన విద్యుత్ను అందిస్తామని పేర్కొన్నారు. సమావేశంలో మండల ఉపాధ్యక్షురాలు జ్యోతిరాజేంద్రప్రసాద్, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## Zone Guide

### నేడు మహా కుంభాభిషేకం

**సంగారెడ్డిజోన్:** పట్టణంలోని వినాయక్సాగర్ పక్కన ఉన్న ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన జరిగి పన్నెండేళ్లు పూర్తి అవుతున్న సందర్భంగా శనివారం ఉదయం 9 నుండి 12 గంటల వరకు ఆంజనేయస్వామికి మహాకుంభాబిషేకం నిర్వహిస్తున్నట్లు విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ బాధ్యులు ఒక ప్రకటనతో తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాల్సిందిగా కోరారు.

### నేడు శనిత్రయోదశి పూజలు

**కొండాపూర్(సంగారెడ్డి):** మండల పరిధిలోని మాందాపూర్ గ్రామ శివారులో గల శ్రీ శనిఘాట్ దేవస్థానమైన శనీశ్వర ఆలయంలో శని త్రయోదశి పూజలు చేయనున్నట్లు ఆలయ ప్రధాన పూజారి పరమేశ్వర స్వామి తెలిపారు. నువ్వుల నూనెతో తైలాభిషేకం నిర్వహిస్తే సకల పాపాలు తొలగుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసమని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దేవుని కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

### నేడు ప్రత్యేక పూజలు

**సదాశివపేట రూరల్(సంగారెడ్డి):**మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలోని వేంకటేశ్వరాలయంలో శనివారం ప్రత్యేక పూజలు జరగనున్నాయి.ఉదయం ఆలయంలో సుప్రభాత సేవ,అభిషేకం వంటి కార్యక్రమాలను నిర్వహించనున్నారు.అనంతరం భక్తులకు అన్నదానం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తారు.

### టీకాలు తప్పనిసరి

**కొండాపూర్(సంగారెడ్డి):** ప్రాణాంతకమైన మీజిల్స్, రూబెల్లా వ్యాదుల నుండి కాపాడుకునేందుకు 9 నెలల నుండి 15ఏళ్ల వయస్సు గల పిల్లలందరికీ టీకాలు తప్పనిసరిగా వేయించాలని మల్కాపూర్ సర్పంచ్ విజయభాస్కర్రెడ్డి అన్నారు.

## ఇంటర్వ్యూ

**అంశం: ఆరోగ్యశ్రీ పథకం**



**అశోక్**
**ఆరోగ్యమిత్ర**



ప్రశ్న:ఆరోగ్యశ్రీకి ఎవరు అర్హులు ?
**జవాబు:** తెల్లరేషన్ కార్డు, ఆర్ఏపీ, టీఏపీ కార్డులు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ ఆరోగ్యశ్రీ పథకానికి అర్హులు
ప్రశ్న:ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ఎన్ని రోగాలకు చికిత్సలు అందిస్తారు?
**జవాబు:** 948 రకాల వ్యాధులకు చికిత్సలు అందిస్తారు.
ప్రశ్న:చికిత్స గురించి తెలుసుకోవాలంటే ఎవరిని సంప్రదించాలి?
**జవాబు:**ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు ప్రతి ప్రైవేట్ ఆస్పత్రిలో ఆరోగ్యమిత్రలు అందుబాటులో ఉంటారు. అత్యవసర సమయాల్లోనూ 104 ఫోన్ చేసి ఆరోగ్య శ్రీ పథకం సమాచారాన్ని తెలుసుకోవచ్చు
ప్రశ్న:ఆరోగ్యశ్రీ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలు ఏమిటి?
**జవాబు:**126 రోగాలకు సంబంధించి ఉచితంగా వైద్యం అందించడమే కాకుండా ఏడాది పాటు మందులు పంపిణీ చేస్తాం.
ప్రశ్న:మండలంలో ఇప్పటివరకు ఎంతమందికి ఆరోగ్యశ్రీ చికిత్సలను అందించారు?
**జవాబు:**మండలంలో ఇప్పటికి వరకు 1658 మందికి సుమారు 6 కోట్ల రూపాయల ద్వారా ఆరోగ్యశ్రీ పథకం ద్వారా చికిత్సలు అందించాం.

-కొండాపూర్(సంగారెడ్డి)